ఈనాడు సంగారెడ్డి

శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు



ఘనపూర్ ప్రాజెక్టుకు 0.35 టీఎంసీలు విడుదల

పుల్కల్, న్యూస్‌టుడే: సింగూరు ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ప్రాజెక్టుకు యాసంగి సాగు కోసం 0.35 టీఎంసీల నీటిని విడుదల చేశారు. గురువారం ఉదయం 6, 7 సంఖ్యల క్రస్టుగేట్లను 1.5 మీటర్లు పైకి ఎత్తి 13,372 క్యూసెక్కులు, జల విద్యుత్తు కేంద్రం నుంచి 1265 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ బాలగణేశ్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు యాసంగి సాగుకు తొలి విడతగా నీటిని విడుదల చేశామని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యమిస్తూ నిధులు విడుదల చేస్తున్నాయి. ఒకవైపు నిపుణులైన ఉపాధ్యాయులు ఉన్నా, కోట్లాది రూపాయలు కరిగిపోతున్నా అనుకున్న ఫలితాలు రావడం లేదు. దాంతో కొత్త పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. వాటి అమలుకు ప్రధానోపాధ్యాయులు ఇస్తున్న వివరాలనే ఇప్పటి వరకు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో నిఘా లేకపోవడంతో ఆయా వివరాల్లో ఎన్నో మతలబులు ఉన్నట్లు గమనించారు. ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు విద్యా శాఖ సాంకేతికతను వినియోగించుకోనుంది. ఈ తీరుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం...

- బడుల్లో అక్రమాలపై విద్యాశాఖ దృష్టి
- యూ-డైస్ వివరాలకు ఆధార్ అనుసంధానం
- ప్రభుత్వేతర పాఠశాలలపైనా పట్టుకు అవకాశం



పాఠశాలలో విద్యార్థులు

వివరం.. ఇక తేటతెల్లం!

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

జిల్లాలో ప్రభుత్వ, కస్తూర్బా, గురుకుల, ఆదర్శ, ప్రైవేటు పాఠశాలలు 1765 ఉన్నాయి. ప్రైవేట్ మినహా మిగిలిన పాఠశాలల్లో విద్యార్థుల పేర్లు, పని చేస్తున్న ఉపాధ్యాయుల పేర్లు, పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, సమస్యలు, ఇంకా కల్పించాల్సిన వసతులు... తదితర వివరాలను ప్రతి ఏడాది యూ-డైస్(యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) పేరిట సర్వాశిక్షా అభియాన్ సేకరిస్తుంది. ప్రతి ఏడాది సెప్టెంబరు 30 వరకు ఉన్న వివరాలు సేకరిస్తుండగా.. ఈ ఏడాది మాత్రం డిసెంబరు 31 వరకు పరిగణలోకి తీసుకోవాని ఆదేశాలిచ్చింది. కొన్నిచోట్ల తక్కువ విద్యార్థులు ఉన్నా తమ పోస్టులకు ఎక్కడ ఎసరు వస్తుందోననే ఆందోళనతో కొందరు ఉపాధ్యాయులు తమ పాఠశాలలో చదవని పిల్లల పేర్లను సైతం యూ-డైస్‌లో రాసిచ్చేవారు. ఇలాంటి విద్యార్థుల పేర్లతో వచ్చిన నిధులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పంచేసుకునేవారు. నిరుడు సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట సముదాయం పరిధిలోని ఒక తండాలో ఉన్న పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థుల పేర్లు రాసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రెండు నెలల నుంచి చైల్డ్ ఇన్ఫోను సర్వశిక్షా అభియాన్ వారు ముందుకు తీసుకొచ్చారు. అందులో విద్యార్థి పేరు, ఆధార్ సంఖ్య, తండ్రి పేరు, చిరునామా, చరవాణి సంఖ్య ఇలా మొత్తం 35 రకాల వివరాలు సేకరించి నమోదు చేశారు. ఇందులో పేరు ఉంటేనే యూ-డైస్‌లో రాయాల్సి ఉంటుంది. పాఠశాలలో చదవని విద్యార్థుల పేర్లు రాస్తే లెక్కలోకి తీసుకోరు.



యూ డైస్ అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారిణి విజయకుమారి

ఉపాధ్యాయుల స్థాన చలనానికి అవకాశం

యూ-డైస్‌ను చైల్డ్ఇన్ఫోతో అనుసంధానం చేస్తే ఉపాధ్యాయ పోస్టులకు సైతం ఎసరు రానుంది. గతేడాది పాఠశాలల్లో చదివే విద్యార్థులు, డైస్‌లో ఉన్న విద్యార్థుల సంఖ్య మధ్య తేడా 25 వేల వరకు ఉందని ఎస్ఎస్ఏ అధికారులు గుర్తించారు. ఇంత మంది విద్యార్థుల పేర్లు ఎలా ఎక్కువ వచ్చాయనే కోణంలో ఆరా తీస్తున్నారు. ఎక్కడెక్కడ ఎక్కువ రాశారో అతి త్వరలోనే తేటతెల్లం కానుంది. అప్పుడు తక్కువ మంది విద్యార్థులుండి ఎక్కువ ఉపాధ్యాయులు ఉన్నచోట పోస్టులకు ఎసరు రానుంది. విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉంటే వారిని వచ్చే విద్యా సంవత్సరంలో ఇతర పాఠశాలలకు పంపుతారు. ఇలా 150 మంది ఉపాధ్యాయులకు స్థాన చలనం కలిగే అవకాశముందని విద్యాశాఖలో జోరుగా చర్చ జరుగుతోంది. ఈ సంఖ్య మరింత పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఎక్కువ మంది విద్యార్థుల పేర్లను రాసిచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించడంతో కొందరు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

ఇదీ ప్రణాళిక

- ఎమ్మార్సీలో వివరాల సమర్పణ: ఈనెల 21
- ఎమ్మార్సీలో వాటి పరిశీలన: 22, 23
- ఎస్ఎస్ఏలో వివరాల సమర్పణ: 25

మధ్యాహ్న భోజనం ఖర్చుకు కళ్లెం

యూ-డైస్‌లో ఉన్న లెక్క ప్రకారం ప్రతి నెలా మధ్యాహ్న భోజనం కోసం పౌర సరఫరాల శాఖ నుంచి

..మిగతా 7లో

ప్రగతి తేలాల్సిందే

నేటి నుంచి రాష్ట్ర బృందం పరిశీలన

విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు గడిచింది. ఇప్పటి వరకు పాఠశాలల్లో త్రీఆర్స్, ఎల్ఈపీ, అభ్యసనాభివృద్ధి, సమగ్ర నిరంతర మూల్యాంకనం(సీసీఈ) విధానాలను అనుసరిస్తున్నారు. వీటి అమలు ఎలాగుంది.. విద్యార్థులు ఏం తెలుసుకున్నారో తెలుసుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాలకు కలిపి తొమ్మిది మందితో కూడిన బృందాన్ని నియమించారు. ఇప్పటికే ఈ బృంద సభ్యులు మెదక్ జిల్లాలోని పాఠశాలల్లో తనిఖీలు పూర్తి చేశారు. ఈనెల 5, 6 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో పాఠశాలలను పరిశీలించనున్నారు. ఒక్కో బృందానికి రెండు మండలాల చొప్పున కేటాయించారు. వీరికి సహాయంగా ఆయా మండలాల విద్యాధికారులు, సముదాయం(కాంప్లెక్స్) పరిధిలోని సీఆర్పీలను ఉండాలని ఆదేశించారు. కమిటీ సభ్యులు ఏ పాఠశాలకు వెళ్లాలో వారే నిర్ణయిస్తారు. తనిఖీ చేసిన పాఠశాలలో పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదికలు రాష్ట్రానికి పంపుతారు. జిల్లాలో రెండు రోజులపాటు తనిఖీలు జరుగుతాయని జిల్లా విద్యాధికారిణి విజయకుమారి తెలిపారు.

రూ.7 కోట్లున్నా.. ప్రగతి లేదు

సీడీఎంఏ కార్యాలయంలో నగర పంచాయతీ అధ్యక్షురాలి ఫిర్యాదు

జోగిపేట టౌన్, న్యూస్‌టుడే: అందోలు-జోగిపేట నగర పంచాయతీ ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్నా... ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేని దుస్థితి నెలకొందని నగర పంచాయతీ అధ్యక్షురాలు కవిత, ఉపాధ్యక్షుడు టి. రాములు, పలువురు కౌన్సిలర్లు హైదరాబాద్‌లోని సీడీఎంఏ(కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తమ నగర పంచాయతీ ఖాతాలో దాదాపు రూ.7 కోట్లు ఉన్నాయని, వాటిని ఖర్చు చేయకపోవడంతో మూలుగుతున్నాయన్నారు. పలు అభివృద్ధి పనులకు నగర పంచాయతీ పాలకవర్గం తీర్మానాలు చేసి, టెండర్లు నిర్వహించినా.. గుత్తేదారులు పనులు చేయడానికి ముందుకు రావడం లేదని ఫిర్యాదులో ఆరోపించారు. ఒక గుత్తేదారుడికి వర్క్ ఆర్డర్ ఇచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా.. పనులు చేపట్టలేదని వివరించారు. తాను పనులు చేపట్టలేనని ఆయన ఇటీవల రాతపూర్వకంగా తెలిపారన్నారు. నిరుడు టెండర్లలో అక్రమాలు చేటుచేసుకోవడంతో సంయుక్త పాలనాధికారి ఆదేశానుసారం వాటిని రద్దు చేసి, మళ్లీ టెండర్లు నిర్వహించి ఆరు నెలలు అవుతోందన్నారు. వారికి వర్క్ ఆర్డర్ సైతం ఇచ్చామన్నారు. కానీ నగర పంచాయతీ ఏఈ మార్కింగ్



సీడీఎంఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న జోగిపేట నగర పంచాయతీ అధ్యక్షురాలు కవిత, కౌన్సిలర్లు

..మిగతా 7లో

- వసతుల కల్పనకు రూ.1.40 కోట్లు
- పర్యవేక్షణ కరవై మందగమనం
- జిల్లా కేంద్ర ఆసుపత్రిలో తీరిదీ

సరిపడా నిధులు.. సరిపోలని పనులు!

జిల్లా ఆసుపత్రిలో రోగులకు మౌలిక సదుపాయాల కల్పనకు గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం లక్షలాది రూపాయలను కేటాయిస్తోంది. అందుబాటులో సరిపడా నిధులున్నా... గుత్తేదారులు పనుల్లో తాత్సారం చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు చొరవ చూపకపోవడంతో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం లోపు పనులన్నీ పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అయితే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఆమేరకు పూర్తయ్యేలా కనిపించడంలేదు. ఈ తీరుపై 'న్యూస్‌టుడే' పరిశీలనాత్మకమైన కథనం...



నేలపైనే భోజనం చేస్తున్న రోగుల బంధువులు

న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్

సంగారెడ్డిలోని పెద్దాసుపత్రి ఉమ్మడి జిల్లా ప్రజలు, సమీపంలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా వారికి పెద్దదిక్కుగా సేవలు అందిస్తోంది. ప్రసవాలు, రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, కడుపు నొప్పి తదితరాలకు చికిత్సల కోసం బాధితులు ఇక్కడికి వస్తుంటారు. ప్రస్తుతం కేసీఆర్ కిట్టు, అమ్మ ఒడి 102 సేవలు అమలు కావడంతో గర్భిణులు, బాలింతలు భారీగా వస్తున్నారు. వివిధ రకాల వ్యాధులున్న సాధారణ రోగులు నిత్యం కనీసం వేయి మందివరకు వస్తుంటారు. ఎప్పుడూ 150 పడకలపై రోగులు చికిత్సలు పొందుతుంటారు. వారికి వైద్యం అందించేందుకు ప్రభుత్వం

..మిగతా 7లో

జిల్లెల వాగు మాయం!

● కాలుష్య కట్టడి పేరుతో పూడ్చివేత ● ఆందోళనలో పల్లెవాసులు

న్యూస్‌టుడే, జిన్నారం

ఖాజీపల్లి- గడ్డపోతారం పారిశ్రామికవాడలో కొన్ని పరిశ్రమలు జిల్లెల వాగుకు ఇరువైపులా ఉంటాయి. మేడ్చెల్ జిల్లా దుండిగల్‌లో ప్రారంభమై ఖాజీపల్లి వరకు వాగు పారుతోంది. ఖాజీపల్లి పారిశ్రామికవాడ కింది భాగంలో పరిశీలిస్తే వాగు పొడవు, వెడల్పు తెలుస్తుంది. రసాయన పరిశ్రమలను నియంత్రణ చేయలేని పీసీబీ గతంలో కాలుష్య కట్టడి అంటూ.. వాగు మధ్యలోనే సంపు నిర్మాణం చేసింది. ఈ సంపుతోనే చాలా గొడవలు, కేసులు నమోదయ్యాయి. కొందరికి కాసులు కూడా సంపు కురిపించిందన్న ఆరోపనలు ఉన్నాయి. సంపుతో పాటు వాగుకు ఇరుపక్కలా ఉన్న రసాయన పరిశ్రమలు మట్టి పోసి వాగు ఉనికే లేకుండా చేశారు. చివరకు వర్షం నీరు, కాలుష్య జలం వెళ్లటానికి చిన్న పాటి సిమెంట్ కాలువ నిర్మాణం చేశారు. సమస్యపై చాలా పర్యాయాలు అభ్యంతరాలు చెప్పినా పట్టించుకోవటం లేదు. సహజంగా ఏర్పడిన వాగు స్థానంలో సిమెంట్ కాలువ వచ్చినా కాలుష్య సమస్య తగ్గలేదు. ఇదే అదనుగా ఓ రసాయన పరిశ్రమ వాగుకు అడ్డంగా గోడ నిర్మాణం చేసింది. నీళ్లు వెళ్లటానికి రెండు మీటర్ల స్థలాన్ని మాత్రం వదిలేసింది. గోడపై భాగంలో గతంలో వర్షపు నీరు, కాలుష్య జలం నిండి ఉండేది. కాలుష్య జలాల్ని వదిలే పరిశ్రమలను కట్టడి చేయకుండా వాగును పూర్తిగా మట్టితో పూడ్చివేశారు. ప్రస్తుతం అక్కడా సిమెంట్ కాలువ నిర్మాణం చేయనున్నారు. ఈ స్థలం మాది అంటూ.. పరిశ్రమ పూడ్చి వేతతో పాటు చుట్టూ కంచె వేయటానికి సిద్ధం అవుతున్నారు.



మట్టితో జిల్లెలవాగును పూడ్చివేత



సహజ సిద్ధంగా ఉన్న స్థానంలో సిమెంట్ కాలువ

ఆరు పరిశ్రమలు 20 ఎకరాలు..

వాగును పూడ్చివేసి ఆరు పరిశ్రమలు 20 ఎకరాలను ఆక్రమించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీని విలువ రూ.10కోట్లపైగానే ఉంటుంది. వాగులో తమకు పట్టాలు ఉన్నాయని కొందరు కబ్జాలకు పాల్పడుతున్నారు. వాగు సమస్యను గతంలో నీటి పారుదల శాఖ అధికారులు గుర్తించినా తుది పరిష్కారం చూపలేదు. దీంతో తాజాగా వాగును చదును చేసే ప్రక్రియ వేగవంతం అయింది. వాగు పొడవునా ఆక్రమణ ఉండటంతో పూర్తిగా కుంచించుకుపోయింది. గతంలో వర్షం పడిన సమయంలోనూ నీటి ఉద్ధృతికి ప్రహరీ కూలిపోయింది. అయినా అధికారులు అటుగా చూడలేదు. గతంలో జిల్లా పాలనాధికారి జిల్లెల వాగులో నిర్మించిన సంపు నియమాలకు విరుద్ధమని ప్రకటించారు. దీనిని తీసేయాలని ఆదేశాలు ఇచ్చారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. ఆ తరువాత వాగు పొడవునా ఆక్రమణలు పెరిగాయి. చెరువులు, కుంటలు, వాగుల్లో పట్టా భూములు ఉన్నా.. వాటిని పూడ్చకూడదు, ఎటువంటి నిర్మాణాలు చేయకూడదు. కానీ ఆ నిబంధనలు ఇక్కడ బలాదూర్ అవుతున్నాయి. మొదట వీటిని గుర్తించి నీటిపారుదల శాఖ రెవెన్యూ శాఖకు ఫిర్యాదు చేయాలి. ఆ శాఖ వెంటనే స్పందించి నిర్మాణాలను తొలగిస్తుంది. ఇటీవల రెవెన్యూ అధికారులు వాగును పూడ్చివేత నిలుపుదల చేయాలని సూచించినా.. పట్టించుకోలేదని సమాచారం. ఏ పరిశ్రమకు ఆ పరిశ్రమ కాలుష్య నియంత్రణ చర్యలకు శ్రీకారం చుట్టకుండా ప్రమాదకర జలాలను వాగులో వదలాలని సూచించినట్లు అవుతుందని స్థానికులు అంటున్నారు. పర్యావరణ చట్టాలు అంటే లెక్కలేకపోవటం వల్లనే ఇలా బరి తెగిస్తున్నారని, దీనిని పీసీబీ అధికారుల మద్దతు ఉండటంతో ఇక అడ్డేలేదని చెబుతున్నారు.



వాగుకు అడ్డంగా పరిశ్రమ గోడ

వెంటనే చర్యలు..

– భీమ్, నీటిపారుదల శాఖ డిప్యూటీ ఈఈ

సమస్య మా దృష్టికి రాలేదు. వెంటనే సిబ్బందిని పంపి విచారణ చేయిస్తాం. వాగు ఆనవాళ్లు గ్రామ చిత్ర పటంలో స్పష్టంగా ఉంటుంది. ఎవరు ఆక్రమణలకు పాల్పడ్డా దానిని తొలగించి చర్యలు చేపడతాం. మా శాఖకు సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల సమస్యలు వస్తున్నాయి. వెంటనే రెవెన్యూకు ఫిర్యాదు చేస్తాం.

రూ.వేలల్లో విద్యుత్తు బిల్లు

ఆందోళనలో బీద కుటుంబం



వేలల్లో బిల్లు వస్తుందని చూపిస్తున్న కుటుంబం

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లు వేలల్లో రావడంతో ఒక్కసారిగా ఆ బీద కుటుంబం ఉలిక్కి పడింది. పటాన్‌చెరులో ఈ ఘటన జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. గౌతంనగర్ కాలనీలో అహ్మద్ కుటుంబం ఓ ఇంట్లో అద్దెకు ఉంటోంది. ఇంట్లో రెండు విద్యుత్తు దీపాలు, ఒక ఫ్యాన్ ఉంది. ప్రతినెలా రూ.200 బిల్లు వచ్చేది. అయితే ఈ నెల రూ.5,740 రావడంతో ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ఇదేమని ఆప్రాంతాన్ని పర్యవేక్షించే విద్యుత్తు లైను పర్యవేక్షకుడి దృష్టికి తీసుకెళితే ఎటువంటి పరిశీలన చేయకుండానే అంతే వస్తుందని కచ్చితంగా చెల్లించాలని లేకపోతే విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించాడని ఆ కుటుంబం బోరుమంది. తాము బీదలమని రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిలో డబ్బులు ఎక్కడి నుంచి తెచ్చి చెల్లించాలని దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ అశోక్‌ను వివరణ కోరగా సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

లాడ్జిపై నుంచి పడి వ్యక్తి మృతి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఓవ్యక్తి లాడ్జీ పైనుంచి పడి మృతి చెందిన ఘటన ఇది. పటాన్‌చెరు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. తమిళనాడుకు చెందిన కార్తికేయన్ స్వామినాథన్(41) పని కోసం పటాన్‌చెరు వచ్చి గణపతి లాడ్జిలో 201 గదిని అద్దెకు తీసుకుని రెండు రోజులుగా ఉంటున్నాడు. గురువారం 11 గంటలకు రెండో అంతస్తులో ఉన్న అతను మద్యం మత్తులో ఉన్నట్లుండి కింద పడిపోయాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని శవపరీక్షకోసం శవాగారానికి తరలించారు.

గోవాలో కేసు నమోదు

అమీన్‌పూర్: కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన 15మందిపై గోవాలో కేసు నమోదు చేశారు. కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో 15 మంది బృందం గోవా విహార యాత్రకు వెళ్లారు. అక్కడ ఓ రెస్టారెంట్‌లో జరిగిన గొడవతో వీరిపై కలాన్‌గేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సమాచారం. దాంతో గ్రామానికి చెందిన కొంతమంది గోవాకు తరలి వెళ్లారు.

పంట ఎండింది.. గ్రాసంగా మారింది!



నీటూర్‌లో ఎండు తెగులుతో నిలువునా ఎండిన కంది పంట

దౌల్తాబాద్, న్యూస్‌టుడే: ఎంతో ఆశతో సాగుచేసిన కందిపంట ప్రకృతి వైపరీత్యాలతో తెగుళ్లు సోకి రైతు నెత్తిన అప్పు భారాన్ని మోపింది. పంట సాగు మొదటి దశలో ఎంతో మురిపించినా కాత పూత దశలో పంటకు ఎండు తెగులు సోకి పంట నిలువునా ఎండిపోయి రైతును తీవ్ర నిరాశకు గురి చేసింది. నీటూర్, కౌడీడ్ గ్రామాల్లో సుమారుగా 120 ఎకరాల్లో కందికి ఎండు తెగులు సోకి ఎండిపోయాయి. దేవర్ పస్లావాద్ గ్రామంలో సుమారుగా 1200 ఎకరాలలో కంది పంటకు మధ్యస్థ దశలో తెల్లదోమ సోకి పూత, కాత రాకపోవడంతో పంట పొలంలో గొర్రెలను మేపుతున్నారు. పంట నష్టపోవడంతో ఏడాది కాలం వృథా అయిందని, పెట్టుబడులు పైబడి అప్పుల పాలయ్యామని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. .వ్యవసాయం చేసే బదులు ఉపాధిహామీ పథకంలో కూలీ లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం మేలని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం స్పదించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



దేవర్‌పస్లావాద్‌లో కందిపంటకు తెల్లదోమ సోకడంతో గొర్రెలను మేపుతున్న రైతులు

వరద జలాలు కాదు.. మంజీరా లీకేజీలు



బోరుబట్ల మార్గంలో లీకవుతున్న మంజీర నీరు



మల్కాపూర్ మార్గంలో..

ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు.. హైదరాబాద్ మహానగర వాసుల దాహార్తిని తీర్చేవి మంజీరా జలాలు.. చుక్కచుక్క పొదుపుగా వినియోగించుకుంటేనే భవిష్యత్‌లో నీటి ఇక్కట్లు ఉండవు. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మంజీరా పైపులకు చాలా చోట్ల లీకేజీలు ఏర్పడ్డాయి. ఆ నీరు సమీపంలోని భారీ గుంతల్లోకి చేరి.. చిన్నపాటి చెరువులను తలపిస్తున్నా.. మరమ్మతులు చేయడం లేదు. హత్నూర మండలం బోరుబట్ల, చందాపూర్, మల్కాపూర్, దౌల్తాబాద్ మార్గాల్లో ఏర్పడిన లీకేజీల చిత్రాలే ఇవి..

– చిత్రాలు: ఈనాడు, సంగారెడ్డి

బీట్‌అధికారి ఇంట్లో అక్రమంగా కలప

స్వాధీనం చేసుకున్న పోలీసు, అటవీఅధికారులు



పట్టుకున్న కలప ఆటోతో పోలీసు, అటవీశాఖ అధికారులు

నారాయణఖేడ్: అటవీశాఖ బీట్ అధికారి ఇంట్లో కలపను అక్రమంగా నిల్వ ఉంచడంతోపాటు, కార్పెంటర్ దుకాణానికి ఆటోలో తరలిస్తున్న టేకు కలపను పోలీసు, అటవీశాఖ అధికారులు తమకు అందిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నారు. ఖేడ్ సీఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్సై నరేందర్, అటవీశాఖ స్థానిక రేంజ్ అధికారి గణేష్ తెలిపిన వివరాల ప్రకారం... అటవీశాఖ ఖేడ్ బీట్ అధికారి శంకర్ ఇంట్లో నుంచి టేకు కలపను కార్పెంటర్ దుకాణానికి తరలిస్తున్నారని అటవీశాఖ డీఎఫ్ఓ వెంకటేశ్వర్‌రావుతోపాటు స్థానిక పోలీసు అధికారులకు గుర్తుతెలియని వ్యక్తులు సమాచారం అందించారు. దీంతో పోలీసు, అటవీశాఖ అధికారులు సిబ్బందితో బీట్‌అధికారి ఇంటికి వెళ్లి పరిశీలించి ఓ గదిలోని టేకు కర్రలను, కార్పెంటర్ దుకాణానికి తరలించిన టేకు కర్రలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న కలప విలువ రూ.30,224 వరకు ఉంటుంది. బీట్ అధికారితోపాటు కార్పెంటర్‌పై కేసు నమోదు చేసి ఆటోతోపాటు కలపను సీజ్ చేశారు. తన కుమారుడు ఇంటి నిర్మాణం చేపట్టారని, అతనికోసమే కర్ణాటకలోని ఔరాద్ నుంచి అనుమతి పొంది కలపను తెచ్చుకున్నాడని బీట్ అధికారి శంకర్ వివరణ ఇచ్చారు.

పేరు సేవ.. అవినీతి తోవ..!



న్యూస్‌టుడే ప్రత్యేక పరిశీలన

● జిల్లాలోని పురపాలికల్లో తీరిదీ.. ● సంగారెడ్డి, జహీరాబాద్‌లో బినామీలతో పనులు
● సదాశివపేటలో పర్సంటేజీల దందా ● అందోలు- జోగిపేటలో ముందుకు సాగని పనులు

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ, జహీరాబాద్, సదాశివపేట, జోగిపేట టౌన్

ఎన్నికలకు ముందు అభివృద్ధి చేస్తామంటూ.. ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు. గెలిచేందుకు రూ.లక్షల్లో ఖర్చు చేశారు.. వెచ్చించిన ఖర్చును దక్కించుకునేందుకు పురపాలక సంఘంలోని పలువురు ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కుతున్నారు. పాలకవర్గాల్లోని కొందరు కీలకమైన ప్రజాప్రతినిధులు తాము అనుకున్నదే సాగాలనే ధోరణిలో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సంగారెడ్డి, జహీరాబాద్‌లో కీలకమైన ప్రజాప్రతినిధులు బినామీ పేర్లతో పనులు చేయిస్తుండగా.. సదాశివపేటలో పర్సంటేజీల దందా కొనసాగుతోంది. అందోలు- జోగిపేటల్లో పనులు ముందుకు సాగడం లేదు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' పరిశీలనాత్మక కథనం..

నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలి

– షాహీద్ మసూద్, పురపాలక శాఖ రీజినల్ డైరెక్టర్

పురపాలక సంఘాల్లో టెండర్లు, ఇతర పనులకు సంబంధించి నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కమిషనర్లకు ఆదేశాలు ఇస్తాం. ఎక్కడైనా పర్సంటేజీలు అడిగితే నేరుగా మాకు సమాచారం ఇవ్వండి. ఉన్నతాధికారులకు నివేదిస్తాం. ఎక్కడా రాజకీయ ఒత్తిళ్లకు గురికావద్దు.

జిల్లా కేంద్రం.. అంతా మా ఇష్టం



సంగారెడ్డి పురపాలక సంఘంలో అద్దె ట్రాక్టర్లు

● జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ప్రజాప్రతినిధుల బినామీ పేర్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఇక్కడ అధికార పార్టీకి చెందిన నాయకులు ఎక్కువ పనులు దక్కించుకున్నారు.
● చెర్యాల సమీపంలో రూ.1.05 కోట్లతో నిర్మించనున్న చెత్తదిబ్బ పనులకు అధికార పార్టీకి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ చివరికి ద పనులు చేజిక్కించుకున్నారు.
● సంగారెడ్డి పురపాలికకు 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2.20 కోట్లు, ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులు రూ.2.05 కోట్లు మంజూరయ్యాయి.
● 13, 14వ ఆర్థిక సంఘం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, నాన్‌ప్లాన్ గ్రాంటు.. ఇలా ఏ పథకం కింద పనులు వచ్చినా సరే.. చివరికి ఒకరి చేతికే పనులు వెళుతున్నాయి.
● కొందరు కౌన్సిలర్లు తమ వార్డుల్లో పనులు చేయాలంటే పర్సంటేజీలు ఇవ్వాలని పట్టుబడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో కౌన్సిలర్ 10 శాతం వరకు డిమాండ్ చేస్తున్నారని బహిరంగ విమర్శలు ఉన్నాయి.
● అధికారులు పట్టించుకోరనే ధీమా.. పాలకవర్గ అండదండలతో పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. అధికారులు కూడా తమకెందుకులే అనే ధోరణిలో ఉన్నారు.
● ఇక్కడ 12 చెత్త సేకరణ ట్రాక్టర్లు అద్దె ప్రాతిపదికన నడుస్తున్నాయి. ఇవన్నీ కొందరు కౌన్సిలర్లకు చెందినవనే విమర్శలున్నాయి.

అవకాశంగా మారిన 'నామినేషన్ పద్ధతి'



ఇటీవల స్థానిక నాయకుడి ఆధ్వర్యంలో నిర్మించిన మురుగు కాలువ

● జహీరాబాద్ పురపాలికలోని కొందరు నాయకులు బినామీ పేర్లపై వివిధ పనులు చేపడుతున్నారు. గతంలో రూ.లక్ష విలువ దాటే పనులకు టెండర్లు నిర్వహించి ఎంపిక చేసిన గుత్తేదారుడితో పనులు చేయించేవారు.
● కానీ ఇటీవల ప్రభుత్వం దానిని సవరించి రూ.5 లక్షల వరకు విలువ చేసే పనులను నామినేషన్ పద్ధతిలో చేసుకునేందుకు అవకాశం కల్పించింది. దీనిని కొందరు నాయకులు అనుకూలంగా మలుచుకున్నారు.
● పాలకవర్గ సభ్యులు, నాయకులే మరొకరి పేరుతో పనులు దక్కించుకుంటున్నారు. అడిగేవారు లేరని నాణ్యత లేని ఇసుక, కంకర వినియోగిస్తున్నారు. సిమెంటు కూడా సమపాళ్లలో పాటించడం లేదు. ప్రధానంగా మురుగు కాలువల పనుల్లో ఈ పరిస్థితి నెలకొంది.
● జహీరాబాద్ పురపాలికకు 14వ ఆర్థిక సంఘం ద్వారా ఏడాది క్రితం భారీగా నిధులు మంజూరయ్యాయి. కానీ వివిధ కారణాలతో పనులు చేపట్టలేదు. కానీ ఇటీవల నామినేషన్ పద్ధతిపై అవకాశం కల్పించగానే పనులు చేయడానికి చాలా మంది ముందుకొచ్చారు.
● 14వ ఆర్థిక సంఘం నిధులను 45 పనులుగా విడదీశారు. ఒక్కో యూనిట్ రూ.5లక్షల లోపు ఉండేలా జాగ్రత్త వహించారు. దీనికి తోడు ఇటీవల కేటీఆర్ ప్రకటించిన రూ.5 కోట్లు కూడా భాగాలుగా చేసేందుకు ప్రణాళిక చేస్తున్నారు.

నేరుగా జోక్యం చేసుకోరు.. కానీ..



సదాశివపేటలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు

● సదాశివపేట పురపాలక సంఘం పరిధిలో ప్రస్తుతం అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. ఇక్కడ ప్రజాప్రతినిధులు నేరుగా పనుల్లో.. టెండర్లలో జోక్యం చేసుకోరు. కానీ వారికి అనుకులంగా ఉండే గుత్తేదారులకు పనులు దక్కేలా చక్రం తిప్పుతారు. 5 నుంచి 10 శాతం వరకు పర్సంటేజీలు తీసుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి.
● పర్సంటేజీలు ఇవ్వకుంటే కొందరు కౌన్సిలర్లు పనులు జరగకుండా అడ్డుపుల్లలు వేస్తుంటారనే విమర్శలు ఉన్నాయి.
● 14వ ఆర్థిక సంఘం, నాన్‌ప్లాన్ గ్రాంటు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పనుల్లో కౌన్సిలర్ల ప్రమేయం అధికంగా ఉంది. సదాశివపేట పురపాలికకు 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.60 కోట్లు, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు రూ.40 లక్షలు మంజూరయ్యాయి.
● వీటికి తోడు ఇటీవల పురపాలక శాఖ మంత్రి ప్రకటించిన రూ.5 కోట్లతో పనులు జరుగుతున్నాయి.

నిధులున్నా.. కనిపించని అభివృద్ధి



అధ్వాన రోడ్డును, మురుగు కాలువను చూపుతున్న స్థానికుడు

● అందోలు-జోగిపేట నగర పంచాయతీగా రూపాంతరం చెంది నాలుగున్నర ఏళ్లు కావస్తున్నా.. అక్కడ అభివృద్ధి జాడ కనిపించడం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
● 13, 14వ ఆర్థిక సంఘం, ప్లాన్, నాన్-ప్లాన్ కింద నగర పంచాయతీకి రూ.5.20కోట్లు మంజూరయ్యాయి. ఇవి ఖర్చుకు నోచుకోక నగర పంచాయతీ ఖాతాలో మూలుగుతున్నాయి.
● పాలకవర్గం ఏర్పడి మూడున్నర ఏళ్లు అవుతున్నా.. కొన్ని వార్డుల్లో మాత్రమే నామమాత్రంగా పనులు చేపట్టారు. రూ.1.17కోట్లతో మురుగుకాల్వలు, ఇతర పనులు చేశారు. ఇందులోనే రూ.25లక్షల వ్యయంతో బోరుబావులు వేశారు.
● ఇటీవలే ఓ వార్డు కౌన్సిలర్ తమ వార్డు పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదని నిరాహార దీక్ష చేశారు. అంతకుముందు వైస్ ఛైర్మన్‌తోపాటు కొంత మంది కౌన్సిలర్లు సైతం దీక్షలు చేపట్టిన సందర్భాలు ఉన్నాయి.

6న ఉద్యోగ మేళా

సంగారెడ్డి టౌన్: స్థానిక పాత డీఆర్డీఏ కార్యాలయంలో ఈనెల 6న ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు డీఆర్డీవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడో తరగతి ఆపై విద్యార్హత ఉన్న వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి ప్రైవేటు సంస్థల్లో అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. 18-35 ఏళ్లలోపు వయస్సు గల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వాసవీ క్లబ్ రీజినల్ అధ్యక్షుడిగా నరేందర్



సంగారెడ్డి మున్సిపాలిటీ: వాసవీ క్లబ్ రీజినల్ అధ్యక్షుడిగా వనం నరేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ అధ్యక్షుడు చందా శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. నరేందర్ గతంలో క్లబ్‌కు పట్టణ అధ్యక్షుడిగా, జోన్ ఛైర్మన్‌గా సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకెళతానని తెలిపారు.

లబ్ధిదారులకు బ్యాంకర్లు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కేశురాం

సంగారెడ్డి మున్సిపాలిటీ: స్వయం ఉపాధి పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు రాయితీ మొత్తాన్ని వెంటనే విడుదల చేశామని, బ్యాంకర్లు కూడా రుణాలు ఇచ్చి సహకరించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కేశురాం అన్నారు. గురువారం జిల్లా బీసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2015-16 సంవత్సరానికి 337 మంది లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో రాయితీ మొత్తాన్ని జమ చేసినట్లు వివరించారు. ఈ నెల 20లోపు గ్రౌడింగ్ పూర్తి చేయాలని కోరారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ లబ్ధిదారుల యూనిట్లను గ్రౌండింగ్ చేసి వెంటనే సంబంధిత యూసీలు సమర్పించాలని బ్యాంకర్లకు ఆదేశించారు. సమావేశంలో బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

చెత్త దిబ్బ సమస్య తేల్చాలని నిరసన



ఆందోళన చేస్తున్న టీమాస్ నాయకులు

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: సంగారెడ్డి పట్టణంలో చెత్త దిబ్బ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని టీమాస్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. గురువారం టీమాస్ ఆధ్వర్యంలో స్థానిక చెత్త దిబ్బ వద్ద ట్రాక్టర్లతో చెత్త తరలింపును అడ్డుకున్నారు. టీమాస్ నాయకులు గురువారం బసవేశ్వర నగర్, నలందానగర్, రామచంద్రారెడ్డి కాలనీల్లో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఛైర్మన్ మల్లయ్య మాట్లాడారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో చెత్త తరలింపు సమస్య తీవ్రంగా ఉన్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిరసనలో నాయకులు మహబూబ్‌ఖాన్, బి.యాదవరెడ్డి, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి పురపాలక కమిషనర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందించారు.

100 తాటి, ఈత చెట్ల నరికివేత

కంది, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిద్రుప్ప గ్రామ శివారులోని నడిమిగడ్డ వద్ద నక్కవాగు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమతి లేకుండా 100 తాటి, ఈత చెట్లను నరికేశారు. బుధవారం ప్రత్యేక వాహనాలతో ఈ చెట్లను తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం నాయకులు అక్కడికి చేరుకున్నారు. నరికేసిన చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్లు గీత సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్నగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికుల ఉపాధికి మొక్కలు పెంచాలని చెబుతుంటే.. కొందరు ఇష్టారీతిని వాటిని నరికేయడం సరికాదన్నారు. ఆబ్కారీ అధికారులు కేసులు పెడుతున్నా.. కొందరు యజమానుల తీరులో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. చెట్లు నరికేసిన వారిపై చర్య తీసుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ముత్యాలుగౌడ్, రాజుగౌడ్, తదితరులు డిమాండ్ చేశారు.



నరికిన చెట్లను పరిశీలిస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

పటాన్‌చెరు

కృష్ణకుమార్‌కు ఎమ్మెల్యే అభినందన

పటాన్‌చెరు అర్బన్: ప్రభుత్వం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా నారాయణఖేడ్ ప్రిన్సిపల్ కృష్ణకుమార్ ఎంపికయినందుకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన సందర్భంగా ఈ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జిల్లా అధ్యక్షులు వెంకటేశం, ఉపాధ్యక్షులు నర్సింహులు, రాంప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



హలో ఈనాడు

పటాన్‌చెరు	: 8008573228
పటాన్‌చెరు అర్బన్	: 8008573229
రామచంద్రాపురం	: 7093981590
జిన్నారం	: 8008573231
గుమ్మడిదల	: 8008573232
అమీన్‌పూర్	: 7993300558

పటాన్‌చెరు అర్బన్

సమస్య: పటాన్‌చెరు గౌతంనగర్‌కాలనీలో మ్యాన్ హోల్ ధ్వంసం అయ్యి మురుగు బయటకు వస్తోంది.
–ధరమ్, గౌతంనగర్ కాలనీ

సమాధానం: మ్యాన్‌హోల్ బాగుచేసేలా చర్యలు తీసుకుంటాం. –వెంకటరమణ, గ్రేటర్ ఏఈ

సమస్య: పటాన్‌చెరు సాయిరాంకాలనీలో రహదారి గుంతలుగా మారింది. –వినయ్, సాయిరాం కాలనీ

సమాధానం: రహదారిని త్వరలోనే మరమ్మతులు చేసి ఇబ్బంది లేకుండా చూస్తాం.
–వెంకటరమణ, గ్రేటర్ ఏఈ

సమస్య: పటాన్‌చెరు వెంకటేశ్వర కాలనీలో తాగునీరు కలుషితంగా వస్తోంది. –సతీష్, వెంకటేశ్వర కాలనీ

సమాధానం: అక్కడ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
–వినోద్‌కుమార్, జలమండలి డీజీఎం

ఏ గోడ ఎప్పుడు కూలునో..!

● శిథిలమవుతోన్న గుమ్మడిదల వసతి గృహం ● విద్యార్థుల్లో ఆందోళన

న్యూస్‌టుడే, గుమ్మడిదల

సంక్షేమ వసతి గృహాల పరిస్థితిపై అధికారులు చెబుతున్న వివరాలకు.. క్షేత్రస్థాయి పరిస్థితులు భిన్నంగా ఉంటున్నాయి. గుమ్మడిదల ఎస్సీ వసతి గృహం నిర్మించి 30 సంవత్సరాల పైనే అవుతోంది. గుమ్మడిదల, జిన్నారం మండలాల్లోనే మొదటిది. వసతి గృహ ప్రధాన రహదారికి సమీపంలో ఉండడం, చుట్టుపక్కల ఎక్కడ వసతి గృహం లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యార్థులు చేరడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఏడాది పూర్తిస్థాయిలో కోటా నిండిపోతుంది. కానీ ఇక్కడ సరైన సౌకర్యాలు లేకపోవడం



కూలే స్థితిలో ప్రవేశ ద్వారం



వసతి గృహంలో పెచ్చులూడుతున్న తీరు..



పడిపోతున్న శౌచాలయాల పైకప్పు

ఆందోళన కల్గిస్తోంది.

ఇదీ పరిస్థితి..

వసతి గృహ ప్రవేశ ద్వారం కూలిపోయే స్థితిలో ఉంది. వసతి గృహంలోని నాలుగు గదులు, చదువుకునే గది, కార్యాలయం, వంటశాల, శౌచాలయాలు పరిస్థితి అధ్వానంగా ఉంది. విద్యార్థులు పడుకునే గది పైకప్పు పెచ్చులూడి కింద పడిపోయింది. ఆ సమయంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. శౌచాలయం పైకప్పూ కూలిపోయింది. మరో పైకప్పు పడిపోయే స్థితిలో ఉంది. దీంతో భయం భయంగా ఉందని విద్యార్థులు పేర్కొంటున్నారు. వంటశాల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. పై కప్పు కూలిపోతుండడంతో ప్లాస్టిక్ కవర్లు పెట్టారు. వర్షాకాలం వచ్చిందంటే విద్యార్థులు రాత్రి పూట భయం భయంగా గడుపుతున్నారు. ఏ గోడ ఎప్పుడు పడిపోతుందో తెలియని స్థితిలో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ప్రతి పాదనలు పంపించాం..

–వెంకట రమణారెడ్డి, వసతి గృహ సంక్షేమాధికారి

ఎస్సీ వసతి గృహ పరిస్థితిపై గత 18 నెలల క్రితం వివరించాం. వసతి గృహం శిథిలావస్థకు చేరిన విషయంతో పాటుగా మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. విషయాన్ని జిల్లా అధికారులకు స్పష్టంగా తెలియచేశాం. గృహంలో కొన్ని గదులు పెచ్చులూడుతుండడంతో విద్యార్థులను మంచిగా ఉన్న గదుల్లో నిద్రపోతున్నారు.

ఎంఎంటీఎస్ వేళలు



పటాన్‌చెరు అర్బన్: **(ఆది వారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)**

లింగంపల్లి నుంచి ఫలక్‌నూమా:4.25, 5.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 **(చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)**

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

మా భూములు మాకే అప్పజెప్పాలి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చెప్పిన విధంగా దళితల భూమిని దళితులకే ఇచ్చివేయాలని ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్ డిమాండ్ చేశారు. పటాన్‌చెరు పరిధిలో ఉన్న 639 సర్వేనంబరులో గతంలో మాదిగలకు కేటాయించిన భూమిలో వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 1954లో తమకు కేటాయించిన భూములు 1985 వరకూ మా ఆధీనంలోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డప్పు యాదయ్య, సామయ్య, లక్ష్మయ్య, యాదయ్య, అంతయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా

ఈనాడు కథనానికి స్పందన

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యలపై 'ఈనాడు'లో 'పారిశ్రామికవాడలో సమస్యల తిష్ఠ' శీర్షికన ఇచ్చిన కథనానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్పందించారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఎస్ఐఐసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జరుగుతున్న పనులపై ఆరా తీశారు. అంబేడ్కర్‌కాలనీ నుంచి వెంకటేశ్వర థియేటర్ వరకూ నిర్మాణంలో ఉన్న రహదారిలో మధ్యలో ఏర్పాటు చేసే డివైడర్‌పై విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో ఖాళీగా ఉన్న టీఎస్ఐఐసీ స్థలాలను ప్రజా అవసరాల కోసం వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజరు రేవతీబాయి, డీజెడ్ఎం సంతోష్‌కుమార్, ఐలా కమిషనర్ జనార్దన్, సివిల్ చీఫ్ ఇంజినీర్ లక్ష్మీకాంతరెడ్డి పాల్గొన్నారు.



పటాన్‌చెరు ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఆరాతీస్తున్న ఎమ్మెల్యే

కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: దోసకాయ రూ 30, దొండకాయ 30, బంగాళదుంప 15, చామదుంప 30, టమాట 10, బెంగళూరువంకాయ 20, వంకాయ 15, తెల్లవంకాయ 20, క్యాబేజి(ఒకటి) 20, క్యాలిఫ్లవర్(ఒకటి) 25, గోకరకాయ 35, క్యాప్సికం 45, పచ్చిమిర్చి 40, బెండకాయ 35, కాకరకాయ 40, చిక్కుడుకాయ 50, బీరకాయ 45, కీర 30, క్యారెట్ 40, బొబ్బరికాయ 25, బీన్స్ 20, సొరకాయ 12, బీట్‌రూట్ 30, నిమ్మకాయలు(5) రూ.10, మునగకాడలు(3) రూ.20

కాలసూచికల ఆవిష్కరణ



పీఆర్టీయూ కాలసూచిక ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు

గుమ్మడిదల: ఉపాధ్యాయ సంఘం కాలసూచికను గుమ్మడిదల పాఠశాలలో ఆవిష్కరించారు. గురువారం గుమ్మడిదల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలో పీఆర్టీయూ కౌన్సిలర్ రామచెంద్రారెడ్డి 2018 కాలసూచిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివకుమార్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐడీఏ బొల్లారం, జిన్నారం: ఐడీఏ బొల్లారంలోని సాయిబాబా మందిరంలో గురువారం 2018 కాలసూచిక ఆవిష్కరించారు. ప్రత్యేక పూజల తరువాత ఆలయ కమిటీ ఛైర్మన్ కె బాల్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి నాగార్జునా చార్యులు, ప్రతినిధులు ప్రసాద్, విజయ్‌రెడ్డి పాల్గొన్నారు. ఐడీఏ బొల్లారం ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో కాలసూచిక ఆవిష్కరించారు. సర్పంచి రోజారాణి, పాఠశాల ఛైర్మన్ సుకృత్‌కుమార్, ప్రిన్సిపల్ అనుపమ పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకారం



మాట్లాడుతున్న సర్పంచి



హాజరైన గ్రామస్థులు

రామచంద్రాపురం రూరల్: గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రతి వ్యక్తి సహకారం అందించాలని రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామసర్పంచి సోమిరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామంలో సమస్యలు పరిష్కారం చేయడానికి నిధులు మంజూరు అవుతున్నాయని వివరించారు. వెలిమెల గ్రామంలో సర్పంచి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి మట్టయ్య పాల్గొన్నారు.

రూ. 60 వేలు చోరీ

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంలో పెట్టిన నగదు చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి కథనం ప్రకారం.. పటాన్‌చెరు పట్టణం జేపీకాలనీకి చెందిన చికెన్ వ్యాపారి తాహేర్ ఈ నెల 1న తన ద్విచక్రవాహనంలో రూ.60 వేలు నగదు ఉంచారు. వాహనాన్ని రాజుకు టీ తీసుకురమ్మని ఇచ్చాడు. రాజు టీ తీసుకు వచ్చాక తాహేర్ వ్యాపారంలో రద్దీగా ఉండటంతో తాళంచెవి ఇచ్చి వెళ్లి పోయాడు. దుకాణం మూసిన అనంతరం ద్విచక్రవాహనంపై కొంత దూరం వెళ్లి చూసుకునే సరికి నగదు కన్పించకపోవడంతో పటాన్‌చెరు ఠాణాలో ఫిర్యాదు చేశాడు.

ఎస్సీ, బీసీ కార్పొరేషన్లకు రూ.60 లక్షలు మంజూరు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలానికి ఎస్సీ, బీసీ కార్పొరేషన్‌లకు రూ.60 లక్షలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. చిట్కుల్ గ్రామానికి చెందిన దుర్గయ్య కోసం కొనుగోలు చేసిన వాహనాన్ని క్యాంపు కార్యాలయం లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీశైలంయాదవ్, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోందని కార్పొరేటర్ అంజయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం రామచంద్రాపురం ఎస్ఎన్ కాలనీ, సండేమార్కెట్ ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో ముగ్గులు వేయించారు.

పటాన్‌చెరు



రూ.10.23 కోట్లతో అభివృద్ధి పనులు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు భారతీ నగర్ డివిజన్‌ను సందర్శించనున్నారని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలు అన్నారు. ఈ మేరకు గురువారం ఎల్ఐజీ కాలనీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శనివారం సాయంత్రం రూ. 10.23 కోట్లు విలువైన అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని అన్నారు. విద్యుత్తు సమస్యలు తగ్గి రైతులకు 24 గంటల పాటు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అంజయ్యయాదవ్, సింధూ ఆదర్శరెడ్డి పాల్గొన్నారు.

పటాన్‌చెరు: నిరుద్యోగులకు రుణాలు ఇవ్వం ద్వారా ఉపాధి కల్పిస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం పటాన్‌చెరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన రుణంతో కొనుగోలు చేసిన కారును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు అవుతున్నాయని వివరించారు. ఇప్పటికే 27 మంది నిరుద్యోగులకు రూ.60లక్షలు రుణాలుగా అందజేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీశైలంయాదవ్, ఎంపీడీఓ అనంతరెడ్డి, పంచాయతీరాజ్ విస్తరణ అధికారి దేవదాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు


హాజరైన కాలనీ వాసులు

రామచంద్రాపురం రూరల్: గ్రామీణ ప్రాంతాలు పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలు అన్నారు. ఈ మేరకు రామచంద్రాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఉస్మాన్‌నగర్ గ్రామానికి చెందిన అసైన్డ్ భూముల రైతులకు పరిహారం అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామచంద్రాపురం మండలం పెద్దఎత్తున అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఇందుకు అనుగుణంగా పెద్దఎత్తున భూ సేకరణ చేశామని అన్నారు. ఉస్మాన్ నగర్ గ్రామంలో అసైన్డ్ భూములు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. అందుకు అనుగుణంగా అధికారులు రైతులతో మాట్లాడి పరిహారం పూర్తిగా చెల్లింపులు జరిపామని వివరించారు. అనంతరం 68 మంది గ్రామస్థులకు రూ.22కోట్లు విలువైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరి యాదవ్, తహసీల్దారు మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ సుధీర్, ఎంపీటీసీ సభ్యుడు నర్సింహ, సర్పంచి కల్పనా శ్రీనివాస్, ఉపసర్పంచి శ్యాంరావు పాల్గొన్నారు.

పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరు పట్టణం హజ్రత్ నిజాముద్దీన్ షహీద్ దర్గాను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సందర్శించారు. కూరగాయల వ్యాపారులతో కలిసి దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు, రామచంద్రాపురం కార్పొరేటర్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం రూరల్: ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న శ్రావ్యకు రూ.22వేలు ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి సహాయం చేశారు. ఈ మేరకు గురువారం ఎల్ఐజీ కాలనీలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో కలిసి నగదు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధూ ఆదర్శరెడ్డి, అంజయ్యయాదవ్ హాజరయ్యారు.

రెండు గ్రామాల్లో సభలు


ఐడీఏ బొల్లారం గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచి

జిన్నారం: ఐడీఏ బొల్లారం, ఖాజీపల్లి పంచాయతీలలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ మేరకు ఆదాయ వ్యయాలు చదివి వినిపించటంతో పాటు గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. భవిష్యత్తులో చేసే కార్యక్రమాల వివరాలు అందించారు. ఐడీఏ బొల్లారంలో సర్పంచి కె రోజారాణితో పాటు కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఖాజీపల్లిలో సర్పంచి మమతతో పాటు కార్యదర్శి సంతోష్‌కుమార్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుదాం

అనంతారం, గుమ్మడిదల: అనంతారం గ్రామాన్ని స్వచ్ఛగ్రామంగా తీర్చిదిద్దుదామని సర్పంచి కిష్టయ్య అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించారు. వాటిని వెంటనే శుభ్రంగా చేయాలన్నారు. గ్రామంలో త్వరలోనే పూర్తి స్థాయి అంతర్గత భూగర్భ మురుగు కాలువల నిర్మాణం పూర్తవుతుందన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఆండాళమ్మ, ఉపసర్పంచి నరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్థులు గోపాల్, యాదిరెడ్డి, మహేశ్ యదవ్, బుచ్చిరెడ్డి, సత్తయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆయప్ప పడిపూజ


అయప్ప పూజలో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యుడు

అమీన్‌పూర్, న్యూస్‌టుడే: ఐలాపూర్ గ్రామంలో సర్పంచి రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం అయప్ప పడిపూజ జరిగింది. ఉదయం నుంచి గ్రామంలో అయప్ప పాటలు మారుమోగాయి. అయప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ పూజ కార్యక్రమానికి పటాన్‌చెరు జడ్పీటీసీ సభ్యుడు గడీల శ్రీకాంత్‌గౌడ్ హాజరయ్యారు. భక్తిమార్గలో గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సర్పంచి రవికుమార్ కోరారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

అమీన్‌పూర్, న్యూస్‌టుడే : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ నాయకుడు కాట శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం బీరంగూడ రాఘవేంద్రకాలనీలో వివిధ పార్టీలకు చెందిన యువకులు కాట శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి కాంగ్రెస్‌తోనే అవుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా.. ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం కేవలం ప్రకటనలతోనే ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, రవీందర్, సలీం, ఏడుకొండలు, సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరుతున్న యువకులు

ఈత చెట్లకు నిప్పు

జిన్నారం, న్యూస్‌టుడే: జిన్నారంలో 1002 సర్వే నంబరులో ఈత చెట్లకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గౌడసంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐదెరాల్లోని ఈత వనాల చుట్టూ ఇనుప కంచె వేయగా కడీలను విరగ్గొట్టినట్లు తెలిపారు. ఈత చెట్లకు నిప్పు పెట్టి దహనం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

మాధవరం, జిన్నారం: మాధవరంలో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక శివాలయంలో అభిషేకాలు, పూజల తరువాత సుమారు 20 మంది గ్రామస్థులు శివమాల దారణ చేశారు. 41 రోజుల పాటు నిష్ఠతో మాలధారణ పూజలు ఉంటాయని అన్నారు. వచ్చే శివరాత్రి వరకు పూజలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి సురేందర్ గౌడ్, ఆత్మ డైరెక్టర్ గణేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

వ్యర్థాల ట్యాంకర్ పట్టివేత

ఐడీఏ బొల్లారం, జిన్నారం: గ్రానైట్ పరిశ్రమ నుంచి తెచ్చిన వ్యర్థాలను పారబోస్తుండగా ఐడీఏ బొల్లారం గ్రామస్థులు పట్టు కున్నారు. తెరాస గ్రామ కమిటీ అధ్యక్షుడు, పంచాయతీ వార్డు సభ్యుడు వి.హనుమంతరెడ్డితో పాటు మరి కొంత మంది స్థానిక చెరువులో వ్యర్థాలు పారబోస్తుండగా గురువారం పట్టుకున్నారు. గ్రామానికి చెందిన శేషారెడ్డికి చెందిన ట్యాంకర్ అని హనుమంతరెడ్డి తెలిపారు. ప్రభుత్వం మిషన్ కాకతీయ కింద రూ.లక్షలు వెచ్చించి చెరువులను బాగుచేస్తుంటే స్థానికంగా మోత్కుల కుంటను వ్యర్థాలతో నింపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా ట్యాంకర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు.



గ్రానైట్ వ్యర్థాలను పారబోసే ట్యాంకర్‌ను పట్టుకున్న గ్రామస్థులు

'ఐటీఐ' అనుమతి దరఖాస్తుపై విచారణ

సంగారెడ్డి టౌన్: స్థానిక ఓడీఎఫ్ కాలనీలో ఓ ప్రైవేటు ఐటీఐ ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తుపై సాంకేతిక విద్యాశాఖ అధికారులు గురువారం విచారణకు వచ్చారు. ఐటీఐ ఏర్పాటుకోసం నిర్మించిన షెడ్డుతో పాటు ఆనుకొని ఉన్న ప్రైవేటు జూనియర్ కళాశాల భవనాన్ని కూడా యాజమాన్యం చూపే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు రావటంతో జిల్లా ఇంటర్ విద్యాధికారి కిషన్ అక్కడికి చేరుకున్నారు. జూనియర్ కళాశాల బోర్డును పక్కకు పెట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. జూనియర్ కళాశాల కోసం భవనంలోని రెండు అంతస్తుల్లో కలిపి 8వేల చదరపు అడుగుల స్థలం ఉండాల్సిందేనని ఆ స్థలంలో ఐటీఐ ఏర్పాటుకు మాత్రం అనుమతించేది లేదని సాంకేతిక విద్యాశాఖ నుంచి వచ్చిన విచారణ అధికారులతో తెలిపారు. ఐటీఐ కళాశాల అనుమతి విషయమై అధికారులు విచారణకు వచ్చిన సమయంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు సెలవు ఇవ్వటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

బస్సు కోసం నిరసన

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: గ్రామానికి బస్సు నడపాలని కంది మండలం చిమ్నాపూర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థిని సింధు మరోసారి నిరసన వ్యక్తంచేసింది. ఈనెల 2న చేయి కోసుకొని నిరసన వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. గురువారం మొదట కొద్దిసేపు పరిపాలన కార్యాలయం ఎదుట బైఠాయించింది. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసింది. పోలీసులు నచ్చజెప్పి విరమింపజేశారు.

వైకుంఠపురంలో పల్లకీ సేవ

సంగారెడ్డి మున్సిపాలిటీ: పట్టణ శివారులోని వైకుంఠపురంలో గురువారం ఉత్సవమూర్తికి పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణ చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం వెంకటేశ్వర స్వామికి దేవాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలు జరిగాయి.

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు

ఎన్కపల్లి, (సదాశివపేట): సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారిణి అనిత అన్నారు. గురువారం మండలంలోని ఎన్కపల్లి గ్రామ రైతులకు సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పురుగుల మందులు ఎక్కువ మోతాదులో పిచికారీ చేయడం వల్ల భూసారం తగ్గుతుందన్నారు

విద్యార్థుల బకాయిలు చెల్లించాలి: పీడీఎస్‌యూ



కలెక్టరేట్ వద్ద పీడీఎస్‌యూ నేతల నిరసన

సిద్దిపేట అర్బన్: పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, బోధన రుసుము వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ గురువారం సిద్దిపేట పాత బస్టాండు నుంచి కలెక్టరెట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఉపకారవేతనాలు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

CLASSIFIEDS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 390/- చిల్లర ధర రూ॥ 4.50 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 52/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

WANTED DEALERS/AGENTS

మనీ ట్రాన్సర్స్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

BUSINESS OFFER

Franchise Opportunity Turn Your Passion for Education into a Lucrative Business Opportunity Spoken English/ Soft Skills Entrance Coaching Institute in Hyd 7032234599

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసై. రోజు మంచి ఆదాయం. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. 07338784267, 09790852975.

EDUCATION

B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

కేంద్రప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు 2/3/6 నెలలో నేర్చుకుంటూ, ఉద్యోగం 10th - డిగ్రీ (పాస్/ ఫెయిల్) ✆ 8179389986

SCHOOLS & COLLEGES

Join In Degree PG In BBA Bcom MBA Mcom Ct Millennium Business School. ✆ 9603937005

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలికల దివ్య ఔషదం నరాలకు శక్తి కలిగించి ధృఢత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడినవారు సైతం వాడవచ్చును. 9989274075, 9030102200

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

LAND FOR SALE

పటాన్‌చెఱు 1600గజాల ఇండస్ట్రియల్ స్థలము అమ్మకమునకు కలదు. అగర్వాల్ రబ్బర్ ఇండస్ట్రీస్ దగ్గరలో సంప్ర: ✆ 9704405067 / 9704405078

JOBS

Wanted Finance Executives at Bajaj Show Room @ Sangareddy Contact: Kakateeya Auto Lines, Masab Tank, Hyd. Ph: 7799906584/ 9100071191

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. Email:irpinfratech@yahoo.in.

Wanted Primary Teachers for Geetha School - Chegunta Contact: 9100995918 Beenamathew, 9100995919 Mail: geetha hs chegunta@gmail.com

హైద్రాబాద్‌లో 5 స్టార్ హోటల్స్‌కి సర్వీస్ బాయ్స్, హెల్పర్స్, సెగార్డ్స్ కావలెను. జీతం: 13200-15000. రూం+ భోజనం ఫ్రీ. ✆ 9550284808, 9885311366

కావలెను సిద్దిపేట ధర్మకాంట (వేబ్రిడ్జి)లో పనిచేయుటకు యువకులు కావలెను Qly 10th, 21సం॥ వయస్సు పైబడి వుండవలెను పర ఊరివారికి ప్రాముఖ్యత మరియు డ్రైవర్ కావలెను మంచి వేతనం + భోజనం + వసతి కలదు Ph: 9246949421

ANM కావలెను. స్కోప్ - టిసాక్స్ - TI మెదక్‌జిల్లా అర్హత: ANM ట్రైనింగ్ scope_alliance@yahoo.co.in ✆ 9849455481.

SVSS Groupలో సిద్దిపేట మరియు తూప్రాన్ పరిసరాల వారికి గొప్ప ఉద్యోగ అవకాశాలు సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అర్జెంట్‌గా కావలెను. సంప్ర॥ స్వామి, 93921 43108, 99088 13537.

సదాశివపేటలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన ఫిట్టర్లు & ఫోర్క్‌లిఫ్ట్ డ్రైవర్లు కావలెను. ✆ 9666578684

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpop-corn.com) for Telangana Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

SECURITY GUARDS

మేడ్చల్ ఏరియాలో పనిచేయుటకు అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్ కావలెను. Sal-10K. సంప్రదించండి. 9246815300 / 040-27795300

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



బిడ్డా.. నీ జ్ఞాపకం పదిలం!

- కుమారుడి స్మారకార్థం ఫుట్‌బాల్ కప్ పోటీలు
- రెండేళ్లుగా ఓ తండ్రి ప్రయత్నం
- నేటి నుంచి జహీరాబాద్‌లో అంతరాష్ట్ర పోటీలు

న్యూస్‌టుడే, జహీరాబాద్ అర్బన్

ఆసక్తి, అభిరుచికి అనుగుణంగా బిడ్డలను క్రీడల్లో ప్రోత్సహించే తల్లిదండ్రులు ఉంటారు. ప్రత్యేక శిక్షణ, శిక్షకుల వద్ద చేర్పించే వారు మరి కొందరు. ఫుట్‌బాల్‌ను ప్రాణంగా ప్రేమిస్తూ.. ఆడే కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే జ్ఞాపకార్థం క్రీడోత్సవాన్ని నిర్వహిస్తూ.. క్రీడాభిమానాన్ని చాటుకుంటున్నాడు ఈ తండ్రి. రెండేళ్లుగా రూ.2 లక్షలకు పైగా ఖర్చు చేస్తూ అంతరాష్ట్ర ఫుట్‌బాల్ పగలు, రాత్రి నిర్వహించే క్రీడలు ఏర్పాటు చేస్తున్నారు. విజేత, నిప్ఫ్రమణ జట్లకు నగదు, జ్ఞాపికలు బహుకరిస్తున్నారు. జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో శుక్ర, శని, ఆదివారాల్లో జరగనున్న క్రీడోత్సవంపై 'న్యూస్‌టుడే' కథనం...


క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లు


మైదానంలో దుమ్మురేగకుండా తడుపుతున్న ఆటగాడు

ఇదిగో ఇలా..

జహీరాబాద్ మండల అల్లిపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ జమీలుద్దీన్ కుమారుడు మహ్మద్ విఖార్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతూ.. రెండేళ్ల క్రితం బీదర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఫుట్‌బాల్ ఆటపై అమితాసక్తి కనబరిచే కుమారుడి కోసం క్రీడాకారులను ప్రోత్సహించాలని సంకల్పంతో పోటీలు నిర్వహిస్తున్నారు. జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో విఖార్ మెమోరియల్ ఛాలెంజ్ ట్రోఫీలో ఉమ్మడి మెదక్ జిల్లా, హైదరాబాద్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్రలోని బీదర్, గుల్బర్గా, ముంబయి, పర్బనీ, జాల్నా, నాందేడ్ ప్రాంతాల నుంచి 16 జట్లు పాల్గొంటున్నాయి. శుక్ర, శని, ఆదివారాల్లో జరిగే ఆటలను ఉదయం 10:30 నుంచి రాత్రి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. క్రీడోత్సవాల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు బస, విడిది సౌకర్యాలను నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే క్రీడా మైదానంలో ఫ్లడ్ లైట్ల బిగింపు, మైదానం చదువు చేయడం.. ఇతరాత్ర ఏర్పాట్లు పూర్తి చేశారు. విజేత జట్టుకు రూ.20 వేలు, నిప్ఫ్రమణ జట్టుకు రూ.15 వేలు అందజేయనున్నారు.

క్రీడకు ప్రోత్సాహం..: జమీలుద్దీన్, విఖార్ తండ్రి



క్రీడలను అమితంగా ఇష్టపడే కుమారుడి జ్ఞాపకార్థం టోర్నమెంట్ నిర్వహించడంతో బిడ్డకు నిజమైన నివాళిగా భావిస్తున్నా. యువ క్రీడాకారులను ఈ విధంగా ప్రోత్సహించే అవకాశం రావడం సంపృప్తినిస్తుంది.

గీతంలో సంప్రదాయ దినోత్సవం



పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం సంప్రదాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రాంగణంలో పంప్రదాయ వస్త్రాలు ధరించి ర్యాలీ జరిపారు. క్యాట్‌వాక్ ప్రదర్శించారు. యువతీ యువకులు పోటీపడి దుస్తులు ధరించినట్లు కనిపించింది. హైదరాబాద్ బిజినెస్ స్కూల్ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామీణ వంటకాలతో విందులు చేశారు.


సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు

మద్యం తాగి వాహనం నడిపిన 41 మందిపై కేసు

సంగారెడ్డి అర్బన్: వివిధ ఠాణాల పరిధిలో పోలీసులు తనిఖీలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిస్తున్న 41 మందిపై కేసులు నమోదు చేశామని సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్ తెలిపారు. వారిని న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా ఒక రోజు నుంచి రెండు రోజుల వరకు జైలు శిక్ష విధిస్తూ ఏడీఎం కోర్టు న్యాయమూర్తి దేవీమానస తీర్పు ఇచ్చారన్నారు. సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో 13 మంది, పట్టణ ఠాణా పరిధిలో ఇద్దరు , గ్రామీణ ఠాణా పరిధిలో నలుగురు, ఇంద్రకరణ్‌లో ఇద్దరు, సదాశివపేటలో ఆరుగురు, కొండాపూర్‌లో ఐదుగురు, పటాన్‌చెరులో ఒక్కరు, బీడీఎల్ భానుర్‌లో ఎనిమిది మంది జైలు శిక్ష విధించారన్నారు.

జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన రాములు

నారాయణఖేడ్: జాతీయస్థాయిలో జరిగిన కిక్‌బాక్సింగ్ పోటీల్లో మండలంలోని సిర్గాపూర్‌కు చెందిన రాములు ప్రతిభచూపారు. ఈ మేరకు కిక్‌బాక్సింగ్‌లో డిప్లొమా ధ్రువపత్రాన్ని పోటీల నిర్వాహక సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు మహిపాల్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. గతనెల 23, 24 తేదీల్లో జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలలు హైదరాబాద్‌లో నిర్వహించారు. రాములు గతంలో సైతం అమృత్‌సర్‌లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభను కనబరిచి డిప్లొమా ధ్రువపత్రం సాధించారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలోనూ నిర్వహించిన పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన రాములును పలువురు అభినందించారు.

మొక్కల సంరక్షణకు పటిష్ఠ చర్యలు

రాయపోల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల సంరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర హరితహారం ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ తెలిపారు. గురువారం హరితహారం ప్రాజెక్టు ప్రత్యేక మానిటరింగ్ బృందం రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలను పరిశీలించింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో మొక్కలు ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలోనే నాటారని, వాటి సంరక్షణలో కూడా ముందంజలో ఉండాలన్నారు. జిల్లాల్లో నాటిన మొక్కల సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో పరిశీలించేందుకు ప్రత్యేకంగా మానిటరింగ్ బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ బృందం సిద్దిపేట జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించనుందని తెలిపారు. రాయపోల్ మండలంలో మొక్కల సంరక్షణ చర్యలు బాగున్నాయని కితాబు ఇచ్చారు. మొక్కల సంరక్షణకు తీసుకున్న చర్యలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి స్వామి గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. తాము పరిశీలించిన అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ పర్యటనలో సీజీజీ ప్రతినిధి రాజేశ్, యూనిట్ సభ్యులు శ్రీజ, ఏపీఓ మల్లారెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సర్పంచి స్వామి, హరిత సైనికులు పాల్గొన్నారు. అనంతరం వారు అనాజీపూర్, రాయపోల్ గ్రామాల్లో నాటిన మొక్కలను పరిశీలించారు.



నాణ్యంగా నిర్మించలేదని ఇటీవల తాళం వేసిన షెడ్డు

సరిపడా నిధులు.. సరిపోలని పనులు!

(మొదటిపేజీ తరువాయి) కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక దృష్టి నిలిపింది. మెరుగైన సేవల కోసం రూ.కోట్లు మంజూరు చేస్తోంది. ఆయా పనులు చేస్తున్న గుత్తేదారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం రోగులకు శాపంగా మారుతోంది. సకాలంలో పూర్తికాకపోవడం ఒక ఎత్తు, ఇప్పటికే కొలిక్కి వచ్చిన వాటిలో నాణ్యత కనిపించడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రత్యేక వార్డులకు గ్రహణం

గుండె, మూత్ర పిండాల వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్స చేసేందుకు ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయాలంటూ రెండేళ్ల క్రితమే ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఒక్కో వార్డుకు రూ.30 లక్షల చొప్పున రూ.60 లక్షలను నిరుటి ఫిబవరిలో విడుదల చేశారు. ఆయా వార్డులలో పనులు సగం వరకే పూర్తి చేసి సంబంధిత గుత్తేదారులు చేతులు ఎత్తేశారు. ఇది జరిగి కనీసం ఆరు నెలలు కావస్తోంది. అప్పటి నుంచి ఎలాంటి ప్రగతి లేదు. మరోవైపు ఆయా వార్డుల్లో ఏర్పాటు చేయాల్సిన పరికరాల కొనుగోలు విషయాన్ని ఎవ్వరూ పట్టించుకోవడంలేదు.

నాణ్యతపై ఆరోపణలు

రోగుల బంధువుల కోసం ప్రత్యేకంగా షెడ్లు, వారు కూర్చోవడానికి బండలు, ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనశాలలు తదితర పనులు చేసేందుకు నిరుడు రూ.50 లక్షలు మంజూరు చేశారు. ఆయా పనుల్లో నాణ్యతా లోపంపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు రావడంతో ఆర్అండ్‌బీ అధికారులు స్పందించారు. పనులు నాణ్యతతో చేయాలని గుత్తేదారును ఆదేశించారు. ప్రస్తుతం రెండుచోట్ల షెడ్లు వేశారు. రెండుచోట్ల బండలు పరిచి మధ్యలోనే ఆపేశారు. తమకు అయిదు నెలలుగా బిల్లులు రావడం లేదని గుత్తేదారు పనులన్నీ ఆపేశారు. ఫలితంగా రోగులకు తిప్పలు తప్పడం లేదు.

అరకొరగా రంగులేశారు

భవనాలకు ప్రత్యేకంగా రంగులు వేయడంతోపాటు మూత్రశాలలు, మరుగుదొడ్లకు మరమ్మతులు చేయడానికి రూ.50 లక్షలు మంజూరు చేశారు. అవి వచ్చి మూడు నెలలు కావస్తోంది. కొన్నింటికి అక్కడక్కడ రంగులు పూర్తిచేయగా మరి కొన్ని భవనాలకు వేయాల్సి ఉంది. పాలిషింగ్ పనులు ప్రస్తుతం సాగుతున్నాయి. వీటిలో నాణ్యతా లోపాలున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు. ఇలా ఆయా పనులు ఈనెల 26 నాటికి కావడం కష్టమేనన్న అభిప్రాయం పలువురి నుంచి వ్యక్తమవుతోంది.

వెంటనే వేగం పెంచుతాం

–కె.రాజు గౌడ్, వైద్యావిధాన పరిషత్తు ఆసుపత్రుల పర్యవేక్షకులు

జిల్లా కేంద్రమైన ప్రభుత్వ ఆసుపత్రికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది. పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మూత్ర పిండాలు, గుండె వ్యాధుల చికిత్స వార్డుల పనులు సగం వరకు అయ్యాయి. వాటిని వెంటనే పూర్తి చేస్తాం. మిగిలిన రూ.లక్షల ఆధునిక పనులు నాణ్యత లోపాలతో చేసిన వారికి బిల్లులు ఇవ్వకుండా చూస్తాం. నాణ్యతతో పనులు చేసేవారికి బిల్లులు చెల్లిస్తాం. చేయని గుత్తేదారులు ఉంటే ఇతరులకు బాధ్యత అప్పగిస్తాం. ఈనెల 26నాటికి ఆయా పనులను పూర్తి చేస్తాం.



గచ్చుపై మధ్యలోనే ఆగిన బండల పనులు

రూ.7 కోట్లున్నా.. ప్రగతి లేదు

(మొదటిపేజీ తరువాయి) ఇవ్వడంలేదని, కారణాలు సైతం చెప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నగర పంచాయతీలో పారిశుద్ధ్య సిబ్బందిని సైతం ఎవ్వరూ పట్టించుకోవడంలేదని, కాలనీల్లో ఎక్కడ చూసినా చెత్త, దోమలు కనిపిస్తున్నాయని వాపోయారు. ఇక పట్టణంలో ఏ అభివృద్ధి పనిని చేపట్టాలని కోరినా మిషన్ భగీరథ పేరు చెబుతున్నారని తెలిపారు. దానితో సంబంధం లేని సిమెంటు రోడ్లు, శ్మశానవాటికలు, ప్రహరీ గోడలు వంటి వాటిని చేపట్టాలని కోరినా ఫలితం ఉండటం లేదన్నారు. గట్టిగా నిలదీస్తే ఎమ్మెల్యే బాబూమోహన్ బెదిరిస్తున్నారంటూ అంతర్గతంగా చెబుతున్నారన్నారు. ఇకనైనా అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యాలయంలో ఫిర్యాదు చేసిన నగర పంచాయతీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల వెంట కౌన్సిలర్లు ప్రదీప్‌గౌడ్, తుపాకుల సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఫలిస్తున్న.. బయోమె'ట్రిక్'..!

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

కళాశాలకు హాజరు కాకపోయినా ఫరవాలేదు. అప్పుడప్పుడు వెళితే సరిపోతుంది. పరీక్షల సమయంలో చూసుకోవచ్చు. ఐటీఐలో చేరుతున్న విద్యార్థుల్లో ఎక్కువ మంది ఆలోచన ఇదే. తరగతులకు హాజరవుతున్న వారు చాలా తక్కువ మంది ఉంటున్నా పరీక్షలు రాసే వారి సంఖ్య మాత్రం ఎక్కువగా ఉంటోంది. కళాశాలకు రాకుండా పరీక్షల్లో ఎలాగోలా గట్టెక్కినా నైపుణ్యాల లేమితో ఉపాధి, ఉద్యోగావకాశాల సాధనలో వెనుకబడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో ఐటీఐల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. ఈ విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకువచ్చారు. దీనిపై 'న్యూస్‌టుడే' కథనం.



విద్యార్థులతో నిండుగా సంగారెడ్డి ఐటీఐలోని ఫిట్టర్ ట్రేడ్

సమయానికి చేరుకుంటున్నారు

బయోమెట్రిక్ యంత్రంతో హాజరుతో పాటు సమయం కూడా నమోదవుతోంది. ఆలస్యమైతే ఇబ్బందులు తలెత్తుతాయన్న ఉద్దేశంతో విద్యార్థులు సమయానికి చేరుకుంటున్నారు. ఉదయం పూట విద్యార్థులు ఒకేసారి చేరుకొని వేలిముద్ర వేసేందుకు బయోమెట్రిక్ వద్ద వరుస కడుతున్నారు. జిల్లాలో నాలుగు ప్రభుత్వ ఐటీఐలు ఉన్నాయి. సంగారెడ్డిలో ప్రభుత్వ ఐటీఐలోనే జహీరాబాద్ ఐటీఐని కూడా కొనసాగిస్తున్నారు. హత్నూర, పటాన్‌చెరులోనూ ఐటీఐ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలలన్నింటిలోనూ వీటిని ఏర్పాటు చేశారు. బయోమెట్రిక్ హాజరు విధానం కారణంగా తరగతులు నిండుగా కనిపిస్తున్నాయి. ప్రాక్టికల్స్‌కు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు.



హాజరు కోసం బయోమెట్రిక్ యంత్రం వద్ద వరుస

క్షేత్రస్థాయిలో ఇలా..

సంగారెడ్డి ఐటీఐలోనే జహీరాబాద్ ఐటీఐని కూడా నిర్వహిస్తున్నారు. 473 మంది విద్యార్థులున్నారు. గతంలో నిత్యం 50 నుంచి 60 మంది వరకు గైర్హాజరయ్యేవారు. వచ్చిన వారు కూడా.. చివరి తరగతి వరకు ఉండేవారు కాదు. కానీ బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత నిత్యం 450 నుంచి 460 మంది హాజరవుతున్నారు. తరగతులు పూర్తయ్యేవరకు ఉంటున్నారు. ఎందుకంటే ప్రవేశం, ఇంటికి వెళ్లేటప్పుడు.. కలిపి రెండు సార్లు పంచ్ చేయాల్సి ఉండటమే కారణం.

శిక్షకులు, సిబ్బంది సైతం

ప్రభుత్వ ఐటీఐల్లో విద్యార్థులతో పాటు శిక్షకులు, సిబ్బందికి కూడా బయోమెట్రిక్ హాజరు విధానాన్నే అమలు చేస్తున్నారు. దీంతో వారు కూడా సమయానికి కళాశాలకు హాజరు కావాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థులు, శిక్షకులు ఇద్దరికీ ఇదే పద్ధతి అమలులో ఉంది. దీంతో తరగతులు కూడా సక్రమంగా సాగుతున్నాయని విద్యార్థులు పేర్కొంటున్నారు.

అక్రమాలకు అడ్డుకట్ట

విద్యార్థులు కళాశాలకు హాజరుకాకపోయినా ఫరవాలేదు.. ఇందుకోసం కొంత మొత్తం చెల్లిస్తే సరిపోతుంది అంటూ ప్రైవేటు ఐటీఐ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడుతున్నాయి. తాజాగా ప్రైవేటు కళాశాలల్లోనూ ఈ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. దీంతో వారి అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది. ప్రభుత్వ ఐటీఐల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అమలు చేస్తున్నారు. జిల్లాలో 14 ప్రైవేటు ఐటీఐలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో వీటిలోనూ ఏర్పాటవుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో కలిపి మొత్తం 5,470 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో ప్రైవేటు ఐటీఐలలో చదువుతున్న వారే ఎక్కువ మంది ఉన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో చదువుతున్న వారు 1,009 మంది కాగా ప్రైవేటు ఐటీఐలో చదువుతున్న వారు 4,461 మది ఉన్నారు.

ఐటీఐల్లో పెరిగిన హాజరు

ప్రభుత్వ ఐటీఐలలో విద్యార్థులు ఇలా..

ఐటీఐ	విద్యార్థులు
సంగారెడ్డి, జహీరాబాద్ ప్రభుత్వ ఐటీఐ	473
పటాన్‌చెరు ప్రభుత్వ ఐటీఐ	174
హత్నూర ప్రభుత్వ ఐటీఐ	362

ఆలస్యంగా వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని..

– ఆకాంక్ష, విద్యార్థిని, సంగారెడ్డి, ఐటీఐ



నేను వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట నుంచి వస్తాను. దూరమే అయినా బయోమెట్రిక్ హాజరు విధానం అమలులో ఉండటంతో సకాలంలో కళాశాలకు చేరుకుంటున్నా. ఆలస్యంగా వస్తే గైర్హాజరు పడుతుందని ఇంటినుంచి ముందుగానే బయలు దేరుతున్నా. దీనివల్ల తరగతులకు కూడా సక్రమంగా హాజరయ్యేందుకు వీలుంటోంది.

హాజరు శాతం పెరిగిన మాట వాస్తవమే

– కురుమూర్తి, ప్రిన్సిపల్, ప్రభుత్వ ఐటీఐ, సంగారెడ్డి

బయోమెట్రిక్ హాజరు విధానం కారణంగా విద్యార్థుల హాజరు శాతం పెరిగింది. ఆలస్యమైతే గైర్హాజరు పడుతుందన్న కారణంగా సమయానికి చేరుకుంటున్నారు. దీనివల్ల పర్యవేక్షణకు మార్గం సుగమమైంది. గైర్హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడి కారణాలు తెలుసుకొని కౌన్సెలింగ్ ఇస్తున్నాం.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ

కొల్చారం: జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేసిన పనులకు సంబంధించి చేపట్టిన సామాజిక తనిఖీ తూతూ మంత్రంగా కొనసాగింది. మండల కేంద్రం కొల్చారంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. 1-9-2016 నుంచి 30-9-2017 వరకు జరిగిన పనుల తీరును పరిశీలించారు. మొత్తం 16 గ్రామ పంచాయతీల్లో 7,525 జాబ్ కార్డులు ఉండగా 2,39,104 పనిదినాలు కల్పించినట్లు తనిఖీలో తేలింది. కూలీలకు రూ.3,91,30,158 చెల్లించారని లెక్కలు చూపారు. సామగ్రికి రూ.62,84,016 ఖర్చు చేసినట్లు పొందుపర్చారు. 13 నెలల కాలంలో ఈజీఎస్ కింద రూ.4,54,14,174 ఖర్చు చేసినట్లు తేలింది. మొత్తానికి రూ.20,865 మేర అక్రమాలు జరిగాయని, ఆ మొత్తాన్ని రికవరీ చేస్తున్నామని, రూ.3,300 జరిమానా విధించినట్లు అధికారులు ప్రకటించారు. ఏపీడీ వసంత సుగుణ, ఎంపీడీవో వామన్ రావు మాట్లాడారు. మండలంలో ఈజీఎస్ పనులను పకడ్బందీగా కొనసాగాయని, అయినా రూ.3,300 జరిమానా విధించడం విచారకరమన్నారు. ఏపీడీలు దశరథ, బాలయ్య, సామాజిక తనిఖీ జిల్లా విజిలెన్స్ అధికారి సంపత్, సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ అజయ్, ఏపీవో కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వివరం.. ఇక తేటతెల్లం!

(మొదటిపేజీ తరువాయి) బియ్యం వస్తాయి. ఏజెన్సీల ద్వారా విద్యార్థులకు వండి వడ్డిస్తున్నారు. వంట నిర్వహణ బాధ్యత పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై ఉంటుంది. రోజూ విద్యార్థుల హాజరును వారే చూడాలి. డైస్‌లో ఎక్కువ మంది పేర్లు ఉండడంతో పాఠశాలలో లేని వారి పేర్లతోనూ మధ్యాహ్న భోజన బిల్లులు కాజేసిన సందర్భాలు ఉన్నాయి. బిల్లులను విద్యాశాఖ అధికారులు నేరుగా వంట ఏజెన్సీల బ్యాంకు ఖాతాల్లోనే వేస్తున్నా... వాటిని డ్రా చేసిన తర్వాత సంబంధిత ప్రధానోపాధ్యాయులు వారి నుంచి తీసుకునేవారు. బియ్యాన్ని బయటి విపణికి తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చైల్డ్‌ఇన్ఫోతో అనుసంధానం చేస్తే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.

పుస్తకాలు.. ఏకరూప దుస్తులు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే పుస్తకాలు, ఏకరూప దుస్తుల అక్రమాలకు సైతం అడ్డుకట్ట పడనుంది. ఇప్పుడు పాఠశాలలు సమర్పించిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం పుస్తకాలు, ఏకరూప దుస్తులకు వస్త్రాలను కేటాయిస్తుంది. ఎక్కువ మంది పిల్లల పేర్లు రాయడంతో ఎక్కువ వచ్చిన పుస్తకాలను కొందరు ఉపాధ్యాయులు తమ పిల్లలకు, బంధువుల పిల్లలకు ఇచ్చేవారని, ఏకరూప దుస్తుల నిధులను స్వాహా చేసే వారని ఆరోపణలు ఉన్నాయి. ఏకరూప దుస్తులకు సంబంధించి నిధులు స్వాహా చేసినందుకు గతంలో ఆరుగురు ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

తేలనున్న ప్రభుత్వేతర విద్యార్థుల లెక్క

యూ-డైస్‌కు ప్రైవేట్ పాఠశాలలు సరైన లెక్కలు చెప్పే వారు కాదు. కొన్ని పాఠశాలలైతే తాము యూ-డైస్ పరిధిలో లేమంటూ సమాచారం కూడా ఇచ్చేందుకు ముందుకు రాలేదు. చైల్డ్‌ఇన్ఫోలో విద్యార్థుల పేర్లను నమోదు చేయకుంటే గుర్తింపునే రద్దు చేస్తామంటూ హెచ్చరించడంతో ఇప్పుడిప్పుడే విద్యార్థుల పేర్లు ఇస్తున్నారు. పాఠశాలలో చదివే విద్యార్థి పేరుతో పాటు ఆధార్ సంఖ్య తదితర వివరాలతోపాటు.. ఉపాధ్యాయుల వివరాలను నమోదు చేస్తుండటంతో ప్రైవేట్‌లో కూడా ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారో లెక్క తేలనుంది.

★ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు: 1,765

★ చైల్డ్‌ఇన్ఫోలో విద్యార్థుల సంఖ్య: 4,59,704

★ యూ-డైస్ ప్రకారం సంఖ్య: 4,75,420 (గతేడాది)

వాస్తవ వివరాలే ఇవ్వాలని ఆదేశించాం

–మంగీలాల్, ఎస్ఎస్ఏ సెక్టోరియల్ అధికారి


యూ-డైస్‌లో వాస్తవ వివరాలను మాత్రం ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులకు స్పష్టం చేశాం. చైల్డ్‌ఇన్ఫోలో విద్యార్థి పేరు ఉంటేనే డైస్‌లో రాయాలి. లేకుంటే రాయవద్దు. అందుకే మొదట పేర్లను ప్రధానోపాధ్యాయుడు చైల్డ్‌ఇన్ఫోలో నమోదు చేయాలని స్పష్టం చేశాం. తప్పుడు వివరాలు సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే అంతర్జాలం విధానాన్ని ముందుకు తెచ్చాం.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	86–00	86–00
రిటైల్	108–00	106–00
డ్రెస్డ్	157–00	154–00
స్కిన్‌లెస్	178–00	180–00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121

నాన్నకు ప్రేమతో...



- తండ్రి కలలను నిజం చేస్తున్న కూతురు
- కుస్తీ పోటీల్లో జాతీయ స్థాయిలో సత్తా
- జాడీమల్కాపూర్ యువతి గీతారెడ్డి ఆదర్శం


న్యూస్‌టుడే, జహీరాబాద్ అర్బన్

కుమారుడు లేకున్నా కూతుళ్లను కుస్తీ పోటీల వైపు నడిపించి భారత్‌కు తొలి స్వర్ణం అందించి రికార్డు సృష్టించారు ప్రఖ్యాత మల్లయోధుడు మహావీర్ సింగ్ ఫోగట్. కుమార్తె గీతాసింగ్ ఫోగట్‌తో జాతీయ కామన్ వెల్త్ క్రీడల్లో కుస్తీ మహిళల విభాగంలో భారత్‌కు తొలి స్వర్ణం అందించి యువతులు యువకులతో సమానమేనని చాటి చెప్పారు. మహావీర్ సింగ్ విజయగాథను స్ఫూర్తిగా తీసుకున్న మొగడంపల్లి మండలం జాడిమల్కాపూర్‌కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ లక్ష్మారెడ్డి తన అయిదుగురు కూతుళ్లలో నాలుగో కూతురు గీతారెడ్డిని కుస్తీ పోటీల్లో ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తండ్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆమె కూడా అంతర్రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారు.

కుస్తీ పోటీలు అనగానే కండలు తిరిగిన శరీరం ఆకృతి కలిగిన ధీరులే మనకు గుర్తుకువస్తారు. శరీర దృఢత్వంతో పాటు రెప్పపాటు సమయంలో ఎత్తుకు పైఎత్తులు వేసే చతురత, కఠోర సాధన, శిక్షణఉంటే గానీ కుస్తీ (రెజ్లింగ్) పోటీల్లో రాణించడం చాలా కష్టం. ఆ కష్టాన్ని ఇష్టంగా మార్చుకుని తండ్రి కలలను నిజం చేస్తూ.. విజయాలను నాన్నకు ప్రేమతో అందిస్తూ ఆదర్శంగా నిలుస్తూ ప్రశంసలు అందుకుంటున్నారామె.

కబడ్డీ నుంచి కుస్తీ వైపు...

మొగడంపల్లి మండలం జాడిమల్కాపూర్‌కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ లక్ష్మారెడ్డి, రత్నమ్మ దంపతుల కూతురు బోనస్పూర్ గీతారెడ్డి బ్యాచ్‌లర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లోని నెస్లే సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. విద్యార్థి దశలో పాఠశాల, కళాశాల నుంచి కబడ్డీ పోటీల్లో ఉమ్మడి జిల్లా, అంతర్ జిల్లా పోటీల్లో పాల్గొని క్రీడాకారిణిగా గుర్తింపు పొందారు. కుస్తీ పోటీలపై తండ్రికి ఉన్న ఆసక్తిని.. అనురక్తిని గుర్తించి గత రెండేళ్లుగా హైదరాబాద్‌కు చెందిన శిక్షకుడు నర్సింగ్‌రావు వద్ద శిక్షణ పొందుతూ 70 కేజీల విభాగంలో ఉమ్మడి రాష్ట్రం, అంతర్రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని సత్తాచాటుతున్నారు.



బంగారు పతకంతో..

జాడిమల్కాపూర్ నుంచి జాతీయ స్థాయికి...

కుస్తీ పోటీల్లో రాణిస్తుండటంతో ప్రత్యేక సెలవులు, రవాణ భత్యం ఇస్తూ ఆమె విధులు నిర్వహిస్తున్న సంస్థ ప్రోత్సహిస్తోంది. 2017 మేలో దిల్లీ కార్పొరేషన్ నిర్వహించిన రెజ్లింగ్ పోటీల్లో 22 మందిపై విజయం సాధించి తుది పోరులో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఇందుకు గాను అక్కడి ప్రభుత్వం రూ.1.10 లక్షల నగదు, జ్ఞాపిక ప్రదానం చేసింది. గత అక్టోబరు 21, 22 తేదీల్లో నల్గొండలో నిర్వహించిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సొంతం చేసుకున్నారు. నవంబరు 14న మధ్యప్రదేశ్‌లో ఇండోర్‌లో నిర్వహించిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఇఫ్ ఇండియా పోటీల్లో పాల్గొని ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు.

అంతర్జాతీయ స్థాయిలో...: గీతారెడ్డి

నాన్న ఇష్టపడిన క్రీడలో రాణించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా. అమ్మానాన్నలను ఆనందంగా ఉంచడం నా బాధ్యత.. వీరి ఇచ్చిన ప్రేరణతోనే నిత్యం సాధన చేస్తున్నా. రాష్ట్రం తరుపున జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడమే లక్ష్యంగా శిక్షణ పొందుతున్నా. విధులు నిర్వహిస్తున్న సంస్థ అందిస్తున్న ప్రోత్సాహం మరింత ఆత్మస్థైర్యాన్ని నింపుతోంది. దేశం కోసం బంగారు పతకం సాధించడమే నా ముందున్న కర్తవ్యం.

పచ్చందాల.. ప్రదర్శనశాల



కొండాపూర్ మ్యూజియం



ఆవరణలో పలు రకాల పూలు, పండ్ల మొక్కలు

కొండాపూర్, న్యూస్‌టుడే: శాతవాహనుల కాలంలో ఓ వెలుగు వెలిగిన నగరమది. మానవ నాగరికతకు సంబంధించిన చరిత్రను వెలుగులోకి తెచ్చిన ప్రాంతమది. తెలంగాణ రాష్ట్రంలోనే అతి పురాతన చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు ఇక్కడ ఉన్నాయి. భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఇక్కడ మ్యూజియం ఏర్పాటు చేశారు. అదే కొండాపూర్ మండల కేంద్రం. రాష్ట్రంలో పురావస్తు శాఖ గుర్తించిన ఏకైక మ్యూజియం కూడా ఇదే కావడం విశేషం. మ్యూజియం ఆవరణను సిబ్బంది పచ్చదనంతో తీర్చిదిద్దారు. అశోక, సుబాబుల్, టేకు, కాగితపు పూలు, అల్లనేరేడు, జామ, రేగు, సీతాఫలం, నిమ్మ, ఉసిరి, దానిమ్మ, సపోట, మామిడి తదితర పండ్లు, పూల మొక్కలను పెంచారు. ఇక్కడికి వచ్చిన పర్యాటకులకు పచ్చదనం ఆహ్వానం పలుకుతోంది.

దిశా నిర్దేశం!

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు వరం
- 72 మందికి ఉద్యోగ అవకాశం



న్యూస్‌టుడే, జహీరాబాద్

మరో ఏడాదిలో డిగ్రీ పూర్తి కానుంది. అనంతరం ఏమి చదవాలి.. రోజురోజుకు పెరుగుతున్న పోటీ పరిస్థితులను తట్టుకుని నిలబడగలమా.. వీటిని అధిగమించి ఉద్యోగాన్ని సాధించగలమా. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో స్థిరపడే రోజులు ఎప్పుడొస్తాయనే ఆలోచన నేడు ప్రతి విద్యార్థిని వెంటాడుతోంది. ఇటువంటి పరిస్థితి వీరికి ఎదురుకాకుండా నైపుణ్యాన్ని పెంపొందించి ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రభుత్వం 'దిశ' పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం జహీరాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినుల దశనే మార్చేయనుంది.

'దిశ' ఆధ్వర్యంలో ఇటీవల రెండు ఔషధ కంపెనీలు నిర్వహించిన పోటీ పరీక్షల్లో కళాశాలకు చెందిన 72 మంది విద్యార్థినులు ప్రాథమిక స్థాయిలో ఎంపికయ్యారు. వీరికి 15 రోజుల పాటు వివిధ అంశాలపై అంతర్గత శిక్షణనిచ్చి మరో సారి అంతిమ పరీక్షలు నిర్వహించి ఉద్యోగానికి పంపిస్తారు.



జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

కళాశాలలో అంతర్గత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కళాశాలలోనే శిక్షణ

సాధారణంగా పోటీ పరీక్షలకు వెళ్లాలనుకునే అనేక మంది నేడు హైదరాబాద్, తదితర ప్రాంతాల్లోని వివిధ కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణను పొందుతూ అవకాశాలను చేజిక్కించుకుంటున్నారు. అయితే పేద, మధ్యతరగతి విద్యార్థులను తీర్చిదిద్ది వారు కూడా అవకాశాలు అందిపుచ్చుకునేలా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్‌కెఎస్) ఆధ్వర్యంలో 'దిశా' కార్యక్రమాన్ని ప్రారంభించింది.



ఎంపికైన విద్యార్థినులు

గతేడాది

సంగారెడ్డిలోని తారా డిగ్రీకళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, జహీరాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీకళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల, జోగిపేటలోని మహిళా, జనరల్ కళాశాలను ఎంపిక చేసి అందులోని దాదాపు వెయ్యిమందికి పైగా విద్యార్థినులకు ఇందులో అవకాశం కల్పించింది. ఇలా ఎంపిక చేసినవారికి వారు అభ్యసించే కళాశాలల్లోనే ప్రత్యేకంగా ఎంపిక చేసిన నిపుణులతో అవగాహన శిక్షణ తరగతులు, శిబిరాలను నిర్వహించింది. విద్యార్థుల్లో దాగి ఉన్నభయాన్ని తొలగించి ఉద్యోగానికి ఎలా వెళ్లాలి. ముఖాముఖి సమయంలో వ్యవహరించాల్సిన తీరు తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించి శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఆసక్తి, అభిరుచిని తెలుసుకుని అందుకు అవసరమైన ప్రాజెక్టును తయారు చేస్తారు. ప్రస్తుతం ఉన్న అవకాశాలు వాటిని సరిపోలిన విద్యార్థులను ఎంపిక చేసి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తారు.

మొదటి విడతలో జహీరాబాద్‌కు ..


ప్రతి రంగంలోనూ అంతర్జాల సేవల వినియోగం పెరుగుతున్న నేడు ఆన్‌లైన్ పరీక్షల నిర్వాహణకే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులు సైతం ఎటువంటి తడబాటుకు గురికాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ఆన్‌లైన్ పరీక్షలపైనా అవగాహన కల్పించేందుకు జహీరాబాద్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. అందులో అంతర్జాల సేవలు, ప్రత్యేకంగా శిక్షకులను నియమించారు. మొదటి విడతగా జహీరాబాద్ కళాశాలను ఎంపిక చేసి ఔషధ కంపెనీలు ఇక్కడి విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. మొత్తం 162 మంది పాల్గొనగా 72 మంది విద్యార్థినులు అర్హత సాధించారు. వారికి 15రోజుల పాటు ఇచ్చే అంతర్గత శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. వివిధ అంశాలపై వీరికి శిక్షణ ఇచ్చి మరోసారి అంతిమ పరీక్షలు నిర్వహిస్తారు. అందులో ప్రతిభ చూపిన వారిని ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.



ఎంపికైన విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్

చెంతకే ఉద్యోగాలు

– డాక్టర్ ఎండి. జలీల్, టీఎస్‌కేసీ సమన్వయకర్త



ప్రభుత్వ కళాశాలలకు వచ్చే వారిలో అత్యధిక మంది మారుమూల ప్రాంతాల నుంచి ముఖ్యంగా పేదమధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే ఉంటారు. అందుకే వారిని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. దీని ఆధ్వరంలో శిక్షణ పొందిన విద్యార్థులకు డిగ్రీ పూర్తికాకుండానే ఉద్యోగ అవకాశాలు రావడం మంచి పరిణామం.

మెరుగుకు పరుగు!

న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్

ప్రభుత్వం పోలీసు శాఖపై ప్రత్యేక దృష్టి సారించింది. ఆధునిక వసతులు కల్పించేందుకు భారీ ఎత్తున నిధులు కేటాయిస్తోంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు పలు సంస్కరణలు అమలు చేస్తోంది. ఫిర్యాదుదారులకు అండగా ఉండేందుకు కార్యాచరణ చేపట్టింది. స్నేహపూర్వకంగా ప్రజలతో పోలీసులు మెలగాలని సూచిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జంట నగరాల్లో పోలీసు స్టేషన్లను ఆధునికీకరించడంతో పాటు అందులో పని చేసే పై స్థాయి అధికారి నుంచి కింది స్థాయి కానిస్టేబుల్ వరకు అన్ని రకాలుగా తర్ఫీదు ఇస్తున్నారు. ఠాణాలను, పోలీసులను బలోపేతం చేసేందుకు శ్రీకారం చుడుతోంది. అదే తరహాలో జిల్లాలోనూ చేపట్టాలని రాష్ట్ర పోలీసు శాఖ భావిస్తోంది. ఇందులో భాగంగా జిల్లా పోలీసులు మొదటగా సంగారెడ్డి ఠాణాను నమూనాగా ఎంపిక చేశారు. అయితే ఆ భవనం పూర్తి స్థాయిలో హంగులు ఏర్పాటు చేసేందుకు ఆలస్యమవుతుందన్న కారణంతో దాని స్థానంలో కంది మండలం ఇంద్రకరణ్‌ను గుర్తించారు. ఇక్కడ పలు రకాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.



ఇంద్రకరణ్ ఠాణా

కంది మండలం ఇంద్రకరణ్ పోలీసు స్టేషన్ పరిధిలో.... ఇంద్రకరణ్, చెర్యాల్, ఎద్దుమైలారం, జూల్కల్, కాశీపూర్, కలివేముల, చెర్లగూడెం, తోపుగొండ, చెర్యాల్ తండా, ఓడీఎఫ్ స్టేషన్ పరిధిలో పోలీసులు సేవలందిస్తున్నారు. ప్రధానంగా ఓడీఎఫ్ పరిశ్రమకు రక్షణ కవచంలా వీరు విధులు నిర్వహిస్తారు. చిన్నపాటి పరిశ్రమల పరిరక్షణకు వారు అండగా నిలుస్తున్నారు. మొదటగా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో పరిధిలో ఈ పోలీసు స్టేషన్ సేవల నిర్వహణ సాగించారు.



ఆధునికీకరణ పనుల్లో సిబ్బంది

పునర్విభజన నేపథ్యంలో

జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు ఉమ్మడి సంగారెడ్డి మండలం ఇంద్రకరణ్ గ్రామానికి ప్రత్యేకంగా 1963లో ఠాణా మంజూరైంది. ఆ గ్రామంలోని ఓ పాత తపాలా కార్యాలయంలో 24 ఏళ్లుగా ప్రజలకు పోలీసులు సేవలందించారు. అక్కడి నుంచి 1987లో ఉమ్మడి సంగారెడ్డి మండలం ఎద్దుమైలారం (ఓడీఎఫ్)కు బదాలయించారు. అక్కడి నుంచి 2014లో కొత్తగా నిర్మాణం పనులు పూర్తి చేసి చెర్యాల్ శివారులోకి ఠాణాను తరలించారు. ప్రస్తుతం ఆధునిక హంగులతో సేవలందించేందుకు ఎంపికైంది.

బలగం సేవలు ఇలా...

ఎస్సై: 1 ఏఎస్సైలు: 2
హెడ్ కానిస్టేబుళ్లు: 4
కానిస్టేబుళ్లు: 20 మంది

ప్రత్యేక శిక్షణ

- ఇక్కడ విధులు నిర్వహించే పోలీసులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు.
- విధుల్లో పాల్గొనే ముందు కార్యాలయంలో ఓ నిలువటద్దం బిగిస్తారు.
- ఆ అద్దాని చూసి ఆచరించాలి
- సమయపాలన తప్పనిసరి
- బయోమెట్రిక్ విధానం అమలు
- ఠాణాకు వచ్చేవారికి ప్రత్యేకంగా నీళ్లు, కుర్చీలు సమకూర్చాలి. మర్యాదగా వ్యవహరించాలి
- ప్రత్యేకంగా 15 పైగా సీసీ కెమెరాలు బిగించనున్నారు.
- పాత పద్ధతిలో కాకుండా కార్పొరేట్ స్థాయిలో సేవలు
- ఆధునిక ఫర్నిచర్‌ను ఏర్పాటు చేస్తారు.
- ఆహ్లాదకరమైన వాతావరణం

ఇదే స్ఫూర్తితో సేవలందిస్తాం

– ప్రసాద్‌రావు, ఎస్సై



జిల్లాలో నమూనా ఠాణాగా ఎంపిక చేయడం అదృష్టంగా భావిస్తున్నాం. ఇదే స్ఫూర్తితో సేవలు అందిస్తున్నాం. పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి.. హైదరాబాద్ తరహాలో ఇక్కడ సేవలందిస్తాం. ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం. సిబ్బంది సమయ పాలన పాటించేలా బయోమెట్రిక్ విధానం అమలు కానుంది. ఇప్పటికే పలు రకాల పనులు కొనసాగుతున్నాయి.

శబరిగిరీశుడి దర్శనం సులువు

అయ్యప్ప భక్తుల కోసం ఆన్‌లైన్ సేవలు

న్యూస్‌టుడే, పెద్దశంకరంపేట



స్వామియే శరణం అయ్యప్ప నామ స్మరణ జిల్లావ్యాప్తంగా మార్మోగుతోంది. . కేవలం జిల్లాకే కాక దేశమంతటా మాల ధరించి స్వామిని వేడుకుంటూ శబరగిరీశుడి దర్శనానికి భక్తులు తరలి వస్తుంటారు. ఏటా వస్తున్న వారి సంఖ్య పది శాతం వరకు పెరుగుతోందని ఆలయ బోర్డు సైతం ఇటీవల ప్రకటించింది. ముఖ్యంగా దీక్ష చేపట్టిన భక్తులు మకర సంక్రాంతి జ్యోతి దర్శనానికి అధిక సంఖ్యలో వెళ్తుంటారు. వీరంతా యాత్ర వెళ్లేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇక అక్కడ కిలోమీటర్ల మేర బారులు, గంటల కొద్దీ నిరీక్షణ, ఇలా ఎంతో కష్టపడితే గానీ మణికంఠుడి దర్శన భాగ్యం కలగదు. ప్రస్తుత వచ్చిన సాంకేతికత మన అవసరాలను తీరుస్తున్నాయి. మన ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో టిక్కెట్ నమోదు చేసుకుంటే చాలు. కేవలం 2 నుంచి 5 గంటల్లో స్వామి దర్శనం పూర్తి చేసుకునే అవకాశం ఉంది.

ఎలా నమోదు చేసుకోవాలంటే..: www.sabarimalaq.com అనే వెబ్‌సైట్‌లో మన పేరును నమోదు చేసుకుని టిక్కెట్ పొందాలి. వెబ్‌సైట్‌లోకి వెళ్లగానే వర్చువల్ పేజీ కనిపిస్తుంది. ఇందులో ఇచ్చిన కాలమ్‌లో మీ మెయిల్ ఐడీ, పాస్‌వర్డ్‌ను నమోదు చేయగానే మెయిల్‌కు ఒక కోడ్ వస్తుంది. అది మీకు మాత్రమే తెలుస్తుంది. తర్వాత రెండో లాగిన్‌కు వెళ్లాలి. ఇందులో వారు ఇచ్చిన కోడ్ సంఖ్యను నమోదు చేయాలి. తర్వాత అవసరమైన వివరాలన్నీ నమోదు చేస్తే టిక్కెట్ పొందమని సూచిస్తుంది. పాస్‌పోర్టు ఫోటో ఒకటి, చరవాణి నెంబరు, చిరునామా, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్, పాన్‌కార్డు, ఓటరు గుర్తింపు ఇలా ఏదైనా ఒకటి స్కానింగ్‌తో నమోదు చేస్తే చాలు పేరు నమోదవుతుంది. జనవరి 19 వరకు అందుబాటులో ఉన్న టికెట్ల బుకింగ్ టేబుల్ కనిపిస్తుంది. వాటిల్లో మనకిష్టమైన తేదీని, ఏ సమయంలో క్యూలైన్‌లో ప్రవేశించాలనుకుంటున్నారో అడుగుతుంది. వాటిని క్లిక్ చేసి ఎంటర్ కొడితే మనం కోరుకున్న సమయానికి దర్శనం లభిస్తుంది.

ఎలా వెళ్లాలి: మీరు కోరుకున్న సమయానికి రెండు గంటల ముందుగా పంబలోని రమణమూర్తి మండపం వద్దకు చేరాలి. అక్కడ మీ టిక్కెట్‌ను కంప్యూటర్‌లో చెక్ చేసి మిమ్మల్ని ప్రత్యేక క్యూలైన్‌లోకి పంపుతారు. టిక్కెట్ తీసుకునే సమయంలో జత చేసిన ధ్రువీకరణ గుర్తింపుకార్డుల ప్రతుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటుంది. పంబలో వీటినే ప్రధానంగా తనిఖీ చేస్తారు.

స్వర సర్వస్వం

- సంగీత కచేరీలతో ముందుకు
- అంధత్వాన్ని అధిగమించిన ఆత్మవిశ్వాసం



కూతురుతో కలిసి కచేరీ

న్యూస్‌టుడే, న్యాల్‌కల్

సరదాగా ఒక్క నిమిషం కళ్లకు గంతలు కట్టుకొని ఆటలు ఆడితే అంతా అయోమయంగా, గందరగోళంగా ఉంటుంది. అలాంటిది జీవితాంతం అంధకారంతో జీవనం సాగించడం వర్ణానాతీతం. శరీరంలో చిన్నపాటి అవయవం పనిచేయక పోయినా పరిస్థితి మరీ దయనీయంగా ఉంటుంది. అలాంటిది చూపును కోల్పోతే జీవనం సాగించడం ఎంత కష్టమో అనుభవించేవారికే తెలుస్తుంది. అయినా మనోనేత్రమే దివిటీగా.. ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. ఆయనే డప్పూర్ గ్రామానికి చెందిన నర్సింహులుగౌడ్.

డప్పూర్ గ్రామానికి చెందిన అనసూజమ్మ-నర్సయ్యగౌడ్ దంపతుల రెండో సంతానం నర్సింహులు గౌడ్. అయిదేళ్ల ప్రాయంలో ఆయనకు పచ్చకామెర్లు సోకడంతో నాటు వైద్యం చేయించారు. అదే అతనికి శాపంగా పరిణమించింది. చూపును కోల్పోయారు. పూట గడవడమే కష్టంగా మారిన వారి కుటుంబంలో పలువురి సహకారంతో ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేసుకున్నా ఫలితం లేకుండా పోయింది. అయిదేళ్ల పాటుగా అందరితో కలిసి మెలిసి ఆటలు ఆడుతూ సరదగా గడిపిన.. అతను చివరకు శాశ్వతంగా చూపును పోగొట్టుకున్నారు.

కుంగిపోకుండా..

చూపును కోల్పోయినా.. ఏమాత్రం కుంగిపోకుండా మనోధైర్యంతో ముందుకు సాగారు. రెండు కళ్లూ లేకపోయిన ఏ మాత్రం నిరాశ చెందలేదు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగారు. అతని ఆత్మవిశ్వాసం ముందు వైకల్యం తలవంచింది.. ఆయన శ్రమ, అంకితభావం, పట్టుదలకు ఆత్మస్థైర్యం తోడైంది. పీజీ, ఎల్ఎల్‌బీ పూర్తి చేస్తూనే.. సంగీత విద్యలో ప్రావీణ్యం పొందారు. అంతేకాదు తన సంతానాన్ని ఉన్నత చదువులు చదివిస్తూనే సంగీత విద్యలో రాణించేలా చేస్తున్నారు.

దాతల చేయూతతో చదువు..

పసి ప్రాయంలోనే చూపును కోల్పోయిన బాలుడిని ప్రయోజకుడిని చేయాలనే లక్ష్యంతో గ్రామానికి చెందిన గుండేరావు మహారాజ్ కర్ణాటకలోని కల్బుర్గా (గుల్బర్గా) అంధుల పాఠశాలలో చేర్పించి కొత్త జీవితాన్ని అందించారు. ప్రాథమికం నుంచి ఏడో తరగతి వరకు అక్కడే విద్యనభ్యసించారు. అనంతరం 8వ తరగతి నుంచి బీఏ, ఎల్ఎల్‌బీ వరకు మైసూర్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు. మైసూర్ విశ్వవిద్యాలయంలోనే బ్రెయిలీ లిపిలో చదువుతూ.. కర్ణాటక సంగీతంలో మాస్టర్ డిగ్రీ, తబలా, హార్మోనియం కళల్లో డిప్లొమా పొందారు. సీనియర్ సంగీత్ విద్యను మైసూర్‌లో, హిందూస్థాని విధ్వత్ కోర్సులను గుల్బర్గా, బీదర్‌లలో పూర్తి చేశారు. అనంతరం డప్పూర్ గ్రామానికి చెందిన నిర్మలను జీవిత భాగస్వామిగా చేసుకున్నారు.

300కు పైగా కచేరీలు..

పట్టభద్రుడైన ఉద్యోగం రాలేదన్న బాధతో కుంగిపోకుండా సొంతంగా బీదర్ పట్టణ శివారులోని తాద్లాపూర్‌లో సంగీత పాఠశాలను ఏర్పాటు చేశారు. నిత్యం 45 మంది విద్యార్థులకు సంగీత పాఠాలను బోధిస్తూ వచ్చిన గౌరవ భృతితోనే జీవన యానం చేస్తున్నారు. తనకున్న సరస్వతీ కటాక్షంతో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో దాదాపుగా 330పైగా సంగీత కచేరీలను నిర్వహించారు. బీదర్ పట్టణ ఉత్సవాల్లో ఆయన ప్రతిభను చూసి బీదర్ జిల్లా కలెక్టరు ఉత్తమ సంగీత కళాకారుడిగా సత్కరించారు. సురభి టెలివిజన్ అవార్డును సొంతం చేసుకున్నారు. అఖిల భారతీయ హిందూస్థాన్ సంగీత కచేరీ పోటీలో పాల్గొని ప్రతిభను చాటారు. బీదర్‌కు చెందిన పంచాక్షరి సేవాసంస్థ డాక్టర్ పండిత్ పుట్రాజ్ గవై పురస్కారంతో పాటు రూ.10వేల నగదును అందజేశారు. బీదర్ దేశ్ పాండే సంస్థాన్ వారు దేశ్‌పాండే ప్రతిష్ఠాపక పురస్కారాన్ని అందజేశారు. 2015లో తెలంగాణా ప్రభుత్వం జూన్ 2న ఉత్తమ కళాకారుడిగా గుర్తించి సత్కరించి నగదును అందజేసింది.



సురభి అవార్డును అందుకుంటూ..

తండ్రిబాటలోనే సంతానం

నర్సింహులగౌడ్‌కు ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడు అంబరీష్ హెచ్ఎల్‌సీ, ఐటీఐతో పాటు ఓకల్ మ్యూజిక్ విద్యనభ్యసించారు. రెండో సంతానం ఉమారాణి ప్రస్తుతం బీఈ మొదటి సంవత్సరం చదువుతోంది. హిందూస్థానీ శాస్త్ర సంగీతంలో సీనియర్ గ్రేడ్ పూర్తిచేసింది. మూడో సంతానం పవన్ 9వ తరగతి చదువుతూ.. తబలా కళలో జూనియర్ గ్రేడ్ పూర్తి చేశాడు. తండ్రి నిర్వహించే పలు సంగీత కచేరీలలో వీరు పాల్గొంటూ తమ ప్రతిభ చాటుతున్నారు.



ప్రముఖులతో సన్మానం అందుకుంటూ..



మహా నగరంలో.. పల్లె సుగంధం

15ఏళ్లుగా కూరగాయలు కొనని కుటుంబం ● భవనంపై పెంచిన వనం

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే

ప్రకృతి అందాలు.. పక్షుల కిలకిలరావాలు.. సహజసిద్ధంగా చెట్లపైనే పండిన పండ్లు.. ఇదంతా ఎక్కడో పల్లెటూరి ముచ్చట అనుకోకండి. కాంక్రీట్ అరణ్యంలా మారిన మన నగర నడిబొడ్డులోని విశేషాలే. పైగా ఒక్క భవనంపైన. ఇంటిపైన 15వందల గజాల స్థలాన్ని సృష్టించుకుని ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన పంట పండిస్తున్నారు. మీరూ మీ భవనాన్ని ప్రకృతి నిలయంగా తీర్చిదిద్దాలనుకుంటే కల్యాణ్‌నగర్-1లోని ప్రకృతి ప్రేమికుడు వి.రామరాజు ఇంటికెళ్లాల్సిందే.!

వెంగళరావునగర్ డివిజన్ కల్యాణ్‌నగర్-1 కాలనీ నివాసి రామరాజు 18 ఏళ్లగా తన ఇంటిపైన రకరకాల అలంకార మొక్కలు, కూరగాయలు, పండ్ల చెట్లు పెంచుతున్నారు. దీంతో పక్షుల రాకమొదలైంది. వాటికీ ఆశ్రయం కల్పిస్తూ.. తన ఇంటి ప్రాంగణలో జంతువులనూ పెంచుతున్నారు. ఆ ఇంటి పరిసరాల్లోకి వెళ్లగానే నిజంగా పల్లెటూరికి వచ్చామా అనే అనుభూతి కలుగుతోంది. రామరాజుకు చిన్నతనం నుంచే పక్షులన్నా, మొక్కల పెంపకమన్నా ఎంతో మక్కువ. ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న రోజుల్లో అనేక ప్రదేశాల నుంచి రకరకాల మొక్కలను సేకరించారు. రామరాజు సతీమణి స్వర్ణకుమారితో కలిసి అపురూపంగా పెంచుకుంటున్నారు. 15ఏళ్లుగా బయటి మార్కెట్లలో ఒక్క కూరగాయ కూడా కొనకుండా భవనంపై ఉన్న తోట నుంచి అవసరాలు తీర్చుకుంటున్నారు.

వందల మొక్కలు..

350 కుండీల్లో ఔషధ, పండ్ల , కూరగాయలు, ఆకు కూరల మొక్కలు పెంచుతున్నారు. ఇప్పుడు కొన్ని చెట్లుగా మారాయి. భవనంపైనే పెరిగి కాయలు కాసి. . చెట్టుపైనే పండ్లు పండుతున్నాయి. మునగ, బొప్పాయి, కరివేప, మర్రి, జువ్వి, రావి వంటివి ఓ మోస్తారు చెట్లలా మారాయి. భవనం దెబ్బతినకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎక్కువ శాతం మొక్కలు, చెట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుండీల్లోనే పెట్టారు. నక్షత్రతాబేళ్లు, నత్తలు, చాపలు వీరింట్లో ఉన్నాయి. పిచుకలు, పావురాలు, రామచిలుకలు సహజంగా ఏర్పాటు చేసుకున్న గూళ్లలో దర్శనమిస్తాయి.

మీరూ చేస్తారా.. జాగ్రత్తలు ఇవి

● ఇంటిపై మొక్కలు పెంచినా స్లాబ్‌కి ఎలాంటి సమస్య ఉండదు. ● రామరాజు మొక్కలకు సాయంత్రం నీళ్లు పోస్తారు. భవనంలోకి ఇంక కుండా స్లాబ్‌ను వాటర్ ప్రూఫింగ్ చేయించారు. 17 ఏళ్ల నుంచి ఎక్కడా లీకేజి సమస్య రాలేదు. ● నివాస భవనాల పైకప్పు ఒక చదరపు అడుగుకి 200 కిలోల బరువునైనా తట్టుకునేలా రూపొందిస్తారు. మనం పెంచే మొక్కలు, వాటి మట్టి అంత బరువు తూగదు. అంతకంటే పెద్దఎత్తున కూడా నేరుగా స్లాబ్‌పైనే మట్టిపోసి సాగు చేయవచ్చు కానీ.. ఇంజినీర్ సూచనలు తీసుకోవాలి.

సారవంతమైన మట్టి

సాధారణ మట్టి వల్ల మొక్క అనుకున్నంతగా ప్రతిఫలం ఇవ్వదు. అందుకే ప్రత్యేకంగా మట్టి తయారు చేస్తారు. రామరాజు మూడు మిశ్రమాలతో తనే మట్టి తయారు చేసుకుంటారు. మామూలు మట్టిని కుండీల్లో పోస్తే గట్టిపడుతుంది. దాంతో మొక్కలు పెరగకపోగా చనిపోతాయి. అందుకని మట్టిలో వర్మికంపోస్ట్, పశువుల ఎరువు, కొబ్బరి పీచు మిశ్రమాలు సమభాగంలో కలిపుతారు. మట్టిగుల్లగా ఉంటుంది. మొక్కల వేళ్లు సులువుగా లోపలికి వెళ్తాయి. కొబ్బరి పీచు లేకపోతే ఇసుకనైనా కలపవచ్చు.





ఇప్పటి వరకు కూరగాయలు కొనలేదు

తమ ఇంటిపై ఆకుకూరలు, కూరగాయలు పెంపకం మొదలు పెట్టిన తరువాత బయట మార్కెట్‌లో కూరగాయలు కొనటం పూర్తిగా మానేశాం. ప్లాస్టిక్, మట్టి, సిమెంట్, కవర్స్‌తో కూడిన చిన్నా, పెద్దా కుండీలున్నాయి. అన్నీ సహజసిద్ధమైన ఎరువులతోనే పండిస్తాం. పండిన కూరగాయులు తమ ఇంటి అవసరాలకు పోగా మిగిలినవి కాలనీలో స్నేహితులకు ఇస్తుంటాం. ఆసక్తి, ఓపిక ఉంటే ప్రతి ఒక్కరు తమ నివాసాల్లో ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవచ్చు.

– రామరాజు, ప్రకృతి ప్రేమికుడు

రైతు సేవలో ..

ఉద్యోగ విరమణ తర్వాత రామరాజు కిసాన్ ఫోరంలో సభ్యులుగా ఉంటూ వివిధ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మరో సంస్థ ద్వారా సొంతూరు భీమవరం సమీప గ్రామాల్లో వ్యవసాయ అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధిపై సదస్సులు నిర్వహిస్తుంటారు. ప్రస్తుతం ఇంటి వద్దే 'అక్షర వికాసం' పేరుతో పేద పిల్లలకు ఉచితంగా విద్యను బోధిస్తున్నారు. పిల్లలందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని అందిస్తున్నారు. గతేడాది కిసాన్ దివస్ రోజున రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి నుంచి అవార్డు అందుకున్నారు.



'ఘనంగా' వద్దు.. మనంగానే బతుకుదాం

- ● వృథా ఖర్చులతో ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలు
- ● మహిళా చైతన్యంతోనే సమస్యలకు పరిష్కారం
- ● పొదుపు పాఠానికి సిద్ధమైన బల్దియా

ఈనాడు, హైదరాబాద్: అప్పుల బాధలు చుట్టుముట్టేందుకు వృథా ఖర్చులే కారణం. వాటిని అదుపులో ఉంచుకుంటే అప్పు చేయాల్సిన అవసరం రాదు. అధిక వడ్డీల సమస్య ఉండదు. సంపాదించిన మొత్తాన్ని వడ్డీ వ్యాపారులకు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడదు. ఇదే పాఠాన్ని పొదుపు సంఘాల మహిళలకు వివరించి వారు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు జీహెచ్ఎంసీ నడుం బిగించింది. గ్రేటర్‌లోని నాలుగు లక్షలకుపైగా ఉన్న డ్వాక్రా మహిళల్లో అవగాహన తీసుకొస్తామని కమిషనర్ డాక్టర్.బి.జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక వృద్ధిలో పేదల పాత్ర పెంచేలా బల్దియా ఆధ్వర్యంలోని పట్టణ సామాజికాభివృద్ధి విభాగం పనిచేస్తుందన్నారు.

హైదరాబాద్ మహానగరపాలక సంస్థ(జీహెచ్ఎంసీ) పరిధిలోని డ్వాక్రా సంఘాలు సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటారు. కాలనీ అభివృద్ధి కార్యక్రమాల నుంచి పేద మహిళలకు పొదుపు సంఘాల్లో సభ్యత్వం ఇవ్వడం, బ్యాంకు రుణాలకు చేయూతనివ్వడం, బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, నాలాల పరిరక్షణ తదితర కార్యక్రమాల్లో ఆయా సంఘాలు కీలంగా పనిచేస్తున్నాయి. వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేయడంపై సుమారు 5 వేల మంది మహిళలు ఇంటింటికి తిరిగి గృహిణులకు అవగాహన కల్పిస్తున్నారు. బ్యాంకు రుణాలను సైతం 95శాతం మంది సమయానికి చెల్లిస్తున్నారని జీహెచ్ఎంసీ చెబుతోంది. అయినప్పటికీ ఇంకా పలు కుటుంబాలు పేదరికంతో బాధపడుతున్నాయని కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలిపారు. "వివాహం, ఒడిబియ్యం, పదహారు రోజుల పండగ, శ్రీమంతం, పుట్టినరోజు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, చెవులు కుట్టడం, ఓణీల పండగ, పట్టుపంచెల పండగ" ఇలా అనేక రకాల వేడుకలతోపాటు మధ్యమధ్యలో వచ్చే పండగలకు తెలంగాణ ప్రజలు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తారు. ఆయా ఉత్సవాలను ఘనంగా చేయడం వారి గౌరవానికి ప్రతీకగా భావిస్తారు. డబ్బులేకపోతే అప్పు చేసి మరీ ఖర్చు చేస్తారు. తక్కువ సంపాదన ఉండి, అధిక వడ్డీతో అప్పు తీసుకొచ్చినోళ్లు ఆర్థికంగా చితికిపోతున్నారు. నెల జీతం కిస్తీలకు సరిపోవడంతో కుటుంబాన్ని పోషించుకోలేక పిల్లల్ని పనులకు పంపిస్తున్నారు. అయినా అప్పులు తీరవు. వాటిని తీర్చేందుకు మరో చోట అప్పు చేస్తారు. ఇలా అప్పులమీద, అప్పులతో కుటుంబాలు వీధినపడుతున్నాయి. పట్టణ సామాజికాభివృద్ధి విభాగం జరిపిన అనధికార సర్వేలో ఇలాంటి అనేక విషయాలు స్పష్టమయ్యాయి." అని జనార్దన్‌రెడ్డి పేదల స్థితిగతులపై 'ఈనాడు'కు వివరించారు.

యువతకు గుదిబండ కాకూడదు..: ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడంకన్నా.. అప్పుల్లేకుండా కుటుంబాన్ని నడిపించడం ముఖ్యమనే సందేశాన్ని డ్వాక్రా సంఘాలకు వివరించేందుకు జీహెచ్ఎంసీ ప్రణాళిక రచించింది. టీఎల్ఎఫ్(టౌన్ లెవల్ ఫెడరేషన్), సీఎల్ఎఫ్(కమ్యూనిటీ లెవల్ ఫెడరేషన్)ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సమావేశాలు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు. అప్పులు తీర్చలేక పెద్దలు ఆత్మహత్య చేసుకుంటే.. పిల్లలు వాటిని తీర్చలేక అవస్థలు పడుతున్నారనే సందేశాన్ని నిజజీవిత ఉదాహరణలతో వివరిస్తామన్నారు. జాబ్‌మేళా, ఇతరత్రా కార్యక్రమాల్లో కొలువుల కోసం దరఖాస్తు చేసుకుంటున్న యువతలో అలాంటి వాతావరణం నుంచి వచ్చినవారు ఎక్కువగా ఉంటున్నారన్నారు. తల్లిదండ్రుల తప్పిదాలు నేటి తరానికి గుదిబండ కాకూడదని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్, మహారాష్ట్రల్లోనూ ఆయా ప్రభుత్వాలు ఇదే తరహా ప్రాజెక్టును అమలు చేసి మంచి విజయాలు నమోదు చేశాయి.

అవకాశాన్ని చేజారనివ్వం!

- ● ఓయూ ప్రతిష్ఠ కాపాడతామంటున్న విద్యార్థులు
- ● 'సైన్స్ కాంగ్రెస్'పై న్యాయపోరాటం

ఈనాడు, హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సదస్సు నిర్వహించే బాధ్యత చేజారడం పట్ల పలు విద్యార్థి సంఘాలు ఆవేదనతో ఉన్నాయి. గతంలో ఎన్నడూ ఇలాంటి అనుభవం ఎదురుకాలేదని చెబుతున్నారు. వాస్తవానికి ఈనెల 3వ తేదీ నుంచి 7వరకు కార్యక్రమం జరగాల్సి ఉంది. సైన్స్ కాంగ్రెస్‌కు ఓయూ ఆతిథ్యం ఇచ్చి ఉంటే దాదాపు రూ.200 కోట్ల వరకు నిధులు సమకూరేవి. వివిధ రకాల ఏర్పాట్ల నిమిత్తం విశ్వవిద్యాలయం ఇప్పటికే సుమారు రూ.5-10 కోట్ల వరకు వెచ్చించింది. సదస్సు నేపథ్యంలో పలు పరీక్షలనూ వాయిదా వేసింది. వసతిగృహాలను ఖాళీ చేయించి మరమ్మతులు చేయించింది. విద్యార్థులు పలు ప్రాజెక్టులను సిద్ధం చేసుకున్నారు. అధ్యాపకులూ సన్నద్ధమయ్యారు. చివరి నిమిషంలో ఓయూలో తప్పించి మణిపూర్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడంతో ఇప్పుడు వీరంతా నిరాశకు గురయ్యారు.

ఇప్పటికే చేసిన ఖర్చు సంగతో.. ఓయూలో పీజీ విద్యార్థి మురళి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సంఘటన దరిమిలా జరిగిన ఆందోళనలు ప్రస్తుతం సద్దుమణిగాయి. ఇక కొన్ని రోజులుగా సమ్మెలు చేస్తున్న ఉద్యోగులూ విరమించారు. అయినా ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్(ఇస్కా) వారు సదస్సు అవకాశాన్ని ఉస్మానియాకు కల్పించకపోవడం పట్ల కొందరు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా చేసిన ఖర్చుల విషయంపై ఇస్కా భరోసా ఇవ్వకపోవడం ఓయూ అధికారులను ఆగ్రహానికి గురిచేసింది. విద్యార్థులూ ఆవేదనలో ఉన్నారు. ఈ విషయంలో పరిశోధక విద్యార్థులు సోమగాని కిరణ్‌కుమార్, పసుపుల విజయ్ కుమార్‌లు హైకోర్టును ఆశ్రయించారు. సదస్సుకి సంబంధించి ఆధారాలు సమర్పించాలని, తదుపరి విచారణను జనవరి 23కి కోర్టు వాయిదా వేసింది.

ఆధారాలు సేకరించే పనిలో..: వందేళ్లు పూర్తి చేసుకున్న అరుదైన విశ్వవిద్యాలయాల్లో ఉస్మానియా ఒకటి. శతాబ్ది ఉత్సవాల తరుణంలోనే ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ నిర్వహించే అరుదైన అవకాశం దక్కింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత దక్కిన ఈ అవకాశం ఇప్పుడు చేజారిపోవడం ఉస్మానియా ప్రతిష్ఠపైన, తదుపరి జరిగే కార్యక్రమాలపైనా పడుతుందని విద్యార్థులు అంటున్నారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని వివరిస్తున్నారు. సదస్సుకి సంబంధించి హైకోర్టు అడిగిన ఆధారాలు సేకరించే పనిలో విద్యార్థులు నిమగ్నమయ్యారు. మణిపూర్‌తో పోల్చితే అన్నింటిలో మెరుగ్గా ఉన్న ఉస్మానియాకు అవకాశం ఇవ్వాలని.. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్పందించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

107 పోయె.. 3 రోజులు వచ్చే!

చకచకా పాస్‌పోర్టు ● సాంకేతికతతో తక్షణం పోలీస్ విచారణ పూర్తి

పెరుగుతున్న దరఖాస్తులు

2014లో హైదరాబాద్‌లో 1,09,975, సైబరాబాద్‌లో 1,03,488 దరఖాస్తుల విచారణ పూర్తి చేశారు. తర్వాతి ఏడాది నుంచి పాస్‌పోర్టుల జారీ మరింత ఊపందుకుంది. 2017లో మూడు కమిషనరేట్ల పరిధిలో 2.76లక్షల దరఖాస్తుల విచారణ పూర్తయింది.



ఈనాడు, హైదరాబాద్

సాధారణంగా పాస్‌పోర్టు ప్రక్రియ పేరెత్తగానే అబ్బో! చాలా కష్టం.. పోలీసు విచారణ పూర్తయి అది చేతికి రావాలంటే నెలలు కరగాల్సిందే! అన్న అభిప్రాయం ఉండేది. కనీసం నెలన్నర పాటు ఆశ వదులుకోవాల్సి వచ్చేది. రాజధాని పోలీసులు ఎప్పుడైతే ఆ ప్రక్రియను సులభతరం చేశారో దరఖాస్తుదారులే అబ్బురపోయే రీతిలో పరిస్థితి మారిపోయింది. పాస్‌పోర్టు జారీలో కీలకమైన పోలీస్ విచారణ ప్రక్రియను కేవలం మూడు నుంచి నాలుగు రోజుల్లో పూర్తి చేస్తున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని చేతిలో ట్యాబ్‌లను పట్టుకొని విచారణను వేగవంతం చేయగలిగారు. గత ఏడాది ఏకంగా 2.76లక్షల దరఖాస్తుల విచారణను పూర్తి చేసి ప్రశంసలందుకున్నారు.

గతయేడాది 2.76లక్షల దరఖాస్తులకు మోక్షం

సైబరాబాద్‌లో బీజం

ప్రస్తుతం పాస్‌పోర్టు జారీకి పోలీస్ విచారణ ప్రక్రియ పూర్తి చేసేందుకు హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు 4 రోజుల సమయమే తీసుకుంటున్నారు. సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో అయితే మరో రోజు తక్కువే. విచారణ చేసే క్షేత్రస్థాయి సిబ్బందికి హ్యాండ్ హెల్డ్ డివైజ్(పామ్‌టాప్)లు ఇవ్వడంతో పని సులువైంది. ఉమ్మడి సైబరాబాద్ కమిషనరేట్‌లో 2015లోనే అప్పటి కమిషనర్ సీవీ ఆనంద్ కృషితో ఇది సాధ్యమైంది. అప్పట్లో విచారణ సగటు సమయం 13 రోజులుగా ఉండగా మూడు రోజులకే తగ్గించే దిశగా ఆనంద్ చర్యలు తీసుకున్నారు. ఎస్బీ సిబ్బందికి పామ్‌టాప్‌లు అందజేశారు. 'వెరీఫాస్ట్' విధానంగా దీనికి నామకరణం చేశారు. దీంతో ఆశాజనక ఫలితాలు కనిపించాయి. హైదరాబాద్ కమిషనరేట్‌లోనూ ఇదే తరహా విచారణ ప్రక్రియను ప్రారంభించారు. ఇది కేంద్ర హోంశాఖ అధికారుల దృష్టిని ఆకర్షించింది. అప్పటి ప్రధాన పాస్‌పోర్టు అధికారి ముక్తేశ్ పరదేశీ సీవీ ఆనంద్‌తో భేటీ అయ్యారు. దేశమంతటా ఈ ప్రక్రియను అమలు చేసేలా అప్పటి నుంచే ప్రయత్నాలు మొదలయ్యాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం ప్రస్తుతం పాస్‌పోర్టు జారీకి పోలీస్ విచారణ ప్రక్రియను పూర్తిచేస్తున్న సగటు రోజులు 21. ఒకప్పుడు ఇది 107 రోజులుగా ఉండేది. ఇప్పుడు మరింతగా కుదించి 3 రోజులకే పూర్తిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పారదర్శకతకు పెద్దపీట...

ఈ వేగిరం వల్ల దరఖాస్తుదారులకు సమయం కలిసిరావడంతో పాటు మరో అంశంలోనూ లాభించింది. ఒకప్పుడు విచారణకు వచ్చే సిబ్బందికి దరఖాస్తుదారు రూ.500-2000 వరకు ముట్టచెప్పాల్సి వచ్చేది. ఇదంతా అనధికారకమే అయినా ఇవ్వకపోతే ఎక్కడ కొర్రీలు పెడతారో అనే భయంతో ఉండేవారు. వెరీఫాస్ట్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో 'సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్లు' (పౌర అభిప్రాయసేకరణ కేంద్రాలు) అందుబాటులోకి వచ్చాయి. వీటి సిబ్బంది ఎక్కువగా ఎస్బీ దరఖాస్తుల విచారణపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. దరఖాస్తుదారులకు నేరుగా ఫోన్ చేసి విచారణ సిబ్బంది డబ్బులేమైనా అడిగారా? అని ఆరా తీస్తున్నారు. దీని వల్ల ఎస్బీ సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతోపాటు దరఖాస్తుదారులకూ కలిసివస్తోంది.

2017లో ఇలా	కమిషనరేట్ ఎస్బీ సిబ్బంది విచారించిన పాస్‌పోర్టు దరఖాస్తులు
హైదరాబాద్	1.35లక్షలు
సైబరాబాద్	66,624
రాచకొండ	74,261



శివారులో 'గుట్కా'యనం!

● పొరుగు రాష్ట్రాల నుంచి రూ.కోట్లలో దిగుమతి
● నిఘా ఉంచినప్పుడే చిక్కుతున్న అక్రమార్కులు

ఈనాడు, హైదరాబాద్

శివారు ప్రాంతాల మీదుగా గుట్కా అక్రమ రవాణా దందా యథేచ్ఛగా సాగిపోతోంది. పోలీసులు నిఘా ఉంచి పట్టుకున్న కొన్ని సందర్భాల్లోనే అక్రమార్కుల బండారం బయట పడుతోంది. లేదంటే దొంగ దందా మూడు లారీలు.. ఆరు గుట్కా సంచులుగా ఉరుకులు పెడుతోంది. పొరుగు రాష్ట్రాల్లోనూ నిషేధం అమల్లో ఉన్నా నిఘా పటిష్ఠంగా లేకపోవడాన్ని ఆసరాగా చేసుకొని రూ.కోట్ల విలువైన సరకును ఇక్కడికి దిగుమతి చేస్తున్నారు. లారీల్లో సరకుల మాటున గుట్కా సంచుల్ని దొంగచాటుగా తీసుకొస్తూ రూ.లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. కొందరైతే ఏకంగా శివార్లలో అడ్డాలు ఏర్పాటు చేసుకొని మరీ దందా నిర్వహిస్తున్న సంగతి ఇటీవల వెలుగు చూసింది. తాజాగా రెండు రోజుల క్రితం రూ.1.4 కోట్ల విలువైన సరకును శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు పట్టుకోవడం చర్చనీయాంశమైంది.

రెండు మూడింతల కిరాయి

సాధారణంగా లారీల డ్రైవర్లు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నుంచి టమాటాలు, ఇతర కూరగాయల్ని మహారాష్ట్ర, కర్ణాటకలకు ఎగుమతి చేస్తుంటారు. తిరిగి వచ్చేటప్పుడు ఖాళీగా రావడం ఎందుకనుకొని ఇలా గుట్కా సంచుల్ని, గుట్కా తయారీకి వినియోగించే ముడిసామగ్రి తీసుకొస్తున్నారు. కొందరు డ్రైవర్లు యజమానుల ఒత్తిడి మేరకు ఈ దందా చేస్తుండగా.. మరికొందరు తమంతట తాముగా ఈ అడ్డదారిని ఎంచుకుంటున్నారు. తిరుగు ప్రయాణంలో సాధారణంగా ఇచ్చే కిరాయికి అదనంగా రెట్టింపు లేదంటే మూడింతలు వస్తుండటంతో మొగ్గు చూపుతున్నారు. ఒక్కో లారీ గుట్కాను రహస్యంగా దిగుమతి చేస్తే రూ.30-50 లక్షలు గిట్టుబాటు అవుతుండటంతో అక్రమార్కులు ఈ అడ్డగోలు సంపాదనకు రుచిమరిగారు. ఆ మధ్య మొయినాబాద్‌లో ఒకే లారీ కొన్ని రోజుల వ్యవధిలోనే రెండుసార్లు చిక్కడాన్ని బట్టి అక్రమార్కులు ఎలా తెగించారో అర్థం చేసుకోవచ్చు. తరచూ లారీల లోడులను తీసుకొస్తున్న కొందరు వికారాబాద్‌లో ఓ అడ్డాను ఏర్పాటు చేసుకొని దందా సాగించారు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చిన గుట్కాను తొలుత ఆ అడ్డాలో డంప్ చేయడం... తర్వాత కావాల్సిన ప్రాంతాలకు తరలించడం పరిపాటైంది. శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు నిఘా ఉంచడంతో గత ఆదివారం రూ.కోటిన్నర విలువైన గుట్కా చిక్కింది. టమాటా లోడు లారీని కర్ణాటక తీసుకెళ్లిన డ్రైవర్ తిరిగి వచ్చేటప్పుడు ఈ సరకును తీసుకొచ్చాడు. పైన టమాటాలను ఉంచి లోపల గుట్కా దాచాడు. ఎస్‌వోటీ పోలీసులు ఈ అక్రమాన్ని వెలుగులోకి తీసుకురాగలిగారు.

గుట్కాకూ 'కోలార్'

కర్ణాటక, మహారాష్ట్రల్లో ఏ గోదాముల్లో గుట్కాను తయారు చేస్తున్నారు? నిల్వ ఉంచుతారు? అనేది ఇక్కడి లారీల డ్రైవర్లకు తెలియనివ్వడం లేదు. గుట్కా కావాలనుకుని అక్కడి ముఠాల్ని చరవాణిలో సంప్రదిస్తే చాలు గుట్టుగా దందా చక్కబెట్టేస్తుంటారు. ఇటీవల పోలీసుల నిఘాకు చిక్కిన లారీల డ్రైవర్లను విచారిస్తే కర్ణాటకలోని కోలార్ పరిసరాల్లో నుంచి గుట్కా తీసుకొచ్చినట్లు తేలింది. అక్కడి రహస్య స్థావరాల గురించి మాత్రం ఇక్కడి లారీ డ్రైవర్ల దగ్గర నుంచి సమాచారం లభించడం లేదని ఓ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. లారీలు కోలార్ శివారుల్లోకి వెళ్లాక అక్కడి ముఠాలకు సంబంధించిన వ్యక్తులే వాటిని స్వాధీనం చేసుకుంటున్నారు. అనంతరం రహస్య స్థావరాల దగ్గరకు తీసుకెళ్లి గుట్కా లోడుతో తీసుకొచ్చి తిరిగి ఊరి బయటే ఇక్కడి డ్రైవర్లకు అప్పగిస్తుంటారు. ఒకవేళ ఇక్కడ లారీ చిక్కినా తమ ఆనుపానులు తెలియకుండా ఉండేందుకు ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక్కో లారీ లోడు సరకును పోలీసులకు చిక్కకుండా గమ్యస్థానం చేర్చగలిగితే దాదాపు రూ.అరకోటి వరకు గిట్టుబాటు అవుతుండటంతో వ్యాపారులు తెగించేస్తున్నారు. అక్కడ రూ.5కు లభించే గుట్కా సాచెట్లను ఇక్కడ రెట్టింపు/మూడింతల ధరకు విక్రయిస్తుండటంతో అక్రమార్జనకు మొగ్గు చూపుతున్నారు.

కాబట్టే.. ఆడాలి కబడ్డీ!

కూతతో ఊపిరికి ఊతం

కొవ్వు కరిగి.. కండ పెరిగే వ్యాయామం



ఈనాడు - హైదరాబాద్

కబడ్డీ కూత పెడితే.. ఊపిరికి ఊతమిచ్చినట్టే అని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. తెలుగువారి రాష్ట్ర క్రీడ అయిన కబడ్డీ ఎన్నో ఆటలకంటే భిన్నమైనది. ఇన్నాళ్లు కూతకే సమయం విధించినా.. కూత ప్రారంభించినప్పుడు గుండె నిండా ఊపిరి పీల్చుకొని ప్రత్యర్థిని తాకి.. ఒక పాయింట్ తీసుకువచ్చే ఈ క్రీడలో ప్రత్యర్థి ఎత్తులను చిత్తు చేసి విజయం సాధించే క్రమంలో అటు బుద్ధి కుశలత, ఇటు శారీరక సామర్థ్యం ఒకేసారి సమకూరుతుంది. గ్రామీణ క్రీడగా పేరుగాంచి ఇప్పుడు ప్రోకబడ్డీగా మారి.. ఐపీఎల్‌తో పోటీపడి.. క్రికెట్‌కంటే ఎక్కువ పేరు సంపాదించిన క్రీడగా గుర్తింపు పొందుతోంది. యోగా, కుస్తీ, తాడు ఆటల సమ్మిళిత రూపమే కబడ్డీ అని కోచ్ చంద్రమోహన్ చెబుతున్నారు. ఈ ఆటలో పరుగెత్తడం, దూకటం ఎదుటి వారిని ఏమార్చి తప్పించుకోవడం రెప్పపాటులో వ్యూహాన్ని మార్చే నేర్పు ఉన్న ఆటగా ప్రసిద్ధి చెందింది.

శారీరక దారుఢ్యం..

కబడ్డీ ఆడాలంటే బోలెడంత ఉత్సాహం, శక్తి కావాలి. ఎదుటివారిని సవాలు చేయడంతో పాటు అందుకు తగిన రీతిలో తమ బలాన్ని నిరూపించుకోవాల్సి ఆట ఇది. కుస్తీ మాదిరిగానే ప్రత్యర్థిని ఒడుపుగా పట్టుకుని లాగడంతోబాటు అవసరమైతే ప్రత్యర్థుల పట్టును ఒడుపుగా వదిలించుకుని పోవాలి. ఈ ఆటలో కూత పెట్టడంతో ఊపిరితిత్తులకు ప్రాణం పోసినట్టవుతుందని డా.సుభాష్ తెలిపారు. ఊపిరి బిగబట్టడం.. గట్టిగా ఊపిరి పీల్చుకొని కూత మొదలుపెట్టడం ఇలా శరీరానికి కావాల్సిన వ్యాయామాలన్నీ తోడవుతాయి.

ఆలోచన.. ఆచరణ ఒకేసారి..

ఈ ఆటలో వేగం ఉంటుంది. పదునైన వ్యూహాన్ని ఆలోచించి.. ఆ క్షణంలోనే అమలు చేసే వేగం ఉండాలి. ఓవైపు ఊపిరి మీద దృష్టి సారించి కూతను కొనసాగిస్తూనే ప్రత్యర్థుల వ్యూహాన్ని గుర్తించి తగిన రీతిలో నిర్ణయం తీసుకోవాలి. వేగంగా తిరగటం వల్ల కండరాల మధ్య చక్కని సమన్వయం మెరుగుపడుతుంది. రెప్పపాటు కాలంలో కదులుతున్న దిశను మార్చటాన్నే లాఘవం అంటాం. ప్రత్యర్థుల నుంచి తప్పించుకుకోవడంతోపాటు వారిని కంగారు పెట్టి తుర్రుమనే క్రమంలో ఆటగాడు ఎక్కువ వేగంతో ఊహించని దిశగా కదులుతాడు. భంగిమ మార్చినప్పుడల్లా ఆ ప్రభావం తుంటి, మోకాలు, వెన్నుపూస, భుజాలు, మెడ తదితర భాగాల మీద ఉంటుంది. ఆటగాళ్ల మధ్య చక్కని సమన్వయం, చివరి వరకూ తమ పట్టును నిలుపుకొనేందుకు కావల్సిన సమతుల్యత రెండూ ఆట విజయంలో కీలకపాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఆటగాళ్లకు నాయకత్వ లక్షణాలతోపాటు క్లిష్టమైన సమయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశంపై స్పష్టత వస్తుంది.

నిర్ణయాలు తీసుకోవడం అలవడుతుంది..

కూతకు వెళ్లిన ఆటగాడు 20 నుంచి 30 సెకన్లలో తిరిగి ఏదో ఒక ఫలితంగా తిరిగి రావాల్సి ఉంటుంది. అంటే క్షణ కాలంలో నిర్ణయం తీసుకోవాలి. దీంతో నిర్ణయం తీసుకునే వెసులుబాటు లభిస్తుంది. ఓవైపు ప్రత్యర్థిని తన చర్యలతో నిలువరిస్తూనే మరోవైపు ఏడుగురిని ఎదుర్కోవాలంటే ధైర్యం, నేర్పు, తగినంత శారీరక సామర్థ్యం కావాలి. అందుకే ఈ ఆటాడేవారికి ఆపత్కాలంలోనూ మేలైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం సిద్ధిస్తుంది. కబడ్డీ ఆటతో సగటున 120 నుంచి 160 సార్లు గుండె కొట్టుకోవటం వల్ల ఆట ముగిసే సమయానికి సుమారు 400 నుంచి 700 కేలరీలు ఖర్చవుతాయని ఓ క్రీడా సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైంది.



ఒకసారి ఆడితే 300 క్యాలరీలు కరుగుతాయి..

కబడ్డీ ఆటపై ఎన్ఐఎన్ శాస్త్రీయ పరిశోధన చేసింది. అరగంటపాటు కబడ్డీ ఆడితే.. 300 క్యాలరీలు కరుగుతాయని ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఓపిగ్గా కూతను కొనసాగిస్తూనే ఎదుటివారిని తాకే అవకాశం కోసం అటూ ఇటూ చక్కర్లు కొట్టాలి. ఆ అంశాల వల్ల కబడ్డీ ఆటగాళ్లకు శ్వాసవేగం పెరుగుతుంది. దీనివల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం రెట్టింపై తగినంత ప్రాణవాయువు అందుతుంది. లయబద్ధంగా సాగే కూత ఓరకంగా ప్రాణాయామంతో సమానమైన ఫలితాన్నిస్తుంది. కబడ్డీ ఆడేవారిలో బయటికి కనిపించే అవయవాలతోపాటు అంతర్గత అవయవాల పనితీరూ మెరుగుపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు.

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N   II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V   (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V   (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F   2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A   4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤   2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, <   4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, =   2) ≥, >   3) <, ≥
4) ≥, =   5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) #   2) %   3) $ 4) ★   5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap   2) cap lap yap
3) pap map cap   4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD©   2) U★ZRIMDD
3) UKZRIMDD   4) D★ZRIMDU   5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ&   2) @IRDWEQ&
3) &IRDWEQ@   4) &IRDWEQK   5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

మొగలుల సామ్రాజ్యం

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ. 1526-1857 2) క్రీ.శ. 1206-1526
3) క్రీ.శ. 1605- 1857 4) క్రీ.శ. 1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి
3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం
3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ
3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్
3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ. 1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి
3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జీహద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్
3) ఘాజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు
3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని
3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజీలీ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి, రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్
3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్
3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశపెట్టింది?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బీన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేర్ సలీం చిస్తి 2) సలీం
3) రాజా బీర్బల్ 4) బైరాంఖాన్

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్ **జవాబు: 4**

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్‌బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్ **జవాబు: 2**

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి
3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ్ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్
3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ
3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్
3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించింది ఎవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్
3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోదాభాయ్
3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎలిఫెన్‌స్టన్ 2) హంటర్
3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్టించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసింది?
1) అక్బర్ 2) హుమయూన్
3) జహంగీర్ 4) షాజహాన్

29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్
3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించి, జరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించింది?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్
3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ
3) 1, 2 4) అబుల్ హసన్



34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?
1) ఉస్తాద్ అహ్మద్
2) ఉస్తాద్ ఉమర్
3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్
3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్
3) బైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్
3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం
3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్
3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది?
1) దుర్గాదాసు 2) శివాజీ
3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం
3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడింది?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్
3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోద్‌భాయ్ భవనం
3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్లను నిర్మించింది?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ
3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హాల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్
3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు
3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర
3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలీకుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరూ 2) పురంధర్ 3) కొంకణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు
3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్
3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసిన వారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్
3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు

1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	

హాయ్! బుజ్జీ!!


నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్



ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.


✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనోప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

బింబా & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 2



సబ్జెక్ట్ ల్యాబ్ — సోషల్

ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?


కనుక్కోండి!



పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి





మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌వివిఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎం.ఎస్.స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్:
టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

'అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు'

సంగారెడ్డి రూరల్: రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని తెలంగాణ విద్యార్థి విభాగం జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్‌నాయక్, నియోజకవర్గ ప్రతినిధి రాము ఒక ప్రకటనలో విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నాయకులు కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి మెచ్చుకుంటుంటే.. కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా.. అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే వారు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులను ఎద్దేవా చేశారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించమని అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా.. నోరు మెదపని నాయకులు ఇప్పుడు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకొని.. అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు

అమీన్‌పూర్, న్యూస్‌టుడే : అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈఓపీఆర్‌డీ దేవదాసు హెచ్చరించారు. బీరంగూడలోని సర్వే నంబరు 732, 736లలో ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న వెంచర్‌లో రోడ్లను తొలగించారు. పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కూల్చివేతల్లో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.



అనుమతులు లేని వెంచర్‌లో కూల్చివేస్తున్న అధికారులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 కిర్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

* ★ మానస – (ఉ.6:00, రా. 11:30)
* ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
* ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
* ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
* ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
* ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
* ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
* ★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
* ★ సుఖజీవనం (ఉ.10:00)
* ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
* ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
* ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
* ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
* ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
* ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
* ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC – **ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు – **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa – **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI – **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంభం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO – **ఉదయం:** 06-00 ది నెక్ట్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మ్యాక్స్: ది గ్రేటర్ గుడ్.

ఆధార్ ఉంటేనే ఎరువులు!

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందు కోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు. ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కోనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపి, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)



ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.



ఆనందోత్సాహంలో లయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల జట్టు

విజయ్‌కాంత్ ఆల్‌రౌండ్ నైపుణ్యం

ఈనాడు, హైదరాబాద్: విజయ్‌కాంత్ ఆల్‌రౌండ్ నైపుణ్యం కనబరచడంతో స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్- 2017లో శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మరో విజయాన్ని నమోదు చేసింది. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నీలో గురువారం ప్రసాద్ మైదానంలో మ్యాచ్‌లో శ్రేయస్ కళాశాల 14 పరుగుల ఆధిక్యంతో వేద డిగ్రీ కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రేయస్ కళాశాల 10 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటైంది. విజయ్‌కాంత్ (44; 26 బంతుల్లో 5x4, 3x6), ప్రపుల్ (27; 17 బంతుల్లో 4x4, 1x6) సత్తాచాటారు. బదులుగా వేద కళాశాల 10 ఓవర్లలో 7 వికెట్లకు 88 పరుగులే చేయగలిగింది. ఖాజా (33; 23 బంతుల్లో 2x4, 3x6), సుకుమార్ (21 నాటౌట్; 12 బంతుల్లో 3x4)ల పోరాటం వృథా అయింది. విజయ్‌కాంత్ (2/10), ప్రపుల్ (1/13) బౌలింగ్‌లోనూ ప్రతిభ కనబరిచారు. మరో మ్యాచ్‌లో స్ఫూర్తి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు వాకోవర్ లభించింది.

వినోద్, మాధవ్ విజృంభణ: డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో శ్రీచైతన్య డిగ్రీ కళాశాల 8 వికెట్ల తేడాతో హెచ్‌ఆర్‌డీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన హెచ్‌ఆర్‌డీ కళాశాల 6.4 ఓవర్లలో 13 పరుగులకే కుప్పకూలింది. శ్రీచైతన్య బౌలర్లు వినోద్ (3/0), సాయి మాధవ్ (3/2) విజృంభించారు. అనంతరం శ్రీచైతన్య కళాశాల 2.1 ఓవర్లలో 2 వికెట్లకు 16 పరుగులు చేసింది.

శ్రేయస్ కళాశాల గెలుపు ● స్ప్రైట్ ఈసీసీ కప్- 2017

★ **సీనియర్స్:** ★ **స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 60/7 (నిఖిల్ 13, వెంకన్న 2/6, తిలక్ 2/11), **ఏవీఎన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 58/8 (తిలక్ 15, వైభవ్ 3/11, వంశీకృష్ణ 1/6, శ్రీనివాస్ రెడ్డి 1/10), ★ **రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కళాశాల:** 72/4 (సందేశ్ 26 నాటౌట్, మనీష్ 2/7, నిరంజన్ 1/12, మెల్విన్ 1/24), **అరోరా టెక్నాలజికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్:** 54/7 (జ్ఞానేశ్వర్ 15, సాయికృష్ణ 13, మహీందర్ 2/6, సందేశ్ 1/6, బంగారునాయుడు 1/5), ★ **విజ్ఞాన భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 106/4 (రూపేశ్ 36 నాటౌట్, రోహన్‌యాదవ్ 23, చైతన్య 20, సాయి తేజ 2/26, దుర్గేష్ 1/14, వంశీ 1/20), **అరోరా డిగ్రీ కళాశాల:** 103/4 (సందీప్‌గౌడ్ 49, అర్జున్ 11, మాధవన్ 11, సాకేత్ సాయిరాం 1/14, రోహన్‌యాదవ్ 1/20, శ్రవణ్ 2/10), ★ **హెచ్‌ఆర్‌డీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల:** 13 (వినోద్ 3/0, సాయి మాధవ్ 3/2, ఉస్మాన్ 1/2), **శ్రీచైతన్య డిగ్రీ కళాశాల:** 16/2 (ముస్తఫా 1/11, అఖిల్ 1/5), ★ **సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 75/4 (సాయిచందు 29, నవీన్ 19, ఆమిర్ 1/10, అన్వర్ 1/11), **లయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల:** 76/3 (కార్తీక్ 29, మైకెల్ 22, రవిచంద్ర 1/3, సాయిచందు 1/3, నవీన్ 1/14), ★ **శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ:** 105/2 (రాంప్రసాద్ 45, జశ్వంత్ 34, వినీత్ 1/24), **జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్:** 60/9 (వినయ్ 14, వినీత్ 13, జయంత్ 2/9, శ్రీచంద్రుకర్ 2/20, జశ్వంత్ 1/8), ★ **అవంతి కళాశాల:** 61 (పాండు 18, పృథ్వీ 17, సందీప్ 3/8, సాయికుమార్ 2/13, మౌనిక్ 1/2), **శ్రీదత్త ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్:** 64/6 (సతీశ్ 11 నాటౌట్, సందీప్ 10, సాయి పవన్ 2/4, శివ 2/15, పాండు 1/4), ★ **ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్:** 72/8 (యశ్వంత్ 25, సాయి 14, సంజయ్ సింహ 2/10, భరత్‌తేజ 2/17, సయ్యద్ అబ్రార్ 1/1), **ప్రభుత్వ సిటీ కళాశాల:** 76/2 (అజహర్ 22, అంబదాస్ 20, అరవింద్ 1/19), ★ **అరోరా ఎస్‌టీఆర్ఏ:** 91/5 (అభిలాష్ 30, సాయి ప్రకాశ్ 15, శ్రీకాంత్ 1/11), **వెస్లీ పీజీ కళాశాల:** 61 (అమన్ 25, రవీందర్ 2/15, శశికుమార్ 2/16, సాయి ప్రకాశ్ 1/4), ★ **శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 102 (విజయ్‌కాంత్ 44, ప్రపుల్ 27, రోహిత్ 3/4, విశాల్ 2/18, అంజి 2/30), **వేద డిగ్రీ కళాశాల:** 88/7 (ఖాజా 33, సుకుమార్ 21 నాటౌట్, విజయ్‌కాంత్ 2/10, ప్రపుల్ 1/13), ★ **భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 73/5 (నవీన్ 14, గోపి 13, పవన్ 1/6, సాయిరాజు 1/13), **ఏలియన్స్ డిగ్రీ కళాశాల:** 58/7 (సాయిరాజు 17, సతీశ్ 2/7, నాగశంకర్ 2/5)

మరో ప్రమాదమైతేనే స్పందిస్తారా?

సంగారెడ్డి ప్రధాన చౌరస్తాలో గురువారం ఉదయం లారీ ఢీకొనడంతో ట్రాఫిక్ సిగ్నల్ స్తంభం, ప్రమాద సూచిక ఇలా ప్రమాదకర స్థితిలో రహదారిపై దర్శనమిస్తున్నాయి. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు సరిచేసే ప్రయత్నం చేయలేదు. నిత్యం ఆ మార్గంలో వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరో ప్రమాదం చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. – చిత్రాలు: ఈనాడు, సంగారెడ్డి



ట్రాఫిక్ సిగ్నల్ లైటు ఇలా..



రోడ్డుకు అడ్డంగా సూచిక...

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ జనవరి, 3, 2018 విజేతలు

1. కె. శారద, హైదరాబాద్; 2. పరిణిత సాయి, ఖమ్మం; 3. తాళ్ల నర్మద, మంచిర్యాల; 4. ఎల్. మీనా, బిచ్కుంద; 5. డి. మల్లీశ్వరి, కొత్తగూడెం; 6. బి. లావణ్య, హైదరాబాద్; 7. ఈ. వాణి, మంచిర్యాల; 8. ఎన్. శారద, జన్నారం; 9. ఎ. హరిత, హైదరాబాద్; 10. అలేఖ్య, బెల్లంపల్లి, మంచిర్యాల. విజేతల వివరాలు ఈనాడు డాట్‌నెట్ చూడవచ్చు.

అంధుల సంక్షేమానికి ప్రాధాన్యం: రాజమణి



బెయిలీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జడ్పీ అధ్యక్షురాలు రాజమణి, చిత్రంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: అంధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని జడ్పీ అధ్యక్షురాలు ఎర్రగొల్ల రాజమణి పేర్కొన్నారు. గురువారం స్థానిక జడ్పీ కార్యాలయం ఆవరణలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. జడ్పీ అధ్యక్షురాలితో పాటు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. స్థానిక జడ్పీ కార్యాలయం నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఉన్న లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో రాజమణి మాట్లాడారు. అంధులు, దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. దివ్యాంగులంతా ఒక గ్రూపుగా ఏర్పాటు చేసుకుంటే వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంధులను వివాహం చేసుకున్నవారికి ప్రోత్సాహాన్ని రూ. 50 వేల నుంచి రూ. లక్షకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచారని గుర్తుచేశారు. సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. భవాని, జిల్లా మహిళా సంక్షేమాధికారిణి మోతీ, ఇన్‌ఛార్జి జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి, ఐసీడీఎస్ ఆర్గనైజర్ దుర్గాల లక్ష్మి, అంధుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ గౌడ్, అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నుస్రత్ అలీ, రాష్ట్ర యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కూన వేణుగోపాల కృష్ణ, ఉమ్మడి జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షులు పి. మనోహర్ గౌడ్, బాలల పరిరక్షణ అధికారి రత్నం, ఏఎంసీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బుల్లెట్ వాహనాల పరిశీలన

నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన సైలెన్సర్ల తొలగింపు



వాహన సైలెన్సర్‌ను తొలగిస్తున్న ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు ఏర్పాటు చేసి.. శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నారనే కారణంతో గురువారం సంగారెడ్డి పట్టణంలో బుల్లెట్, ఎన్‌ఫీల్డ్ వాహనాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు ఏర్పాటు చేస్తున్నారని, వీటివల్ల అధిక శబ్దం వస్తుందని గుర్తించారు. 20 వాహనాలను పరిశీలించగా.. తొమ్మిదింటికి నిబంధనలు పాటించలేదని గుర్తించి.. సైలెన్సర్లను తొలగించారు. ఇకమీదట ఇలాంటివి ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని సంగారెడ్డి ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్ హెచ్చరించారు.

నేటి నుంచి ఎస్జీటీ అభ్యర్థులకు ఉచిత తర్ఫీదు

సిద్దిపేట: సిద్దిపేటలోని ఎస్సీ అధ్యయన కేంద్రంలో శుక్రవారం నుంచి ఎస్‌జీటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఈ శాఖ జిల్లా అధికారి చరణ్‌దాస్ తెలిపారు. సిద్దిపేటలో గురువారం వారు మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన 71 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు 60 రోజుల శిక్షణ ఇస్తామన్నారు. అభ్యర్థులు ఒరిజినల్, నకలు ధ్రువపత్రాలు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఎస్సీ సహాయ సంక్షేమాధికారి కార్యాలయానికి రావాలని సూచించారు.

సంగారెడ్డి

బస్సు కోసం నిరసన

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: గ్రామానికి బస్సు నడపాలని కంది మండలం చిమ్నాపూర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థిని సింధు మరోసారి నిరసన వ్యక్తంచేసింది. ఈనెల 2న చేయి కోసుకొని నిరసన వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. గురువారం మొదట కొద్దిసేపు పరిపాలన కార్యాలయం ఎదుట బైఠాయించింది. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసింది. పోలీసులు నచ్చజెప్పి విరమింపజేశారు.

సేవే లక్ష్యం.. యువత భాగస్వామ్యం

సంఘటితంతో గ్రామాల్లో పలు కార్యక్రమాలు

న్యూస్‌టుడే, కొండాపూర్

యువత తలుచుకుంటే సాధించలేనిది లేదు. వారు ఏ రంగంలో అయినా రాణించగలరు. గ్రామాల్లో యువత సంఘటితమైన సంఘాలను ఏర్పాటు చేసుకొని.. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పల్లెల అభివృద్ధి, ప్రజా చైతన్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మేము సైతం అంటూ ముందడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.


కొండాపూర్‌లో శ్రమదానం చేస్తున్న అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు


మల్లేపల్లిలో సహారా యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం (పాత చిత్రం)

కొండాపూర్ మండల పరిధిలో..

కొండాపూర్ మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో 39 యువజన సంఘాలు ఉన్నాయి. వీటిలో 20 యువజన సంఘాల సభ్యులు జాతీయ నాయకుల స్ఫూర్తితో పనిచేస్తున్నారు. ఓ వైపు చదువు కొనసాగిస్తూనే.. మరో వైపు ప్రజలు రోగాల బారిన పడకుండా సెలవు దినాల్లో పరిసరాలు పరిశుభ్రం చేయడం, పిచ్చిమొక్కలను తొలగించడం, పచ్చదనం కోసం మొక్కలను పెంచడం, విద్యాభివృద్ధికి విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించడం, ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు. మండలంలోని మల్కాపూర్, మారేపల్లి, తొగర్‌పల్లి, చీమలదారి కోనాపూర్, కొండాపూర్, మల్లేపల్లి, గుంతపల్లి, తెర్పోల్ తదితర గ్రామాల యువజన సంఘాల సభ్యులు సంఘటితంగా కృషి చేస్తున్నారు. మారేపల్లి గ్రామంలోని వివేకానంద యువజన సంఘం, ఫ్రెండ్స్ యువజన సంఘం, చీమలదారి కోనాపూర్ గ్రామంలోని ఫ్రెండ్స్ యువజన సంఘం, తొగర్‌పల్లిలోని చైతన్య యువజన సంఘాల సేవా కార్యక్రమాలకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించింది. గుర్తింపుగా పలు ఉత్తమ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.


గత కలెక్టర్ నుంచి జ్ఞాపికను అందుకుంటున్న విష్ణువర్ధన్‌రెడ్డి

గ్రామాల్లో యువజన సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలు

★ గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడటం.

★ జాతీయ పండగలైన ఆగస్టు 15, జనవరి 26న విద్యార్థులకు పలుపోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు.

★ గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, రక్తదాన శిబిరాల నిర్వహణ. ఉచితంగా మందుల పంపిణీ.

★ పలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చొరవ.

★ గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో భాగంగా పిచ్చి మొక్కల తొలగింపు, పరిసరాల శుభ్రత, రహదారులపై ఉన్న గుంతలను పూడ్చడం.

★ విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలకు ప్లేట్లు, రాత పుస్తకాలు, ఇతర పరికరాల పంపిణీ, మినీ ట్యాంకుల నిర్మాణం.

★ యువతను ప్రోత్సహించేందుకు గ్రామాల్లో కబడ్డీ, క్రికెట్ పోటీల నిర్వహణ. విజేతలకు బహుమతుల అందజేత.

★ జాతీయ నాయకుల వర్ధంతి, జయంతి వేడుకల నిర్వహణ.

నియోజకవర్గంలో 127 యువజన సంఘాలు

– విష్ణువర్ధన్‌రెడ్డి, యువజన సంఘాల సమితి జిల్లా ఉపాధ్యక్షుడు

సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో 127 యువజన సంఘాలు ఉన్నాయి. వాటిలో 80 శాతం యువజన సంఘాల సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వివేకానంద జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం యువజన సంఘాల నాయకులకు ప్రోత్సాహక బహుమతులు, జ్ఞాపికలను అందజేస్తున్నాం. నాకు సైతం రెండు సార్లు ఉత్తమ అవార్డులతో పాటు జ్ఞాపికలు అందజేశారు.

హలో ఈనాడు



సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్‌నెంబర్లు

సంగారెడ్డి అర్బన్	: 80085 73233
సంగారెడ్డి పురపాలకం	: 80085 73235
సంగారెడ్డి పట్టణం	: 80085 73236
సదాశివపేట	: 80085 73237
కొండాపూర్	: 80085 73239

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

● **సమస్య:** 23వ వార్డు పరిధిలోని బాలాజీ నగర్‌లో రోడ్లు సరిగా లేవు. గుంతల వల్ల తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. అధికారులు స్పందించి సీసీ రోడ్లు నిర్మించాలి.

– విజయకుమార్, బాలాజీనగర్

సమాధానం: ఏఈని పంపి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేస్తాం. కౌన్సిల్ ఆమోదం తర్వాత పనులు ప్రారంభిస్తాం.

– లక్ష్మీనారాయణ, పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్

● **సమస్య:** వీరభద్రనగర్‌లో కుళాయి ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతోంది. అధికారులు స్పందించి శుద్ధమైన నీటిని సరఫరా చేయాలి.

– శివ, వీరభద్రనగర్

సమాధానం: పరిశీలించి శుద్ధమైన నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటాం.

– హనుమంతరావునాయక్, పురపాలక డీఈఈ

● **సమస్య:** కల్వకుంట రోడ్డు వెంట చెత్త వేస్తున్నారు. గాలికి ఇళ్లలోకి చెత్త చేరుతోంది. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.

– శరణ్య, స్థానికురాలు

సమాధానం: రోడ్డు వెంట చెత్త వేయవద్దని స్థానికులకు అవగాహన కల్పిస్తాం. వేస్తే జరిమానా విధిస్తాం.

– వెంకట్‌రావు, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు

ఆధ్యాత్మికం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ★ స్థానిక భవాని భువనేశ్వరి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అభిషేకాలు, 10 గంటలకు కుంకుమార్చనలు, రాత్రి 8 గంటలకు హారతి, పల్లకీ సేవ జరుగుతుందని పేర్కొన్నారు.

★ బొబ్బిలికుంటలోని సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 10 గంటలకు మహిళలు కుంకుమార్చనలు చేస్తారని పేర్కొన్నారు.

★ స్థానిక నవరత్నాలయంలోని గణపతి దేవాలయంలో శుక్రవారం ఉదయం7 గంటల నుంచి లక్ష గరిక అర్చన నిర్వహించనున్నట్లు దేవాలయ అర్చకులు రాఘవేందర్‌రావుజ్యోషి తెలిపారు. స్థానిక గణేష్‌గడ్డ వద్ద ఉన్న గణపతి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వైకుంఠపురంలో పల్లకీ సేవ


ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: పట్టణ శివారులోని వైకుంఠపురంలో గురువారం ఉత్సవమూర్తికి పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణ చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం వెంకటేశ్వర స్వామికి దేవాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలు జరిగాయి.

కూరగాయల ధరలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: స్థానిక మార్కెట్‌లో కూరగాయల ధరలు (గురువారం) కిలో ఒక్కంటికి రూపాయల్లో టమాటా-10, వంకాయ-30, నల్లవంకాయ-30, బెండ-30, సన్నమిర్చి-30, దొడ్డుమిర్చి-40, కాకర-40, బీర-40, క్యాబేజీ-40, క్యారెట్-40, బీర్నిస్-32, దొండ-40, ఆలూ-20, ఉల్లి-30, చిక్కుడు-40, గోరుచిక్కుడు-40, పాపిడి చిక్కుడు-40, చామ-40, బుడిమ-30, దోస-30, బీట్‌రూట్-40, కీర-30, చింతపండు-120, క్యాప్సికం-40, అల్లం, ఎల్లిగడ్డ-80, కొత్తిమీర-2 (కట్ట)

మల్కాపూర్‌ను పురపాలికలో కలపొద్దని తీర్మానం

మల్కాపూర్, (కొండాపూర్): మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామాన్ని సంగారెడ్డి పురపాలికలో కలపవద్దని గురువారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడారు. గతంలోనూ మూడుసార్లు ఇలాంటి తీర్మానాలు చేసి ఉన్నతాధికారులకు నివేదించినట్టు తెలిపారు. ప్రతి ఇంటా శౌచాలయాల నిర్మాణాలు జనవరి 26వ తేదీ లోపు పూర్తి చేయాలని గ్రామస్థులను కోరారు. ఈవోపీఆర్‌డీ నాగేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచి రాములు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మల్కాపూర్‌లో నిర్వహించిన గ్రామసభ

'ఐటీఐ' అనుమతి దరఖాస్తుపై విచారణ

సంగారెడ్డి టౌన్: స్థానిక ఓడీఎఫ్ కాలనీలో ఓ ప్రైవేటు ఐటీఐ ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తుపై సాంకేతిక విద్యాశాఖ అధికారులు గురువారం విచారణకు వచ్చారు. ఐటీఐ ఏర్పాటుకోసం నిర్మించిన షెడ్డుతో పాటు ఆనుకొని ఉన్న ప్రైవేటు జూనియర్ కళాశాల భవనాన్ని కూడా యాజమాన్యం చూపే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు రావటంతో జిల్లా ఇంటర్ విద్యాధికారి కిషన్ అక్కడికి చేరుకున్నారు. జూనియర్ కళాశాల బోర్డును పక్కకు పెట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. జూనియర్ కళాశాల కోసం భవనంలోని రెండు అంతస్తుల్లో కలిపి 8వేల చదరపు అడుగుల స్థలం ఉండాల్సిందేనని ఆ స్థలంలో ఐటీఐ ఏర్పాటుకు మాత్రం అనుమతించేది లేదని సాంకేతిక విద్యాశాఖ నుంచి వచ్చిన విచారణ అధికారులతో తెలిపారు. ఐటీఐ కళాశాల అనుమతి విషయమై అధికారులు విచారణకు వచ్చిన సమయంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు సెలవు ఇవ్వటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

నందికంది, (సదాశివపేట): సదాశివపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గురువారం శ్రమదానం చేశారు. నందికందిలోని రామలింగేశ్వర ఆలయ ఆవరణను శుభ్రం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంజన్‌గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆలయంలో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

5 నుంచి వైద్య శిబిరాలు నిర్వహించాలి

కొండాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 5 నుంచి 25వ తేదీ వరకు వైద్యశిబిరాలు నిర్వహించాలని సీహెచ్‌వో విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పీహెచ్‌సీ ఆవరణలో అంగన్‌వాడీ, ఆశా, ఏఎన్‌ఎం కార్యకర్తలకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగు బృందాలుగా ఏర్పడి ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు.. మందులు ఉచితంగా అందజేయాలని అన్నారు. సమావేశంలో మండల పర్యవేక్షకులు అంజప్ప, ప్రభావతి, ఆరోగ్యమిత్ర అశోక్, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా, ఏఎన్‌ఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు

ఎన్కపల్లి, (సదాశివపేట): సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారిణి అనిత అన్నారు. గురువారం మండలంలోని ఎన్కపల్లి గ్రామ రైతులకు సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పురుగుల మందులు ఎక్కువ మోతాదులో పిచికారీ చేయడం వల్ల భూసారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి రాములు, మాజీ సర్పంచి ఖాలీద్ బాబా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి

షెడ్డు కూల్చిన వారిపై చర్యకు వినతి

సంగారెడ్డి రూరల్: షెడ్డు కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని బాధితురాలు ఎం.లలితాబాయి కోరారు. పట్టణ పరిధిలోని బృందావన్ కాలనీ సమీపంలో షెడ్డు వేసుకోగా.. బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేశారని గురువారం ఆమె విలేకర్లకు తెలిపారు. కొందరు వ్యక్తులు ఈ స్థలం తమదేనని కొంతకాలంగా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అనంతరం ఎస్పీని కలిసి సమస్యను వివరించారు. న్యాయం చేయాలని కోరారు.

ప్రజా సమస్యలపై టీమాస్ సర్వే

కొండాపూర్: టీమాస్ సభ్యులు గురువారం మండలంలోని గంగారం గ్రామ శివారు శివన్నగూడెం తండాలో ఇంటింటా తిరిగి సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా టీ-మాస్ మండల కన్వీనర్ రాంచందర్ మాట్లాడారు. గిరిజన తండాల్లో సమస్యలు పేరుకుపోతున్నా.. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మౌలిక వసతులు, అంతర్గత రహదారులు పూర్తిస్థాయిలో లేవని అన్నారు. నాయకులు బాబూరావు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట: పట్టణ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పురపాలక సంఘం అధికారులు విఫలమయ్యారని తెలంగాణ ప్రజా సామాజిక ఐక్య సంఘాల వేదిక జిల్లా కమిటీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఫయాజ్‌నగర్ కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన కాలనీల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కాలనీల్లో తాగునీటి ఎద్దడి ఉన్నా.. అధికారులు సమస్య పరిష్కారానికి కృషిచేయడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు రాందాస్, మౌలాలీ, అనిల్, సుధాకర్, పాషా, అబ్దుల్‌రహీద్ తదితరులు పాల్గొన్నారు.



శివన్నగూడెం తండాలో సమస్యలు తెలుసుకుంటూ...



సదాశివపేటలో...

ఫసల్‌వాది (సంగారెడ్డి రూరల్): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని టీమాస్ జిల్లా నాయకులు జి.సాయిలు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఫసల్‌వాది తండాలో టీమాస్ సభ్యులు పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమీపంలోనే సింగూరు నీరు వెళుతున్నా.. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. అర్హులకు పింఛన్లు అందడం లేదని, రెండుపడకల గదుల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. నాయకులు నగేశ్, రమేశ్, సీతారాంనాయక్, బహుసింగ్, కిషన్, విజయ, సోనీ తదితరులు పాల్గొన్నారు.

కంది: కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని టీ మాస్ నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా టీమాస్ నాయకులు మాట్లాడుతూ.. మండలంలో 17 గ్రామాలు ఉన్నాయని.. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే.. మెరుగైన సేవలు అందించాలన్నారు. 65వ నంబర్ జాతీయ రహదారికి ఆనుకొని మండలం ఉండటంతో రహదారి ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయన్నారు. ఆసుపత్రిలో 24 గంటల సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ మాస్ జిల్లా నాయకులు సాయిలు, మండల కన్వీనర్ ఖాజా, రమేశ్ పాల్గొన్నారు.



కందిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన



ఫసల్‌వాదిలో టీమాస్ సభ్యుల పర్యటన

ఎస్పీని కలిసిన సర్పంచి



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పోతిరెడ్డిపల్లి సర్పంచి

పోతిరెడ్డిపల్లి, (సంగారెడ్డి రూరల్): జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డికి పోతిరెడ్డిపల్లి సర్పంచి గోపన్నగారి సుమంగళి శేఖర్ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఎస్పీ కార్యాలయానికి సర్పంచితో పాటు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు వెళ్లారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సిగ్నల్‌ను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ బస్సుల వేళలు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి ప్రధాన ప్రయాణ ప్రాంగణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు ఇలా ఉన్నాయి. ఏసీ బస్సులు కాకినాడకు సాయంత్రం 5.30 గంటలకు, విశాఖ పట్టణానికి సాయంత్రం 4.30 గంటలకు, విజయవాడకు ఏసీ బస్సులు ఉదయం 7 గంటలకు, మధ్యాహ్నం 2.15గంటలకు, సూపర్ లగ్జరీ బస్సులు ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు, సాయంత్రం 6.50 గంటలకు, 8.15 గంటలకు, తిరుపతి పుణ్యక్షేత్రానికి మధ్యాహ్నం 12 గంటలకు, శ్రీశైలానికి ఉదయం 4.45, 11.15 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు, చీరాలకు సాయంత్రం 6, 7, 8 గంటలకు, కందుకూరుకు సాయంత్రం 6.30గంటలకు, నిజామాబాద్‌కు ఉదయం 5, 7 గంటలకు, వరంగల్‌కు ఉదయం 7 గంటలకు, మధ్యాహ్నం 12.30, 2 గంటలకు, హైదరాబాద్, నారాయణఖేడ్, గజ్వేల్, లింగంపల్లికి ప్రతి 20 నిమిషాలకు, జహీరాబాద్, మెదక్‌కు ప్రతి 15నిమిషాలకు, సింగూరుకు ప్రతి 45 నిమిషాలకు, పటాన్‌చెరుకు ప్రతి 5నిమిషాలకు బస్సులు బయలుదేరుతాయి.

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జయరాజు

సదాశివపేట: అధిక వర్షాల వల్ల పత్తి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయరాజ్ కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చీడపీడలు, అధిక వర్షాల వల్ల పత్తి పంట దిగుబడి గణనీయంగా తగ్గిందన్నారు. ఎకరాకు నాలుగైదు క్వింటాళ్ల దిగుబడి కూడా రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అశోక్, భూషణం, యాదయ్య, నర్సింలు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

సదాశివపేట: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన కాలసూచికను ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పదో తరగతితో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘం నాయకులు కృష్ణారెడ్డి, సంజీవయ్య, చంద్రారెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మీనర్సమ్మ, అంజిరెడ్డి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



కాలసూచికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

వెంకటాపూర్, ఆత్మకూర్ (సదాశివపేట): మండలంలోని వెంకటాపూర్, ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఇద్దరు అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.50 వేలను గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంది అవసరమైన సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు రాజు గౌడ్, రాజు, లక్ష్మణ్, రాజారెడ్డి, చిన్నా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి ఉత్సవాలు

కులబ్‌గూర్ (సంగారెడ్డి రూరల్): మండల పరిధి కులబ్‌గూర్ సమీపంలోని దర్గా ఉత్సవాలు ఈ నెల ఆరో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఇందుకోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా నుంచి కాకుండా సమీపంలోని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరానున్నారు.



ఉత్సవాలకు సిద్ధమైన దర్గా

కల్తీ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు

రేగోడ్, న్యూస్‌టుడే: మద్యం, కల్లు దుకాణ నిర్వాహకులు కల్తీలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ ఆబ్కారీ సీఐ గోపాల్ అన్నారు. గురువారం రేగోడ్‌లోని మద్యం దుకాణం, చౌదర్‌పల్లిలోని కల్లు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యాన్ని విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. అక్రమ మద్యం, గంజాయి తరలిస్తే సమాచారం మాకు తెలియజేయాలన్నారు. వాహనాల్లో అనుమతి లేని వస్తువులను తరలిస్తే వాహన చోదకుడితో పాటు యజమానిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. చౌదర్‌పల్లిలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కల్లు దుకాణ నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామన్నారు. ఆయన వెంట ఆబ్కారీ ఎస్సై యాదగిరి, సిబ్బంది ప్రభాకర్, శ్రీనివాస్, మూజీబ్ ఉన్నారు.

గ్రామసేవకుల రాత్రి విధుల రద్దుకు వినతి

వట్‌పల్లి: గ్రామాల్లో గ్రామ సేవకులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రాత్రి విధులను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొగులయ్య అన్నారు. గురువారం వట్‌పల్లిలో గ్రామ సేవకులతో సమావేశం నిర్వహించి అనంతరం గిర్దావర్ రాజుకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా మట్లాడారు. గ్రామ సేవకులకు ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనీస వేతనంతో పాటు ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. బీమా సౌకర్యం, ఉద్యోగ విరమణ అనంతరం పింఛన్ అందేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

తెరపై ఈనాడు

- నటరాజ్ - **2 కంట్రీస్**
- రుక్మిణీ - **ఎంసీఏ**
- సితార - **హలో**

– న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

అందోలు

నేడు ఎమెల్యే పర్యటన

టేక్మాల్, న్యూస్‌టుడే: అందోలు ఎమ్మెల్యే పి బాబూమోహన్ శుక్రవారం టేక్మాల్ మండలంలో పర్యటించనున్నట్లు మండల తెరాస అధ్యక్షుడు యూసుఫ్ తెలిపారు. అచ్చన్నపల్లి పంచాయతీ పరిధిలోని చంద్రుతండా, ఎల్లుపేట పంచాయతీ పరిధిలోని నల్లకుంటతండా, శాబాద్, దండువానికుంట తండాల్లో బీటి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, వెల్పుగొండలో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని ఆయన తెలిపారు.

అరకొర వసతులు.. ప్రయోగాలకు గదులు కరవు

న్యూస్‌టుడే, టేక్మాల్

ఉన్నత స్థాయి విద్యలో చదువుతో పాటు ప్రయోగాలు చాలా ముఖ్యం. ప్రయోగాలతో విద్యార్థులకు సులభ రీతిలో చదువు అర్థమవుతుంది. దీంతో పాటు వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబర్చేందుకు అవకాశం ఉంటుంది. ఇంటర్ విద్యలో అదనపు మార్కులను సాధించేందుకు ప్రయోగాత్మక పరీక్షలు దోహదపడుతాయి. దీంతో పాటు విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రయోగాల ద్వారా సన్నద్ధం చేస్తుంటారు. కానీ ప్రభుత్వ కళాశాలల్లో అరకొర వసతులతో పాటు సరిపడా పరికరాలు లేక విద్యార్థులు ప్రయోగ విద్యకు నోచుకోవడం లేదు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రయోగాలు నిర్వహించేందుకు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు, అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ఆయా కళాశాలల్లో సరిపడా వసతుల్లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కథనం...

సరిపడా గదుల్లేక...

టేక్మాల్ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం సైన్స్ గ్రూపులో ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో మొత్తం 100 మంది విద్యార్థులు ఉన్నారు. రెండో సంవత్సరంలో 53 మంది విద్యార్థులున్నారు. విద్యాబోధనకు అధ్యాపకులు, పరికరాలు ఉన్నప్పటికీ ప్రయోగాల నిర్వహణకు ఇబ్బందులు తప్పడం లేదు. అదనపు గదులు లేకపోవడంతో ఒకే గదిలో ప్రయోగాలు నిర్వహించాల్సి వచ్చేది. ప్రస్తుతం అదనపు గదులు పూర్తైనా వినియోగంలోకి రాలేదు. దీంతో పాటు ప్రయోగాలకు ఫర్నీచర్ లేక ఎప్పటిలానే ఒకే గది, వరండాలోనే ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. సిలబస్ పూర్తైనా ప్రయోగాలు మాత్రం పూర్తవడం లేదు. ఫిబ్రవరిలో వార్షిక ప్రయోగాత్మక పరీక్షలు ఉండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. టేక్మాల్ ఆదర్శ పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో టేక్మాల్ ఉన్నత పాఠశాల పాత భవనంలో కొనసాగుతోంది. దీంట్లో సరిపడా గదులు లేక చెట్ల కింద ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. జోగిపేట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సరిపోను గదులు లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రయోగాలకు నాలుగు గదులు ఉండాల్సి ఉండగా గదుల కొరతతో తరగతి గదిలోని వెనక భాగంలో, స్టాఫ్ గదిలో ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కళాశాలలో సైన్స్ విభాగంలో 160 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతి విషయానికి ఒక ప్రయోగశాల ఉంటే సౌకర్యంగా ఉంటుందని విద్యార్థులు కోరుతున్నారు.



టేక్మాల్ జూనియర్ కళాశాల



ఒకే గదిలో ప్రయోగాలు



గదుల్లేక వరండాలోనే ఇలా...

విద్యార్థులకు తప్పని తిప్పలు

సొంత భవనం లేక...

మునిపల్లి మండల పరిధిలోని బుధేరాలో జూనియర్ కళాశాల భవనం చాలారోజుల క్రితం నిర్మించారు. దీంతో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కానీ నిర్మాణ పనులను అసంపూర్తిగా వదిలేశారు. ప్రస్తుతం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో జూనియర్ కళాశాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం సైన్స్ విభాగంలో మొదటి, రెండో సంవత్సరంలో సుమారు 120 మంది విద్యార్థులున్నారు. సరిపడా ప్రయోగ పరికరాలు లేక, అనుకూలమైన గదులు లేక ఇరుకు గదుల్లోనే ప్రయోగాలు కొనసాగిస్తున్నారు.

ఫర్నీచర్ లేక సమస్య

– సత్యానారాయణ, ప్రిన్సిపల్, జూనియర్ కళాశాల టేక్మాల్

టేక్మాల్ జూనియర్ కళాశాలలో అదనపు గదుల కొరతతో ఒకే గదిలో ప్రయోగాలు కొనసాగిస్తున్నాం. ప్రస్తుతం అదనపు గదులు పూర్తయ్యాయి. కానీ ఫర్నీచర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి ఫర్నీచర్ ఏర్పాటు చేయిస్తే సమస్య తీరుతుంది.

సీపీఐ సభ్యత్వ నమోదు

జోగిపేట, న్యూస్‌టుడే: పార్టీ సభ్యత్వంపై ప్రజల్లో మంచి స్పందన ఉందని సీపీఐ అందోలు డివిజన్ కార్యదర్శి నర్సింలు అన్నారు. గురువారం జోగిపేటలో ఆయన పార్టీ సభ్యత్వాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో తమ పార్టీ ముందుంటుందని, ఫలితంగా సభ్యత్వాలకు మంచి స్పందన ఉందని పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

గ్రామసేవకుల రాత్రి విధుల రద్దుకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న మొగులయ్య


వట్‌పల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో గ్రామ సేవకులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రాత్రి విధులను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొగులయ్య అన్నారు. గురువారం వట్‌పల్లిలో గ్రామ సేవకులతో సమావేశం నిర్వహించి అనంతరం గిర్దావర్ రాజుకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా మట్లాడారు. గ్రామ సేవకులకు ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనీస వేతనంతో పాటు ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. బీమా సౌకర్యం, ఉద్యోగ విరమణ అనంతరం పింఛన్ అందేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు స్వాతి, పోచయ్య తదితరులు ఉన్నారు.

కల్తీ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు

రేగోడ్, న్యూస్‌టుడే: మద్యం, కల్లు దుకాణ నిర్వాహకులు కల్తీలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ ఆబ్కారీ సీఐ గోపాల్ అన్నారు. గురువారం రేగోడ్‌లోని మద్యం దుకాణం, చౌదర్‌పల్లిలోని కల్లు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యాన్ని విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. అక్రమ మద్యం, గంజాయి తరలిస్తే సమాచారం మాకు తెలియజేయాలన్నారు. వాహనాల్లో అనుమతి లేని వస్తువులను తరలిస్తే వాహన చోదకుడితో పాటు యజమానిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. చౌదర్‌పల్లిలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కల్లు దుకాణ నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామన్నారు. ఆయన వెంట ఆబ్కారీ ఎస్సై యాదగిరి, సిబ్బంది ప్రభాకర్, శ్రీనివాస్, మూజీబ్ ఉన్నారు.

అంధులు అధైర్య పడొద్దు

మర్వేల్లి, (వట్‌పల్లి): ఆధునిక కాలంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అధైర్య పడకుండా జీవితాన్ని గడపాలని ప్రధానోపాధ్యాయుడు నవీన్‌కుమార్ అన్నారు. గురువారం లూయీ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంధుల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. పాఠశాలలో పని చేస్తున్న అంధుడైన ఉపాధ్యాయుడు లవకుశం, బ్రహ్మచారి, భూమయ్యలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, స్వప్న, కవిత, జైపాల్, ప్రశాంత్, రవీందర్, లక్ష్మణ్, సురేష్, శివకుమార్, సంపత్, కృష్ణ తదితరులు ఉన్నారు.



అంధులను సన్మానించిన ఉపాధ్యాయులు

ఆయుత ధర్మదీక్ష విజయవంతానికి పిలుపు

రాయికోడ్: ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షకు ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లి విజయవంతం చేయాలని ఉపాధ్యాయ నాయకుడు రాములు పిలుపునిచ్చారు. గురువారం రాయికోడ్‌లోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయుత ధర్మదీక్ష గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం కింద 1.20 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని, వీరికి పదవీ విరమణ అనంతరం పింఛన్, కుటుంబ భద్రత, గ్రాట్యుటీ అందదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంచందర్ భీంవంశీ, రవీందర్, జయరాజ్, పరమేశ్వర్, మంజుల, అమృత, నిహారిక, గోదావరి, సంధ్యారాణి తదితరులున్నారు.

రేగోడ్, న్యూస్‌టుడే: ఈనెల 7న గజ్వేల్‌లో సీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆయుత ధర్మదీక్ష కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరై విజయమంతం చేయాలని మండల సీపీఎస్ సంఘం అధ్యక్షుడు సాయిలు పిలుపునిచ్చారు. గురువారం రేగోడ్‌లో ఆయుత ధర్మదీక్ష కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులను తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్న సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేసేలా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రాములు, ఉపాధ్యక్షుడు నజీర్, కోశాధికారి వీరప్ప తదితరులు పాల్గొన్నారు.



రాయికోడ్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

టేక్మాల్, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేదుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎస్‌సీఈఆర్టీ రాష్ట్ర పరిశీలకుడు భానుప్రకాశ్ అన్నారు. టేక్మాల్ మండల పరిధిలోని తంపులూర్ ఉన్నత పాఠశాల, టేక్మాల్ ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆయన తనిఖీ చేశారు. త్రీఆర్స్ కార్యక్రమంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నిర్వహించిన ప్రారంభ పరీక్ష, తుది పరీక్ష, అంత్య పరీక్షలపై విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు వహీద్, దుర్గమ్మ, రమేశ్, స్నప్న, రాణి, నరేందర్ రెడ్డి, హర్షియ తదితరులు ఉన్నారు.

మునిపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారించి ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయాలని ఎంఈఓ దశరథ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మల్లికార్జునపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తులు సరఫరా చేశామని, విద్యార్థులకు పంపిణీ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు నాణ్యమైన భోజనం, వారానికి మూడుసార్లు గుడ్లు పంపిణీ చేసే విధంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



రేగోడ్‌లో దుప్పట్లు పంపిణీ చేస్తున్న అశోక్‌కుమార్

దుప్పట్ల అందజేత

రేగోడ్, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుకునే రెండు వందల మంది విద్యార్థినులకు ఎంఈఓ అశోక్‌కుమార్ గురువారం దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విద్యను అందిపుచ్చుకోవాలని, ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి స్వయంప్రభ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందోలు

12న మండలస్థాయి వ్యాసరచన పోటీలు

పుల్కల్: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని ఈనెల 12న మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలంగాణ యువజన సంఘాల మీడియా సమన్వయకర్త ఇందూరి మోహన్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. వారికి ఈనెల 18న నిర్వహించే యువజన వారోత్సవాల్లో బహుమతుల ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు.



అధికారులు గైర్హాజరు.. సభ్యుల అసంతృప్తి

జోగిపేట, న్యూస్‌టుడే: మూడు నెలలకోసారి నిర్వహించే మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి సైతం అన్ని శాఖల అధికారులు హాజరు కాకపోతే ఎలా అని సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షురాలు విజయలక్ష్మి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి మొత్తం 20 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు హాజరు కావాల్సి ఉండగా 11 శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరయ్యారు. ఇందులో విద్యుత్తు, గృహ నిర్మాణం, ఆర్టీసీ, ఎక్సైజ్ తదితర శాఖలకు చెందిన వారు ఉన్నారు.

ప్రజా సమస్యలపై చర్చ

విద్యుత్తు శాఖకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించాలనుకున్న అన్నాసాగర్ సర్పంచి రాములు, డాకూరు ఎంపీటీసీ సభ్యుడు రమేష్‌గౌడ్‌లకు నిరాశే ఎదురైంది. దీంతో వారు సమావేశంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో అధికారులు లేనిదే సభను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో విద్యుత్తు లైన్, స్తంభాలు, నియంత్రికల సమస్యలు ఉన్నాయని, తాము ఏ విధంగా పరిష్కరించుకోవాలని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకు తోటి సభ్యులు సైతం మద్దతును తెలిపారు. స్పందించిన ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు సమావేశానికి రాని ఆయా శాఖల అధికారుల వివరాలను పాలనాధికారికి తెలియజేస్తామన్నారు. ఇకముందు ఇలా జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పశువులకు వస్తున్న వ్యాధుల నివారణకు, గొర్రెల పంపిణీకి సంబంధించిన సమాచారం మాకెందుకు ఇవ్వడం లేదని ఎంపీపీ ఉపాధ్యక్షుడు రమేష్ వైద్యుడు సాకేత్‌ను ప్రశ్నించారు. ఇదే విషయాన్ని మిగతా సభ్యులు కూడా అడగగా... వారం రోజుల్లో మూడు రోజుల పాటు గొర్రెల కొనుగోళ్లకు వెళ్లడం.. మరో మూడు రోజులు విధులు నిర్వహిస్తుండటంతో సమయం ఉండటం లేదన్నారు. ఇకపై తగిన జాగ్రత్తలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన చాలా మందికి రేషన్ కార్డులు అందడం లేదని, దీంతో వారికి బియ్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచి రాములు, ఎంపీటీసీ రమేష్‌గౌడ్‌లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా గ్రామాల్లోని చాలా మందికి కార్డులు రద్దయ్యాయని, నూతన కార్డులు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. దీంతో వారు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, ఎప్పటిలోగా కార్డులు మంజూరు చేస్తారని వారు ప్రశ్నించారు. తహసీల్దార్ నాగేశ్వర్‌రావు సమాధానమిస్తూ... ప్రస్తుతం డిజిటల్ పద్ధతి వల్ల వేలి ముద్రలు సరిగా పడకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, నెల రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ గ్రామాల పరిధిలో చేపట్టే ప్రభుత్వ పథకాల నిర్వహణకు సంబంధించిన సమాచారం సకాలంలో అందడం లేదని సభ్యులు ప్రశ్నించారు. ఇప్పటి నుంచి అలా జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు సూచించారు. సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు రమేశ్, జడ్పీటీసీ సభ్యురాలు శ్యామమ్మ, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ కృష్ణ, తాలెల్మ వైద్యుడు నృపేష్‌చక్రవర్తి, సర్పంచులు నర్సింలు, కాళీదాస్, ఎంపీటీసీలు సంగీత, శైలజ, వెంకటకృష్ణారెడ్డి, సంగమేశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు

సర్వసభ్య సమావేశం తీరు


అధికారులను ప్రశ్నిస్తున్న సభ్యులు

సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన


సేంద్రియ వ్యవసాయం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న రైతులు

జంబ్గి(కె), (రాయికోడ్): సేంద్రియ సాగుతో పర్యావరణాన్ని రసాయనాల కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చని, పండించిన ధాన్యం సైతం మానవ ఆరోగ్యానికి ఎలాంటి హాని చేయదని ఏఓ అభినాష్ వర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని జంబ్గి(కె) గ్రామంలో పరంపరాగత్ వికాస్ యోజన పథకం కింద సేంద్రియ వ్యవసాయం చేసేందుకు 50 మంది రైతులను ఎంపిక చేసి 50 ఎకరాల్లో పంటల సాగుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపిక చేసిన రైతులు ఎలాంటి రసాయన ఎరువులు, క్రిమీసంహారక మందులు వినియోగించకుండా సేంద్రియ పద్ధతిలోనే వ్యవసాయం చేస్తారని పేర్కొన్నారు. రామాయంపేటకు చెందిన రైతు కిషన్ సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి నవీన్, ఏఈఓలు శివ, యాదయ్య, రైతులు శ్రీశైల్, బక్కన్న, రాంగొండ, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

జోగిపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పోసానిపేట గ్రామంలో జోగిపేట పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఓఎస్ రాజ్‌కుమార్ గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. మొత్తం 400 పశువులకు టీకాలు చేశారు. ఇప్పటి వరకు అందోలు, అన్నాసాగర్ గ్రామాల్లో పశువులకు టీకాలు వేశామన్నారు. టీకాలతో పశువుల నోటికి, గిట్టలకు పుండ్లు రాకుండా ఉంటుందన్నారు.

భూ యజమానులతో ఆర్డీఓ సమావేశం

జోగిపేట, న్యూస్‌టుడే: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భూములు కోల్పోతున్న అందోలు, సంగుపేట, డాకూరు, ఎర్రారం, రాంసానిపల్లి గ్రామాలకు చెందిన భూ యజమానులతో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సంగారెడ్డి ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం 161వ జాతీయ రహదారి విస్తరణ పనులకు సర్వే చేపడుతున్నామని, అభ్యంతరాలు ఉంటే సంబంధిత ధ్రువపత్రాలతో మమ్మల్ని సంప్రదించాలని సూచించారు. ఏమైనా తప్పొప్పులుంటే సరిచేసుకోవాలని, మరోసారి నిర్వహించే సమావేశంలో భూములకు సంబంధించిన ధరలు ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ నాగేశ్వర్‌రావు ఉన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

మర్వెల్లి, (వట్‌పల్లి): వివిధ వృత్తులు, రంగాల్లో పని చేస్తున్న అసంఘటిత కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనాలు అమలు చేసేలా సంస్థ యజమానులు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య అన్నారు. గురువారం మర్వెల్లిలో ట్రాక్టర్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఐటీయూ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం అన్యాయమని, బాధ్యులపై ఫిర్యాదు చేయాలని కార్మికులకు సూచించారు. అనంతరం మర్వెల్లి ట్రాక్టర్ డ్రైవర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లేశం, ఉపాధ్యక్షుడిగా సూరయ్య, ప్రధాన కార్యదర్శిగా కుమార్, కార్యదర్శిగా ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా యాదయ్య, దత్తు తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు మొగులయ్య, స్వాతి, మండల బాధ్యుడు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే వ్యాధుల నివారణ

అల్లాదుర్గం, న్యూస్‌టుడే: ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే వ్యాధుల నివారణ సాధ్యమని వైద్యాధికారి శంకర్ అన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని పోతులబోగుడ గ్రామంలో ప్రజలకు చక్కెర, రక్తపోటు, క్యాన్సర్, గర్భాశయ, శ్వాసకోశ, వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామాలకు వచ్చే వైద్య బృందం అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ మేరీ సంపూర్ణ, పాలమ్మ, కిష్టయ్య, శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులు, మహిళలకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య పరీక్షలు ప్రారంభించినట్లు వైద్యాధికారి వినయ్‌కుమార్ తెలిపారు. గురువారం శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ... ఆస్తమా, అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, పక్షవాతం తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు అర్హులని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాదయ్య, ఉప సర్పంచి ప్రభుదాస్, వైద్య సిబ్బంది మురళీకృష్ణ, చంద్రభాను, శైలేందర్, సంగీత, నర్సింలు ఉన్నారు.


మునిపల్లిలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

తాలెల్మా, (జోగిపేటటౌన్): వ్యాధుల పట్ల అప్రమత్తతతో పాటు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తాలెల్మా పీహెచ్‌సీ వైద్యాధికారి నృపేన్‌చక్రవర్తి అన్నారు. గురువారం తాలెల్మా, అక్సాన్‌పల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో వ్యాధుల నిర్ధారణ పరీక్షల శిబిరాలను నిర్వహించారు. శిబిరాల్లో బీపీ, డయాబెటిక్స్, క్యాన్సర్, ఛాతీ క్యాన్సర్ వంటి వ్యాధులకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచి అశోక్, నాయకులు లింగాగౌడ్, మాణిక్యంగౌడ్, హెచ్ఈఓ విజయకుమార్, సూపర్‌వైజర్ రాందాస్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించండి


మునిపల్లి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లింగంపల్లిలో శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని భాజపా నాయకులు గురువారం మునిపల్లి తహసీల్దార్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో శ్మశానవాటికకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని భాజపా మండల అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి సూర్యాపేట గీత తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు విజయలక్ష్మి, నాయకులు చిరంజీవి, సుమన్, నగేష్, జైపాల్‌రెడ్డి ఉన్నారు.

భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం పూర్తి

వట్‌పల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం మండలంలో శతశాతం పూర్తైందని తహసీల్దార్ స్వామి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మండల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలుండగా అన్ని గ్రామాల్లో సర్వే పూర్తయినట్లు తెలిపారు. మండల భౌగోళిక విస్తీర్ణం 34630 ఎకరాలు కాగా సర్వేలో 34005.20 ఎకరాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించామన్నారు. వీటిలో 32024.16.20 ఎకరాల దస్త్రాలు సక్రమంగా ఉన్నాయని పేర్కొన్నారు. 1981.04 ఎకరాల దస్త్రాల వివరాలు సక్రమంగా లేకపోవడంతో వాటిని 'బీ' విభాగంలో నమోదు చేసినట్లు తెలిపారు. 29866 సర్వే సంఖ్యలను పరిశీలించామని, వాటిలో 26183 సర్వే సంఖ్యలు సక్రమంగా ఉండగా, 4912 సర్వే సంఖ్యలు అసమగ్రంగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇందులో 28092 ఎకరాలు వ్యవసాయానికి యోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. 'బీ' విభాగంలో నమోదు చేసిన భూములకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ కాలసూచిక ఆవిష్కరణ

సింగీతం, (రాయికోడ్): మండల పరిధిలోని సింగీతం ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి విఠల్, సింగీతం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు చేతుల మీదుగా కాలసూచికను ఆవిష్కరించినట్లు పీఆర్‌టీయూ మండలశాఖ అధ్యక్షుడు పి సుదర్శన్ తెలిపారు. కార్యక్రమంలో మండల అసోసియేట్ అధ్యక్షుడు కిష్టయ్య, నాయకులు టీ రాజేశ్వర్, చంద్రశేఖర్, గురుప్రసాద్, ప్రవీణ్‌కుమార్, ఖాజా తదితరులున్నారు.


సింగీతం ఉన్నత పాఠశాలలో కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

అల్లాదుర్గం, న్యూస్‌టుడే: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ అని అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం అన్నారు. గురువారం అల్లాదుర్గంలో పార్లమెంటు సభ్యుడి నూతన సంవత్సర కాలసూచికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాగరాజు, గోపాల్, లతీఫ్, నవీణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం చెల్లించాలి

ముప్పారం, (అల్లాదుర్గం): ఎకరాకు రూ.40 నష్ట పరిహారం అందించాలని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ అన్నారు. గురువారం అల్లాదుర్గం మండలంలోని ముప్పారం శివారులో సాగు చేసిన పత్తి పంటను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామంలో సుమారు 200 ఎకరాల్లో సురక్షా, రాశి, విష్ణు, భక్తి తదితర రకాల పత్తి విత్తనాలు రైతులు సాగు చేయగా... ఎకరాకు 2 నుంచి 3 క్వింటాళ్ల పత్తి దిగుబడి మాత్రమే వచ్చిందన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా విత్తన కంపెనీల యాజమాన్యాలు, విత్తనాలను విక్రయించిన వ్యాపారులు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నారాయణరావు, రవీందర్, జైపాల్, సంగిశెట్టి, అర్జున్, రైతులు నాగరాజు, సంగారెడ్డి, బీరప్ప, రాములు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.